Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!

ముహూర్తం

శ్రీ హేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: శుద్ధ సప్తమి రా. 12.03 వరకు, అనంతరం అష్టమి; నక్షత్రం: భరణి ఉ.11.39వరకు, అనంతరం కృత్తిక; అమృతకాలం: ఉ. 7.05 నుండి 8.35 వరకు; వర్జ్యం: రా. 11.05 నుండి 12.38 వరకు; దుర్ముహూర్తం: ఉ. 10.00 నుండి 10.48 వరకు, మ. 2.48 నుండి 3.36 వరకు; రాహుకాలం: మ. 1.30 నుండి 3.00 వరకు; యమగండం: ఉ.6.00 నుండి 7.30వరకు;

సంపుటి:56 • సంచిక:312 • గురువారం 22 ఫిబ్రవరి 2018 • హైదరాబాద్ * పేజీలు:12+12 • వెల: 5.00 • Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad




లలితాశాస్త్రి

శాస్త్రిగారి కారుకి పీఎన్‌బీలో రుణం!

భర్త మరణించాక లోన్ తీర్చిన సతీమణి లలితాశాస్త్రి




నీరవ్ మోడీల నేటి కాలంలో ఆనాటి సంఘటన ఆణిముత్యమే!



లాల్‌బహదూర్ శాస్త్రి

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్... ఇప్పుడు ఈ పేరు కుంభకోణాలకు కేరాఫ్‌గా మారిపోయింది. నీరవ్ మోడీ రూ.11,400 కోట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చిన తర్వాత పీఎన్‌బీ పేరు మారుమోగిపోతోంది. దాదాపు యాభై ఏళ్ల క్రితం తీసుకున్న అప్పును వడ్డీతో సహా లాల్‌బహదూర్ శాస్త్రి కుటుంబం చెల్లించిన ఓ అపూర్వ సంఘటన కూడా పీఎన్‌బీలో జరగడం విశేషం. బ్యాంకులకు టోకరా పెట్టి కోట్లాది రూపాయిల రుణాలు పొంది, వాటిని ఎగ్గొడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకు రుణాన్ని సకాలంలో పూర్తిగా తీర్చివేసిన నిజాయితీపరుడైన రాజకీయ నాయకుడికి చెందిన కథ ఇది. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి కారు కొనడం కోసం తీసుకున్న 5 వేల రూపాయిల రుణాన్ని ఆయన మరణానంతరం కూడా పూర్తిగా ➪ 3వ పేజీలో...



అమరులకు నిత్యహారతి

హుస్సేన్‌సాగర్ వద్ద అమరుల స్మారక స్థూపం

దీపం ఆకారంలో ఆకృతి

ట్విట్టర్‌లో కేటీఆర్ పోస్ట్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కోసం ప్రత్యేక స్మారకాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్మించనుంది. తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ప్రాణత్యాగం చేయగా.. అమరులను స్మరించుకునే విధంగా దేశంలో ఎక్కడాలేని విధంగా స్మారకకేంద్రం నిర్మించబోతోంది. దీనికి సంబంధించిన డిజైన్లను సీఎం కేసీఆర్ ➪ 2వ పేజీలో...

4 ఏళ్లలో 15 లక్షల ఉద్యోగాలకు భరోసా

ఐటీలో అందనంత ఎత్తుకు!



ఖండాంతరాలకు తెలంగాణ ప్రతిష్ట

ప్రపంచ పెట్టుబడిదారుల్లో పెరిగిన ఆకాంక్షలు

కేటీఆర్ కేంద్ర బిందువుగా ప్రపంచ ఐటీ సదస్సు

విదేశాల నుంచి ప్రశంసలు... రాష్ట్రంనుంచి హామీలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నగరంలో జరిగిన వరల్డ్ ఐటి కాంగ్రెస్ - 2018 సదస్సు తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ఖండాంతరాలకు చాటింది. అంతర్జాతీయ ఐటీ విపణిలో మహానగరానికి ప్రత్యేక స్థానం దక్కింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రజారంజక పరిపాలన, లక్ష్యసాధనలో పురోగతి, భవిష్యత్తు వ్యూహాలను తెలుసుకోవడంలో విదేశీ ప్రతినిధులు ప్రత్యేక ఆసక్తి చూపారు. అలాగే ఈ ప్రతిష్టాత్మక సదస్సు ద్వారా రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలు చేకూరనున్నాయి. కొత్తగా వచ్చే ఐటీ సంస్థ ద్వారా భవిష్యత్తులో లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. వచ్చే రెండేళ్ళలో ప్రయోజనాలు ప్రజలకు కనిపిస్తాయని నిపుణుల అంచనా వేస్తున్నారు. అదే సమయంలో ఇక్కడున్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలతో ఐటీ రంగంలో పెట్టుబడిదారులకు ఆసక్తి పెరిగింది. 35దేశాల నుంచి తరలి వచ్చిన ఐటీ సంస్థల అధిపతులు, నిపుణులు, ప్రతినిధులు తెలంగాణ ఐటీశాఖ మంత్రి చేసిన ప్రసంగాలకు ఫిదా అయ్యారు. వచ్చే నాలుగేళ్ళలో 15 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా శిక్షణ ఇచ్చేందుకు నాస్కామ్‌తో కేంద్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందాన్ని ➪ 2వ పేజీలో...

చదువు పేరుతో ఒత్తిడి వద్దు

2 లో



పసిపిల్లల మానసికోల్లాసాన్ని పెంపొందించండి: దీపిక

హైదరాబాద్‌లో విప్రో యూనిట్

2 లో

40 ఎకరాల్లో రూ.200 కోట్ల పెట్టుబడితో తయారీ పరిశ్రమ: కేటీఆర్

సినీ నిర్మాత ఇంటిపై

ఐటీ దాడి

రూ.2 కోట్లు చెల్లింపు

మరో రూ.5 కోట్లకు గడువు కోరిన నిర్మాత

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలుగు సినీ రంగంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న ఒక నిర్మాతకు చెందినఇళ్ళు, కార్యాలయంపై కేంద్ర జిఎస్‌టి అధికారులు దాడులు నిర్వహించారు. సినిమాలను తీసే సమయంలో పాల్గొనే నటీనటులు, ఇతర సిబ్బందికి డబ్బులు చెల్లించిన నిర్మాత నిబంధనల మేరకు జిఎస్‌టిని తగ్గించి చెల్లింపులు జరిపారు. ఇలా జిఎస్‌టి పేరుతో చెల్లింపులలో తగ్గించిన నిర్మాత ప్రభుత్వానికి చెల్లించకుండా తప్పించుకోవడం ప్రారంభించాడు. ఈయన నిర్మించిన కొన్ని సినిమాలు హిట్ కూడా అయ్యాయి. ఈ విషయాన్ని ➪ 3వ పేజీలో...

ఐదేళ్లు... 12 బ్యాంకులు

లక్ష కోట్లు దోచేశారు



9,339మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారులు • క్రెడిట్ బ్యూరో ఆఫ్ ఇండియా లిమిటెడ్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో దొంగలు పడ్డారు. బడా బాబులే ఘరానా దొంగలయ్యారు. దిగ్గజ వ్యాపార సామ్రాట్టులుగా పేరు పొందిన మహానుభావులు, భారతీయ బ్యాంకులను నిండా ముంచేశారు. వ్యాపారాల పేరుతో వేల కోట్లు రుణాలు తీసుకుని, ఎగవేతకు పాల్పడ్డారు. రుణాలు తిరిగి చెల్లించే సామర్థ్యం ఉన్నప్పటికీ, వాళ్లంతా ఉద్దేశపూర్వక ఎగవేత దారులుగా మారారు. 2013 నాటికి బడా పారిశ్రామికవేత్తలు రూ. 25,410 కోట్ల మేరకు బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టారు.

తర్వాతి ఐదేళ్ల కాలంలో ఈ తరహా ఎగవేత మొత్తం లక్ష కోట్లను మించిపోయింది. అంటే బ్యాంకుల్లో మొండి బకాయిలు 340 శాతం పెరిగాయి. మొత్తంగా 9339 మంది ఎగవేత దారులు రూ. 1,11,738 కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి బొక్కేశారని క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిబిల్) నివేదిక ఒకటి బట్టబయలు చేసింది. 20వేల కోట్ల రూపాయల పంజాబ్‌నేషనల్ బ్యాంకు కుంభకోణం నేపథ్యంలో, బ్యాంకింగ్ వ్యవస్థ మనుగడపై సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. గత ఐదేళ్లలో 12 బ్యాంకుల్లో పెద్దమొత్తంలో పారు బకాయిలు పేరుకుపోయాయని సిబిల్ నివేది కను బట్టి తెలుస్తోంది. ఈ జాబితాలో ప్రభుత్వరంగ దిగ్గజ బ్యాంకులు అగ్ర స్థానంలో నిలిచాయి. ఎస్‌బీఐ రూ.27,716 కోట్లతో ప్రథమ స్థానంలో ఉండగా, 12,574 కోట్ల రూపాయలతో పంజాబ్ నేషనల్ బ్యాంకు రెండో స్థానంలో ఉంది. అయితే, ఎగవేత దారుల పూర్తివివరాలను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించాల్సి ఉంది. కానీ, రూ. 500 కోట్లు ఆపైన ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఎగ్గొట్టిన వారిపేర్లు బహిర్గతం చేయడం సాధ్యంకాదని ➪ 10వ పేజీలో...

స్వేచ్ఛగా దర్యాప్తు

కాని పక్షంలో మేం చూస్తాం • పీఎన్‌బీ స్కాంపై సుప్రీం

పీఎన్‌బీ జీఎం అరెస్ట్ • డొల్ల కంపెనీల్లో ఈడీ సోదాలు

• నీరవ్ ఫాం హౌస్‌కు సీబీఐ సీల్ • రొటోమాక్ స్కాంలో సీబీఐ, ఈడీ ముమ్మర దర్యాప్తు

10 లో

కమల్ కొత్త పార్టీ



బుధవారం కమల్‌హాసన్ రాజకీయ పార్టీ ఆవిష్కారానికి ర్యాలీగా మధురై వెళ్తున్న దృశ్యం

చంద్రబాబు నా హీరో

నేను నాయకుడ్ని కాదు.. కార్యకర్తనే

పార్టీ పేరు.. పతాకం ఆవిష్కరించిన కమల్

మదురై (తమిళనాడు): అభిమాన జనసందోహం మధ్య నటుడు కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యామ్(ప్రజా న్యాయ వేదిక) రాజకీయ పార్టీని బుధవారం ఇక్కడ ప్రారంభించారు. అలాగే ఏకతా శక్తిని ప్రతిబింబించే పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నేను మీ నాయకుడిని కాను. మీ ఉపకరణాన్ని... ఈ సమూహం నాయకుల సమూహం అని పార్టీ పేరును ప్రకటించడానికి కొద్ది క్షణాల ముందు సభికులను ఉద్దేశించి కమల్‌హాసన్ అన్నారు. ఈ పార్టీ పుట్టింది మీకోసం.. ప్రజల కోసం అని అభిమానుల కోలాహలం మధ్య తెలిపారు. ఇది ఒక్క రోజు వేడుక కాదు. ఇది మనందరికి ఒక జీవన పథంగా మారనుంది. ఈ విషయాన్ని మన మందరం గుర్తుంచుకోవాలి అని ఆయన అన్నారు. మీపై అతి పెద్ద బాధ్యత ఉంది. మీరు పథ నిర్ణేతలుగా అవతరించాలి అని అనుచరులను ఉద్దేశించి కమల్ హాసన్ పిలుపునిచ్చారు. నేను సలహాలు ఇచ్చే నాయకుడిని కాను... ➪ 2వ పేజీలో...

ఔరా...!



వనపర్తి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

రెండు కార్లు ఢీ

9 మంది దుర్మరణం

మరో ఇద్దరికి గాయాలు

105కి.మీ.వేగంతో ప్రయాణం

7 లో

వేగం ప్రాణం తీసింది



అల్లరి చేస్తోందని వీపు బాదేసింది

టీచర్‌పై పోలీసులకు ఫిర్యాదు

స్కూల్‌వద్ద తల్లిదండ్రుల ఆందోళన



బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

ఎంఈవో హామీ

7 లో

చెరువు మింగేసింది

• ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి • శుభ కార్యానికి హాజరై మృత్యు ఒడిలోకి



నాస్కామ్ సోషల్ ఇన్నోవేషన్ ఫోరం అవార్డుల ప్రదానం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నాస్కామ్ సోషల్ ఇన్నోవేషన్ ఫోరం ఐటి ఆధారిత సేవలతో ఉత్తమ సేవలు అందించిన కంపెనీలకు అవార్డులు ప్రదానం చేసింది. రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటీ రామారావు సోమవారం ఈ అవార్డులను విజేతలకు ప్రదానం చేశారు.విద్యార్థులకు పాకెట్ సైన్స్ కంప్యూటర్‌ను ఆవిష్కరించిన పిఐ జామ్ ఫౌండేషన్‌కు, అభ్యాసాన్ని మెరుగు పరచుకోవడంలో తల్లిదం డ్రులు, సమాజం చురుకుగా పాల్గొనే విధంగా చేసిన సౌజ సంస్థలకు విద్యారం గంలో అవార్డులు ప్రదానం చేశారు. అలాగే యాక్ససబిలిటీ విభాగంలో బ్లాంక్ సొల్యూషన్స్ థింక్‌బెల్ ల్యాబ్స్‌కు, హెల్త్‌కేర్ విభాగంలో ఎంపతి డిజైన్ ల్యాబ్స్, ఎఫోకేర్ సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. ఫైనాన్షియల్ ఇన్‌క్లూసివ్‌లో దానామోజో, డొనేట్‌కార్డు, ఎన్విరాన్‌మెంట్ విభాగంలో స్ట్రాటా ఎన్విరొ ప్రైవేట్ లిమిటెడ్, ఇతర సామాజిక అంశాల్లో స్కీమోపీడియా సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు.

చదవు పేరుతో ఒత్తిడి వద్దు

- ప్రపంచ ఐటీ సదస్సులో దీపికా పదుకునే



హైదరాబాద్, ఆంధ్రప్రభ : మానసిక ఒత్తిడిని జయించడంపై పాఠశాల స్థాయిలోనే పాఠ్యాంశంగా పెట్టి చిన్నారుల్లో అవగాహన కల్పించాలని ప్రముఖ బాలీవుడ్ నటి దీపికా పదుకొనే సూచించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రపంచ ఐటి సదస్సు ముగింపు రోజున బుధవారం ఆమె పాల్గొన్నారు. మానసిక దృఢత్వం అన్న అంశంపై ఆమె ప్రసంగించారు. తాను మానసికంగా కృంగిపోయి మళ్ళీ మానసిక దృఢత్వంతో సాధారణ మనిషిగా మారిన స్థితిని ఆమె వివరించినపుడు సదస్సులోని ప్రతినిధులంతా హర్షధ్వానాలతో ఆమెకు అభినందనలు తెలిపారు. మానసిక ఆనందంపై పలువురు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా దీపికా మాట్లాడుతూ, పాఠశాల వయసులో మానసిక ఆందోళనలకు గురైతే వారిలో ధైర్యంనింపి ప్రేమానురాగాలతో అక్కున చేర్చుకుంటే ఊరట చెందుతారని ఆమె చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలను ఒంటరిగా ఉంచవద్దని, వారితో తరచూ మాట్లాడి భయాందోళనలను పోగొట్టాలని దీపికా పదుకునే చెప్పారు. డిప్రెషన్‌ను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, తాను మాత్రం కౌన్సెలింగ్, మందుల ద్వారా యధాస్థితికి వచ్చానని చెప్పారు. తాను ఎదుర్కొన్న సమస్య ఎంతో అనుభవం నేర్పిందని, మానసికంగా కుంగిపోయే వారికి సహాయం చేయాలన్న ఆలోచనతోనే లివ్ లవ్ లాఫ్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశానని చెప్పారు.

బాద్‌షా అభిమానుల జాబితాలో 'సోఫియా'

ముంబై : బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్ రోబో హ్యూమ నియోడ్ సోఫియా మాటలకు ఫిదా అయిపోయాడు. షారూఖ్ అభిమానుల జాబితాలో సోఫియా కూడా చేరిపోయింది. హ్యూమనియోడ్ ప్రతీ అక్షరం, పదం అచ్చం తనలాగే అనుకరి స్తున్నదని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో జరుగుతున్న వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (డబ్ల్యుసీఐటీ)లో నిర్వహించిన ప్రశ్నావళిలో సోఫియా, తన ఫేవరెట్ హీరో షారూఖ్‌ఖాన్ అని చెప్పుకొచ్చింది. హాంకాంగ్‌కు చెందిన హన్సన్ రోబోటిక్ కంపెనీ సోఫియాకు ప్రాణం పోసింది. తన అభి మానుల ఖాతాలో సోఫియా కూడా చేరిపోవడంతో బాలీవుడ్ బాద్‌షా ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఓ మహిళ, అందులో రోబో ఇండియాలో రావడం ఎంతో ఆనందంగా ఉంది. అచ్చం నాలాగే మాట్లాడటం ఆశ్చర్యం కల్గిస్తున్నది అని షారూ ఖ్‌ఖాన్ చెప్పారు. హ్యూమనియోడ్ అనే పేరు సౌదీ అరేబియాలో నివసిస్తున్న మహిళది. నీ ఫేవరెట్ యాక్టర్ ఎవరు అని ప్రశ్నిస్తే.. బాలీవుడ్ బాద్‌షా పేరు చెప్పుకొచ్చింది.

(మొదటిపేజీ తరువాయి)

కుదుర్చుకుంది. ఈ రంగంలో సుమారు లక్ష మందికి శిక్షణ ఇచ్చే లక్ష్యంతో హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ కుదిరింది. దీంతో వచ్చే రెండేళ్ళలో విరివిగా పెట్టుబడులు వస్తాయని కేసీఆర్ సర్కారుకు భరోసా కుదిరింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గడిచిన మూడున్నరేళ్ళలోనే ప్రభుత్వం ప్రకటించిన ఐటి పాలసీ, టి-హబ్‌కు ఎంతో ఆదరణ లభించింది. వేలకోట్ల రూపాయల పెట్టుబడులతో ఇక్కడ నెలకొల్పబడిన ఐటి కంపెనీల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయి. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలు, అందుబాటులో ఉన్న మౌలిక సదు పాయాలు, మానవ వనరులు ఇవన్నీ ప్రపంచాన్ని ఆకట్టుకు న్నాయి. అదే తరుణంలో రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచ ఐటి సదస్సును నిర్వహిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో రాష్ట్రం ఎంచుకున్న లక్ష్యాలు సాధించేందుకు మార్గాలు సుగమమ య్యాయి. ఈనెల 19 నుంచి మూడు రోజులపాటు జరిగిన ఐటి కాంగ్రెస్‌లో 30 దేశాల నుంచి సుమారు 500 మంది వివిధ ఐటి కంపెనీల అధిపతులు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సుమారు 2,500 మంది ఐటిరంగ నిపుణులు పాల్గొన్నారు. కేంద్ర సాంకేతిక విజ్ఞానశాఖ, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ కంపెనీస్ (నాస్కామ్), ప్రపంచ ఐటీ సర్వీసుల అలయెన్స్ (డబ్ల్యుఐటిఎఫ్)ల సంయుక్త భాగస్వామ్యంతో ఈ సదస్సు విజయవంతంగా ముగిసింది.

మొదటిరోజు ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా ఈ సదస్సు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాలవల్ల ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. డిజిటల్ ఇండియా లక్ష్యాలను నెరవేర్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, బాధ్యతలను గుర్తుచేశారు. అదే సమయంలో ఐటి సంస్థలకు ఇస్తున్న ప్రోత్సాహకాలు, తద్వారా టెక్నాలజీ అభివృద్ధి, ఆ పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు చేరవేసే అంశాలపై ప్రధాని మార్గనిర్దేశం చేశారు. అనంతరం కేంద్ర ఐటిశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్, నాస్కామ్ అధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, కేంద్ర ఐటిశాఖ కార్యదర్శి ఏపి సహాని, రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటీ రామారావు తదితరులు తమ ప్రసంగాలతో ఐటి ప్రపంచాన్ని ఆకట్టు కున్నారు. అత్యంత మేధో సంపత్తి కలిగిన ఐటిరంగ నిపుణులు తమ విధి నిర్వహణలో పని ఒత్తిడిని తట్టుకునే విధానంపై ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు జగ్గి వాసుదేవ్ గంటపాటు ప్రసం గించి ఐటి దిగ్గజాలను ఆనందపరవశంలో ముంచెత్తారు.

2022 నాటికి దేశవ్యాప్తంగా అన్ని మారుమూల గ్రామాలకు సైతం సాంకేతిక పరిజ్ఞానం చేరవేయాలన్న లక్ష్యం తో కేంద్ర ప్రభుత్వం నాస్కామ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో ఐటిరంగం ద్వారా కొత్తగా 15 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. రెండోరోజు ఐటి సదస్సులో ఐటి రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ళపై లోతైన చర్చ జరిగింది. నిపుణులు, ఐటి సంస్థల అధినేతలంతా తమ తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. సమస్యను అధిగమించి లక్ష్యాలను చేరుకునే క్రమంలో అవలంబించాల్సిన విధానాలపై సమాలోచనలు జరిపారు. రాష్ట్రంలో డాటాసైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు మంత్రి కేటీఆర్ సమక్షంలో నాస్కామ్ అంగీకారం తెలిపింది. ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. కేవలం ఈ ఎంవోయూ ద్వారా రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని నాస్కామ్ ప్రకటించింది.

విదేశీ ప్రతినిధులను ఆకట్టుకున్న కేటీఆర్ ప్రసంగాలు

మూడు రోజుల ప్రపంచ ఐటి సదస్సులో ప్రతిరోజూ రాష్ట్ర ఐటిశాఖ మంత్రి చేసిన ప్రసంగంపట్ల హర్షధ్వానాలు వినిపించాయి. తెలంగాణ ప్రభుత్వం ఐటిరంగం అభివృద్ధికి, పెట్టుబడులకు, మానవ వనరుల అభివృద్ధికి, గ్రామీణ ప్రాంతాల్లో ఐటి సేవల విస్తరణకు చేపట్టిన చర్యలను సవివరంగా తెలియజేశారు. వచ్చే ఐదేళ్ళ లక్ష్యాలను కూడా కేటీఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఆర్థిక వృద్ధిరేటు, పేదరిక నిర్మూలన, మెరుగైన పౌరసేవలు, తద్వారా మెరుగైన సమాజాన్ని సాధించే అంశంపై ప్రభుత్వానికి ఉన్న ముందుచూపు గురించి ప్రపంచానికి తెలియజేశారు. దేశ ప్రతిష్టతో ముడిపెట్టుకుని ఉన్న ఈ మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడంలో మంత్రి కేటీఆర్ కీలకపాత్ర పోషించారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పర్యవేక్షించి తెలంగాణ ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ శబాష్ అనిపించుకున్నారు. ఇందుకు సంబంధించి నాస్కామ్ చైర్మన్ రమణ్‌రాయ్ కూడా ప్రశంసించారు.



ఐటీలో అందనంత ఎత్తుకు!

ప్రతిరోజూ ఓ ప్రత్యేక ఆకర్షణ

ప్రపంచ ఐటీ సదస్సు ప్రారంభం రోజున ప్రధాని నరేంద్రమోడీ ఆన్‌లైన్‌లో చేసిన ప్రసంగం జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను ఆకట్టుకుంది. రెండోరోజు రోబో సాఫియా ప్రసంగం, ఇంటర్వ్యూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతిష్టాత్మకమైన చౌమహాలా ప్యాలెస్‌లో ప్రతినిధులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సంగీత విభావరి వారిని అలరించింది. ఆఖరు రోజున హెచ్‌ఐసీసీలో ప్రముఖ నటి దీపికా పదుకునే ప్రసంగం, కళాకారుల జానపద గేయాలు, ఆటలు, పాటలతో ఆనందోత్సాహాలతో సదస్సును ముగించారు.

వచ్చే ఏడాది ఆర్మేనియాలో...

వచ్చే ఏడాది ప్రపంచ ఐటీ సదస్సును ఆర్మేనియా దేశంలో నిర్వహించనున్నట్లు నాస్కామ్ ప్రకటించింది. ఇందుకు సంబంధించి వరల్డ్ ఐటీ కాన్ఫరెన్స్ ట్రోఫీని నాస్కామ్ చైర్మన్ రమణ్‌రాయ్ ఆర్మేనియా ఐటీ అసోసియేషన్ ప్రతినిధి బృందానికి అందజేశారు.

కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పనితీరు

- ప్రైవేట్ కంపెనీలు కూడా ప్రభుత్వంలా ఆలోచించాలి
- టెక్నాలజీ ద్వారా గ్రామీణుల జీవన ప్రమాణాలు పెంచుతున్నాం
- టీఎస్- స్కూల్స్ ద్వారా డిజిటలైజేషన్: మంత్రి కేటీఆర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ ప్రభుత్వం కార్పొ రేట్ తరహాలో పని చేస్తోందని, ప్రైవేట్ కంపెనీలు కూడా ప్రభు త్వం తరహాలో ఆలోచించి సామాజిక బాధ్యత నిర్వహిం చాలని ఐటిశాఖ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, ప్రైవేట్ రంగాలు కలిసి పనిచేస్తేనే సామాజిక మార్పు సాధ్యమని, అప్పుడే ప్రజల జీవనశైలి ఉన్నత ప్రమాణాలకు చేరుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే అందరి లక్ష్యం కావా లని ఆయన పిలుపునిచ్చారు. నాస్కామ్ ఫౌండేషన్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాస్కామ్ ఫౌండేషన్ సీఈ వో శ్రీకాంత్ సిన్హా, ఐటిశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, సిఐఐ మాజీ చైర్మన్ బివి మోహన్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచా లన్న లక్ష్యంతో అనేక డిజిటల్ కార్యక్రమాలు విస్తరిస్తున్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ఫలితాలను పల్లె ప్రజలకు అందించేందుకు ఇంటింటికి ఇంటర్నెట్ సదు పాయాన్ని కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే పాఠశా లలను కూడా డిజిటలైజ్ చేసే టిఎస్-క్లాస్ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన చెప్పారు.

టిఎస్ డిజిటలైజ్ స్కూల్ కార్యక్రమం కింద పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించి శాటిలైట్ ద్వారా సమా చారం అందించనున్నట్లు చెప్పారు. అలాగే గ్రామాల్లో విద్యా, వైద్యం, ఆరోగ్యం, ప్రభుత్వ శాఖలతో సహా అన్ని రకాల పౌర సేవలు అందించేందుకు టి-ఫైబర్ ప్రాజెక్టును చేపట్టామని చెప్పారు. ఇప్పుడు నాలుగు గ్రామాల్లో పాఠ శాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ పంచాయతీ కార్యా లయాలను టెక్నాలజీ డెమో ప్రోగ్రామ్ కింద అనుసంధానం చేశామని మంత్రి తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన వ్యవసాయ మెళకువలు, పురుగు మందుల వినియోగం, భూసార సంరక్షణ, మార్కెట్ ధరలు తదితర అంశాల్లో కూడా ఇంటి నుంచే సమాచారం తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు.తెలంగాణలో మైక్రోసాఫ్ట్ సంస్థ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలకు ఓ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన చెప్పారు.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత ప్లాట్‌ఫాం ద్వారా పిల్లల కంటి లోపాలను నియంత్రిం చనున్నట్లు మంత్రి చెప్పారు. ఆర్టిఫిషియల్ టెక్నాలజీతో పాటు మెషిన్ లెర్నింగ్, ఎనలటిక్స్ లాంటి కొత్త సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ వ్యవసాయ రంగానికి ఎంతగానో దోహద పడుతుందని చెప్పారు. రైతులు తమ పంటల ఫోటోలను అప్‌లోడ్ చేసి శాస్త్రవేత్తలకు పంపిస్తే వాటిని పరిశీలించి సస్యరక్షణ చర్యలపై సూచనలు, సలహాలు ఇస్తారని కేటీఆర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక స్టార్టప్ కంపెనీగా అన్వేషణలతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రైవేట్ కంపెనీలు కూడా సామాజికసమస్యల పరిష్కారంలో ప్రభుత్వంలాగా భాగస్వామ్యం కావాలని కేటీఆర్ కోరారు.

హైదరాబాద్‌లో విప్రో యూనిట్

- 40 ఎకరాల్లో రూ. 220 కోట్ల పెట్టుబడి
- విప్రో నుంచి మంత్రి కేటీఆర్‌కు హామీ



విప్రో వైస్-చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో కేటీఆర్ సెల్ఫీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సౌందర్య సాధనాల తయారీ సంస్థ విప్రో కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్స్ రాష్ట్రంలో ఒక యూనిట్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. మహేశ్వరం మండలంలో రూ.220 కోట్ల పెట్టుబడితో 40 ఎకరాల్లో ఈ ప్లాంట్‌ను నెలకొల్ప నున్నా రు. ఈ యూనిట్‌లో సబ్బులు, ఇతర సౌందర్య సాధనాలు తయారు చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తయితే ప్రత్యక్షంగా 300 మందికి, పరోక్షంగా 200 మందికి ఉపాధి లభిస్తుంది. ఇప్పటికే విప్రో సంస్థ ఇతర విభాగాల్లో రాష్ట్రంలో పెద్దఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తోందని, నూతనంగా తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన ఆ సంస్థకు పరిశ్రమలశాఖ మంత్రి కేటీ రామారావు కృతజ్ఞతలు తెలిపారు. టిఎస్-ఐపాస్ ద్వారా ఇప్పటికే అనేక మెగా ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చామని, ఇప్పుడు మరో ప్రాజెక్టు రాష్ట్రానికి రావడం ఇక్కడి పెట్టుబడి అనుకూల వాతావరణానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో ఉన్న ఇతర పెట్టుబడి అవకాశాలను విప్రో వైస్-చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీకి మంత్రి తెలిపారు. ద్వితీయ శ్రేణి నగరాల్లోకి ఐటి పరిశ్రమ తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తు న్నామని, ఇప్పటికే పలు జిల్లాల్లో ఐటి టవర్ల నిర్మాణం, టాస్క్ ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వరంగల్ పట్టణంలో సియాంట్ తమ కార్యకలాపాలు నిర్వహిస్తోం దని, తాజాగా టెక్‌మహేంద్రా క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ముందు కొచ్చిందని వివరించారు. విప్రో కంపెనీ వరంగల్‌లో తమ ఐటి కార్య కలాపాలను ప్రారంభించాలని కోరినట్టు కేటీఆర్ తెలిపారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగంలో తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. టి-హబ్, టి-వర్క్స్ చేపట్టిన కార్యక్రమాలపై రిషద్‌కు కేటీఆర్ వివరించారు. త్వరలో ఏర్పాటు చేయనున్న మహిళా ఇంక్యు బేటర్, వి-హబ్‌తో భాగస్వామ్యం కావలసిందిగా విప్రోను ఆయన కోరారు.

కమల్ కొత్తపార్టీ

(మొదటిపేజీ తరువాయి)

మీ సలహా వినే ఒక కార్యకర్తను అని ఆయన అన్నారు.

అతి పెద్ద దానికి ఒక చిన్న తార్కాణం అనే అర్థం వచ్చే ఒరు సొరు అనే తమిళ నుడికారాన్ని కమల్‌హాసన్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఈ ఆరంభం మక్కల్ ఆచ్చి(ప్రజారాజ్యం)కి ఒక తొలి అడుగు అని ఆయన అన్నారు.

పార్టీ పేరు ప్రకటించిన తర్వాత కొద్దిసేపటి తర్వాత జన సందోహం హర్షధ్వానాల మధ్య పార్టీ పతాకం అత్యంత నాటకీయంగా ఆవిష్కృతమైంది.

ఐక్యతకు ప్రతిబింబం... పార్టీ పతాకం

తెలుపు రంగు నేపథ్యంగా కలిగిన పతాకంపై ఆరు చేతు లు కలిసికట్టుగా ఉన్నాయి. వాటిలో మూడు చేతులపై ఎరు పురంగు ఛాయామాత్రంగా ఉంది. మిగిలిన మూడు చేతులు తెలుపు వర్ణాన్ని సంతరించుకున్నాయి. వాటి మధ్య నక్షత్రాన్ని పోలిన నలుపు రంగు నేపథ్యంలో ఒక నక్షత్రం ఉంది.

తమిళనాడులో తెలుపు, నలుపు రంగులకు రాజకీయ ప్రాముఖ్యత ఉంది. ఆ వర్ణాలు రాష్ట్రంలో అతిపెద్ద పార్టీలైన అన్నాడిఎంకె, డిఎంకె పతాకాల్లో ఉన్నాయి. ఛాయా మాత్రం గా ఉన్న వర్ణాలను ద్రవిడ భావజాలానికి ఒకసూచికగా చూడవచ్చు.

నాయకుడికి అభిమానజన నీరాజనం

తెల్ల చొక్కా, నల్ల ప్యాంటు ధరించిన కమల్‌హాసన్ చిరునవ్వుతో అభిమానుల వైపు బొటనవేలును విజయ చిహ్నంగా చూపుతూ వేదిక మీదకు వచ్చారు. ఆయన మద్దతుదారులు ఆయన సినిమాల్లో ఒకటైన నమ్మవరే(మనవాడు) అని రాసి ఉన్న బ్యానర్లను, నాళై నమదే(రేపు మనదే) అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. పార్టీ పేరు ప్రకటనకు ముందు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నేత సోమనాథ్ భారతి, రైతు నాయకుడు పి.ఆర్.పాండియన్, తదితరులు వేదికను అలంకరించిన వారిలో ఉన్నారు.

కేరళ సిఎం వీడియో సందేశం

కమల్ హాసన్ ప్రారంభించిన పార్టీ లౌకికవాదం, ప్రజాస్వామ్యం, బహుత్వవాదసమాజ విలువలను నిలబట్టాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశాన్ని సభలో ప్రదర్శించారు. కమల్ రాజకీయ అరంగేట్రం రాష్ట్ర రాజకీయ వేదికను సుసంపన్నం చేస్తుందని కేరళ సిఎం ఆకాంక్షించారు.

కుప్పకూలిన ఎల్ఇడి స్క్రీన్

కమల్ హాసన్ మరికొద్ది గంటల్లో సభాస్థలికి చేరుకుంటారనగా అక్కడే ఏర్పాటు చేసిన అతిపెద్ద ఎల్ఇడి స్క్రీన్ పెనుగాలులకు కుప్పకూలిపోయింది. అయితే ఘటనలో ఎవ్వరూ గాయపడలేదని పోలీసులు తెలిపారు.

కలామ్ నివాసంలో కమల్

గొప్పదనం నిరాడంబరమైన ఆరంభాల నుంచి వస్తుంది అని నటుడు కమల్ హాసన్ అన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ నివాసాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి కుటుంబ సభ్యులు కమల్‌కు సాదర స్వాగతం పలికారు. కలామ్ సోదరుడు మహమ్మద్ ముత్తుమీరన్ లెబ్బయి మరియక్కయర్‌తో కమల్ క్లుప్తంగా ముచ్చటించారు. మాజీ రాష్ట్రపతి చిత్తరువుతో కూడిన ఒక జ్ఞాపికను వారి నుంచి అందుకున్నారు. పెయికరుంబు వద్ద కలామ్ స్మారకం వద్ద ఆయన నివాళులర్పించారు.

రాజకీయం లేదు

మాజీ రాష్ట్రపతి నివాసానికి వెళ్లడం, ఆయన చదువుకున్న పాఠశాలకు వెళ్ళాలనుకోవడం వెనుక ఎలాంటి రాజకీయ కారణం లేదని ఆయన అన్నారు. కలామ్ నివాసాన్ని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నేను నేర్చుకుంటున్న దాంట్లో ఆయన జీవితం ఒక భాగం. అందుకే నేను ఆ పాఠశాలకు వెళ్ళాను. పాఠశాల సందర్శన వెనుకసైతం ఎలాంటి రాజకీయం లేదు. నన్ను పాఠశాలకు వెళ్లకుండా వారు అడ్డుకోగలరు కానీ నేర్చుకోవడం నుంచి కాదు అని కమల్ అన్నారు. కలామ్ అంత్యక్రియలకు తాను హాజరు కాకపోవడంపై సమాధానమిస్తూ అంత్యక్రియలకు తాను హాజరుకానని, తన విశ్వాసం అలాంటిదని తెలిపారు.

సినిమా ఒక వినిమయం.. రాజకీయం బాధ్యతాయుతం

సినిమా రంగానికి, రాజకీయ రంగానికి మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రజలతో మమేకం కావడానికి ఉపకరించే ఒక మాధ్యమం సినిమా. రాజకీయ రంగం కూడా అలాంటిదే. కానీ ఒక రాజకీయ నేతకు మరింత బాధ్యత ఉంటుంది. సినిమా వినిమయ విధానం లాంటిది. నా ప్రతిభకు ప్రజలు డబ్బులు ఇస్తారు. కానీ రాజకీయాల్లో అలాంటిది ఉండదు. అయితే ఒక రాజకీయ నేతగా తన కొత్త అవతారం ఎంతో బాధ్యతయుత మైనది, గౌరవప్రదమైనది అని ఆయన వివరించారు.

మత్స్యకారులతో మాటా మంతీ

కలామ్ నివాసం నుంచి హోటల్‌కు చేరుకున్న కమల్ హాసన్ కొద్దిసేపు సేదదీరారు. ఆ తర్వాత మత్స్యకారులతో ముచ్చటించడానికి వెళ్లారు. మీడియా ద్వారా మీ సమస్యలు తెలుసుకుంటున్నాను. కానీ వాటిని మీ హృదయం నుంచి వినాలని ఇక్కడకు వచ్చాను అని వారితో ఆయన అన్నారు. ఇకపై తరచుగా కలుస్తుంటానని మాట ఇచ్చారు.


ఆఖరి నిముషంలో బడి పర్యటన రద్దు

మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ ప్రాథమిక విద్యను అభ్యసించిన ఎలిమెంటరీ స్కూలు సందర్శనను సినీ నటుడు కమల్ హాసన్ రద్దు చేసుకున్నారు.

కమల్‌కు ఓటెయ్యండి



కమల్‌హాసన్ కొత్త పార్టీకి ఓటు వేయడం ద్వారా అవినీతికర అన్నాడిఎంకె, డిఎంకె పార్టీలను విసిరివేయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తమిళనాడు ప్రజలకు పిలుపునిచ్చారు. కమల్ పార్టీ ఆవిర్భావ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమిళనాడు ప్రజలు డిఎంకె, అన్నాడి ఎంకె పార్టీలను అవతలకు పారేసి కమల్ హాసన్‌ను అధికారం లోకి తీసుకురావడాన్ని నేను చూస్తాను అని ఆయన అన్నారు. అవినీతి కావాలనుకుంటే డిఎంకె, అన్నాడిఎంకె పార్టీలకు ఓటెయ్యండి. పాఠశాలలు, ఆసుపత్రులు, నీరు, కరెంటు కావాలనుకుంటే కమల్ హాసన్‌కు ఓటెయ్యండి అని ఢిల్లీ సీఎం సూచించారు. కమల్ హాసన్ నిజ జీవిత కథానాయకుడని ఆయన ప్రశంసించారు. నిజాయతీపరుడైన ఆయన ఒక దృక్కోణంతో ఒక రాజకీయ ప్రత్యామ్నాయంగా ఒక కొత్త పార్టీని ప్రారంభించారని కేజ్రీవాల్ తెలిపారు. నిజాయతీతో కూడుకున్న కమల్ హాసన్ పార్టీని ఓటు వేయాలని సభికులను కోరారు. ఢిల్లీ ప్రజలు నిజాయతీ కలిగిన రాజకీయ పార్టీలకు ఓటు వేసే సరికొత్త ఒరవడికి నాంది పలికారని, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) మొత్తం 70 స్థానాలకు 67 గెలుచుకుందని ఆయన చెప్పారు. తమిళనాడు ప్రజలకు రికార్డు బద్దలు కొట్టి కమల్‌హాసన్‌కు ఓటు వేసే అవకాశం ఇప్పుడు వచ్చిందని కేజ్రీవాల్ అన్నారు. ఆంగ్లంలో క్లుప్తంగా సాగిన ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని సభికుల సౌకర్యార్థం నిర్వాహకులు అక్కడిక్కడే తమిళంలోకి అనువదించి వినిపించారు.



కేటిఆర్ మిమ్మల్ని మిస్ అవుతున్నా: ట్విట్టర్‌లో కమల్‌హాసన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కెటిఆర్ గారూ.. మిమ్మల్ని మిస్ అవుతున్నా. భవిష్యత్తులో మేం నిర్వహించబోయే చాలా కార్యక్ర మాలకు హాజరుకావాల్సి ఉంటుంది. మీ బిజీ షెడ్యూల్‌లో మాకూ కొంత సమయం కేటా యించండి అంటూ సినీ నటుడు కమల్‌హాసన్ తనను కోరినట్లు కేటీఆర్ తెలిపారు.

చంద్రబాబు నా హీరో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం రాత్రి తనకు ఫోన్ చేసి మాట్లాడారని కమల్ హాసన్ తెలిపారు. విధానాల వెల్లడికి బదులుగా ప్రజా సంక్షేమ పథకాల జాబితాను రూపొందించాలని తనకు సూచించారని చెప్పారు. రాజకీయాల్లో తాను అభిమానించే హీరోల్లో చంద్రబాబు ఒకరని తెలిపారు. అభిమానుల గుండెల్లో గూడుకట్టుకున్న తాను ఇకపై కొత్త పాత్రలో ప్రజల నివాసాల్లో ఉండాలనుకుంటున్నట్టు చెప్పారు.

అమరులకు నిత్యహారతి

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదించారు. ఈ ఫొటోలను ట్విట్టర్, ఫేస్‌బుక్‌లో మంత్రి కెటిఆర్ పోస్ట్‌చేశారు. స్మారకస్థూపాన్ని దీపం రూపంలో డిజైన్ చేశారు. అమరులకు నిరంతరం నివాళి అర్పిస్తున్నట్లుగా ఉండేవిధంగా రూపొందించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ అమరవీరుల స్మారకాన్ని నిర్మించనున్నారు. స్మారకం డిజైన్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి మొత్తం నాలుగు అంతస్థులుగా భవన నిర్మాణం ఉంటుంది. దీపం ఆకారంలో నిర్మించే భవనంలో నిత్యం జ్యోతి వెలిగేలా నమూనా సిద్ధం చేశారు. ఒక అంతస్థులో మ్యూజియం, ఆడియో విజువల్ హాల్, సమావేశాల కోసం కన్వెన్షన్ హాల్, విజిటర్స్ కోసం రెస్టారెంట్ వసతులు కూడా ఉండనున్నాయి. రికార్డుసమయంలోనే దీనిని పూర్తిచేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ స్మారకస్తూపం నిర్మాణంతో హుస్సేన్‌సాగర్ ప్రాంతం మరింత ఆకర్షణీయంగా మారనుంది.

వటపత్రశాయిగా నృసింహుడు



యాదగిరికొండ, ప్రభ న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అయిదవ రోజు బుధవారం శ్రీ లక్ష్మీనృసింహుడు...వటపత్రశాయిగా భక్తులకు దర్శనమిచ్చారు. వటపత్రము అంటే మఱ్ఱి ఆకు. సృష్టికి పూర్వం కడలి పై బాల ముకుందుడిగా శయనించి భక్త కోటికి అమృత బిందువులను అనుగ్రహించిన తత్త్వమే ఈ వటపత్రశాయిలో దర్శింపవచ్చు. వట బీజంలో నిక్షిప్తమై ఆకులు, కొమ్మలు, ఖాండములు మొదలగు విశాల తత్వాలన్ని సూక్ష్మ రూపంలో ఎలా నిబిడీకృతమై ఉండునో, అలాగే సకల చరాచర ప్రకృతి అంతా పరమాత్మలోనే లీనమై ఉండుట ఈ వటపత్రశాయిలో దర్శించవచ్చు. తన ఉదరంలోని సమస్త ప్రాణకోటిని, ప్రకృతిని పాదామృత బిందువులతో తడుపుతూ రక్షించుట, అంతర్వాప్తి పాద స్పర్ష చే రక్షించి ఈ నాడు అంతర్వాప్తమైన ప్రాణులను పాదారవింద నిష్యంద అమృత దారలతో రక్షించుట వేదం శ్రీ కృష్ణ వటపత్రశాయిని వర్ణిస్తూ చెబుతుంది. ఇది వటపత్రశాయిలోని ప్రత్యేకత. ఈ వటపత్రశాయి అలంకార సేవను రాత్రి అలంకృతమైన పొన్నవాహన సేవను వేద మంత్రాలు, సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాలు మారు మ్రోగుతుండగా బాలాలయంలో ఊరేగించారు. యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాసాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు నల్లంథీగల్ లక్ష్మీనర్సింహాచార్యులు, కారపూడి నర్సింహాచార్యులు, అర్చక బృందం ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ పెద్దలుగా ఆలయ ఈవో ఎన్.గీత, అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ఏఈవోలు దోర్భల భాస్కరశర్మ, ఆకునూరి చంద్రశేఖర్, రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

అప్పడాలు అమ్మిన బాలీవుడ్ స్టార్ హీరో

జైపూర్: ఏ పాత్రను పండిచాలనుకున్నా ఆయనకి ఆయనే సాటి. ఆయన ఎంచుకున్న పాత్రకు వందశాతం న్యాయం చేయడం అతనివల్లే సాధ్యం అవుతుంది. అతడే. బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్. జైపూర్‌లోని కూడళ్లలో సైకిల్ మీద అప్పడాల బుట్ట పెట్టుకొని.. వీధి, వీధి తిరిగి అమ్మాడు. సైకిల్ మీద అప్పడాలు అమ్ముతూ అతను వీధుల్లో తిరిగినా ఎవరూ గుర్తుపట్టలేదు. తాజాగా సోషల్ మీడియాలో లీకైన ఈ ఫొటోలు హల్‌చల్ చేస్తున్నాయి. బీహార్‌కు చెందిన ప్రముఖ గణిత ఉపాధ్యాయుడు ఆనంద్‌కుమార్ జీవిత చరిత్ర ఆధారంగా వికాస్‌బల్ సూపర్-30 పేరుతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా హృతిక్ ఇలా ఎవరూ గుర్తుపట్టనంతగా మారిపోయాడు. ఈ ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి..



కేసీఆర్ సోదరి మృతి

• కన్నీళ్ల పర్యంతమైన సీఎం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబంలో విషాదం నెలకొంది. రెండో అక్క విమలాబాయి (82) బుధవారం హఠాన్మరణం చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సపొందుతున్న ఆమె ఈ ఉదయమే కన్నుమూశారని కుటుంబీకులు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆల్వాల్ మంగాపురం కాలనీలో వీరు నివసిస్తున్నారు. ఆల్వాల్‌లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కెసిఆర్‌కు 8మంది అక్కలు, ఒక చెల్లె. ఒక అన్న. ఇపుడు చనిపోయిన విమల రెండో అక్క. మృతివార్త తెలిసిన వెంటనే ఆల్వాల్‌లోని వారి గృహానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించారు. మృతదేహాన్ని చూడగానే.. ఒక్కసారిగా చలించి బోరున విలపించారు. మంత్రి హరీష్‌రావు, కెటిఆర్, కవితతో పాటు పలువురు నేతలు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

ధరణి అద్భుతం

- అన్నీ ప్రత్యేక అంశాలే
- ఇతర రాష్ట్రాలూ ఉత్సుకత
- మార్చి 11న ఆరంభం
- వేగంగా ఏర్పాట్లు
- చురుగ్గా రికార్డుల డిజిటలైజేషన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భూముల పూర్తిస్థాయి సమీకృత రికార్డులు ఆన్‌లైన్‌లో నిక్షిప్తమవుతున్నాయి. ధరణితో వెబ్‌సైట్ సమగ్రంగా రూపొందుతోంది. సమీకృత భూ రికార్డుల యాజ మాన్య విధానం(ధరణి) వైబ్‌సైట్‌ను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఐఎల్ఎఫ్ఎస్) త్వరితగతిన రూపొం దిస్తోంది. ఇందుకు రూ. 116.05 కోట్లతో ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో నడిచేవిధానంలో ఎన్నో అవాంతరాలు తొలగనున్నాయి. తద్వారా మార్చి 11 తర్వాత తెలంగాణలో సరికొత్త రెవెన్యూ విధానం సాక్షాత్కరించనున్నది. ఆ తర్వాతే విభిన్న తరహాలో 55లక్షల కమతాలు, 71లక్షల వ్యవసాయ ఖాతాలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించడం, 1.24 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములకు చెందిన వివరాలను ధరణి వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నారు. కౌలు, రుణ అర్హత కార్డులు, భూయజమాని, ఖాతా నెంబర్, సర్వే నెంబర్, మొత్తం విస్తీర్ణం. ఎన్నేళ్లుగా పొజిషన్‌లో ఉన్నారు, వాటి లో ఏ పంట వేస్తున్నారు... భూమికి ఉన్న నీటి వసతి, వాటిపై ఉన్న రుణాలు వంటివన్నీ ఈ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి రానున్నాయి.

రాష్ట్రంలో 1,12,077 చదరపు కిలోమీటర్ల భూభాగం ఉండగా ఇందులో 2.80 కోట్ల ఎకరాల భూభాగపు లెక్కలు డిజిటలైజ్ చేయనున్నారు. తాజా భూ రికార్డుల సర్వేలో 1.42కోట్ల ఎకరాల వివాదరహిత వ్యవసాయ భూమి ఉందని తేలింది. మరో 17.89లక్షల ఎకరాల భూమి వివిధ న్యాయపరమైన చిక్కుల్లో ఉన్నట్లుగా తేల్చారు. మరో 11.95లక్షల ఎకరాల వ్యవసాయేతర భూమి ఉండగా, 84.00లక్షల ఎకరాల్లో చెరువులు, కుంటలు, కాలువలు, రైల్వేలైన్, సబ్‌స్టేషన్లు, విద్యా సంస్థలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ ఆస్తుల కింది భూములు, కోర్టు కేసుల్లోని అటవీ భూములు ఉన్నట్లుగా నిర్ధారించారు. 24 లక్షల ఎకరాల భూములు నగరాలు, పట్టణాలు, గ్రామాల్లోని నివాస ప్రాంతాలు, వివాదాలు లేని అటవీ భూములుగా నివేదించిన విషయం వెల్లడైంది. ఇక ఇప్పుడు వీటికి కట్టుదిట్టమైన రికార్డుల రూపకల్పన సిద్దమవుతోంది. ఇందుకే ప్రత్యేకంగా ధరణి ప్రాజెక్టు రెడీ అయింది. ఒక్కో మండలానికి ఒక్కో ఐటీ నిపుణుడు ఎప్పటికప్పుడు ఆయా లెక్కలను ఈ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తారు. దీంతో భూ రికార్డులకు సమగ్రమైన విధానంతో మరింత స్పష్టత రానున్నది.



మార్చి 11న రాష్ట్రవ్యాప్తంగా ఏక కాలంలో అన్ని గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకం కం టైటిల్ డీడ్‌లను పంపిణీ చేసేందుకు సర్వం సిద్దమవుతోంది. కోర్ బ్యాంకింగ్ తరహాలో ప్రత్యేక ల్యాండ్ వెబ్‌సైట్ ధరణి పేరుతో అదేరోజు ఉనికిలోకి రానుంది. దీని ప్రారంభంతోపాటు అదే రోజు నుంచి రెవెన్యూ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలను ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. అవినీతికి ఆస్కారం లేని పారదర్శకమైన నూతన రిజిస్ట్రేషన్ విధానం నాటినుంచి అమలులోకి తేనున్నారు. దీంతో రెవెన్యూ శాఖ పరిధిలోనే ఇకపై భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఏకకాలంలో ఒకే కార్యాలయంలో జరగనున్నాయి.

అన్ని వివరాలతో ధరణి...

ప్రతీ ఎకరం భూభాగం వివరాలు ధరణి వెబ్‌సైట్‌లో అప్‌డేట్ అవుతాయి. మొత్తం తెలంగాణ భూభాగం ప్రతీ అంగుళం ఇందులో నిక్షిప్తం అవుతుంది. క్రయవిక్రయాలు, యాజమాన్య మార్పులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తారు. ఇందుకు ఐటీ నిపుణుడు ప్రతీ కార్యాలంలో ఉంటారు.

ఇందుకు ప్రత్యేకంగా ఐటీ విభాగాన్ని ఏర్పాటు చేస్తారు. రిజిస్ట్రేషన్ వివరాలు, పేరు మార్పిడి వివరాలు ఏరోజుకా రోజే ధరణిలో నమోదు అవుతాయి. తద్వారా మండల కార్యాలయంనుంచి మొదలుకొని రాష్ట్రస్థాయిలో అన్ని చోట్లా ఈ వెబ్‌సైట్ నుంచే ఎవరైనా కావాల్సిన వివరాలు పొందొచ్చు. విదేశాల్లో ఉన్న ఎన్నారైలు కూడా ధరణి ద్వారా అందే సమాచారంతో క్రయ, విక్రయాలు జరుపుకునే వీలు కల్గుతుంది.

నకిలీల నివారణకు మార్గం...

భూముల క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, భూ రికార్డుల నిర్వహణలో నూటికి నూరు శాతం పారదర్శకత సాధించడం, అవినీతిని నిరోధించడం, నకిలీ పాస్‌పుస్తకాలను అరికట్టడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రైతులు, ఇతరులు తరచూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పాస్ పుస్తకం కొనుగోలుదారుడి ఇంటికే కొరియర్ ద్వారా అందనుంది. ఒక్క రోజులోమొత్తం పని పూర్తిచేసి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం ధరణిని రూపొందించింది. నకిలీ పాస్‌పుస్తకాలు, ఇతర డాక్యుమెంట్లు లేకుండా ఈ వెబ్‌సైట్‌తో కట్టడి చేయనున్నారు.

ఎమ్మార్వోలు కూడా సబ్ రిజిస్ట్రార్‌లే...

రైతులు, ఇతరులకు అందుబాటులో ఉండేలా ప్రతీ మండల రెవెన్యూ కార్యాలయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్గనుంది. మొత్తం 584 రెవెన్యూ మండలాల్లో 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలుండగా వాటిని 141 మండలాల పరిధికి కొనసాగిస్తూనే మిగతా 443 చోట్ల ఎమ్మార్వోలకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగిస్తారు. ఎమ్మార్వోలు తామిచ్చిన అపాయింట్‌మెంట్ తేదీలకనుగుణంగా శని, ఆదివారాలు, ఇతర సెలవులు మినహా వారానికి ఐదు రోజులు ఉదయం సమయంలో రిజిస్ట్రేషన్ బాధ్యతలు నిర్వహిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ఎమ్మార్వోలు హాజరుకాకపోతే ఆ బాధ్యతలను డిప్యూటీ తహశీల్దార్‌లకు అప్పగిస్తారు.

కువైట్ నుండి స్వదేశానికి తొలి బృందం

• గల్ఫ్ బాధితులకు అండగా నిలిచిన జాగృతి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: క్షమాబిక్ష లభించినా స్వదేశానికి వచ్చేందుకు డబ్బుల్లేక విలవిల్లాడుతున్న గల్ఫ్ బాధితులకు ఎంపీ కవిత అండగా నిలిచారు. ఏడేళ్ళతర్వాత కువైట్ ప్రభుత్వం ప్రకటించిన క్షమాభిక్షలో భాగంగా అర్హులై ఉండి స్వదేశానికి రావడానికి విమాన టికెట్ ఛార్జీలకు డబ్బులు లేక కువైట్‌లో ఆగిపోవాల్సి వచ్చిన వారికి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత ఆపన్నహస్తం అందించారు. టికెట్లు తామే కొని ఇస్తామన్న తెలంగాణ జాగృతి ప్రకటన మేరకు ఆ సంస్థను సంప్రదించిన వారికి అందించిన విమాన ఛార్జీలతో కువైట్ నుండి బయలుదేరిన బృందం బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్ చేరుకున్నారు. కువైట్ నుండి వచ్చిన 9మందికి శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ జాగృతి రాష్ట్రప్రధాన కార్యదర్శి నవీన్‌ఆచారి, జాగృతి యువత అధ్యక్షులు కోరబోయిన విజయ్, ఇతర నాయకులు స్వాగతం పలికారు. తాము స్వదేశం వచ్చేందుకు సహకరించిన కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంగోత్ ప్రకాష్, గుగులోత్ దేవీదాస్, మలావత్ రవికుమార్, మెగావత్ జెత్యా, పుల్లా రంజిత్, అజ్మీరా శ్రీనివాస్, శాగ మహిపాల్, గొల్ల అనుకుమార్, అంతిరెడ్డి రాజులు స్వదేశానికి వచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న కువైట్ జాగృతి అధ్యక్షులు ముత్యాల వినయ్‌కుమార్, గంగాధర్, గొడిశాల అభిలాష, విస్డమ్ ఆచారి లను కవిత అభినందించారు.

జనగామవాసికి ఎంబీఏలో స్టేట్ గోల్డ్‌మెడల్



అయేషాఅమీన్‌ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

జనగామ, ప్రభన్యూస్: విద్యారంగంలో అబ్బాయిలతోపాటు అమ్మాయిలు పోటీ పడుతూ సత్తా చాటుకుంటున్నారు. తాజాగా జనగామ పట్టణానికి చెందిన ఎంబీఏ పూర్తి చేసిన ఓ అమ్మాయి విశ్వవిద్యాలంయ స్థాయిలో అందరికంటే అత్యధిక మార్కులు సాధించిన ఘనతను దక్కించుకుంది. పట్టణంలోని గుండ్లగట్టుకు చెందిన మహ్మద్ అబ్దుల్లా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ తన కుమార్తె అయేషా అమీన్ కాజీపేట సోమిడిలోని తాళ్లపద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండేళ్ల ఎంబీఏ కోర్సులో 2016-2017విద్యాసంవత్సరం పూర్తి చేసింది. వార్షిక పరీక్షల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా 2750 మార్కులకుగాను 2370మార్కులతో 86.18శాతం మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో అయేషా అమీన్ నిలిచింది. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ నిర్వహించనున్న ఏడో స్నాతకోత్సవంలో ఇవ్వనున్న బంగారు పథకానికి అయేషా అమీన్‌ను ఎంపిక చేసినట్లు యూనివర్సిటీల పరీక్షల విభాగం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం గురువారం క్యాంపస్‌లో అభినందన సభ నిర్వహించి అయేషాను సన్మానించారు.

మిషన్ కాకతీయ మీడియా అవార్డులు ఖరారు

• విజేతలను ప్రకటించిన జ్యూరీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మిషన్‌కాకతీయ కార్యక్రమం మూడవ దశపై వివిధ కేటగిరీల కింద మీడియా అవార్డుల కోసం అందిన ఎంట్రీలను పరిశీలించిన కమిటీ అవార్డు విజేతలను ప్రకటించింది. ప్రింట్‌మీడియాలో నోముల రవీందర్‌రెడ్డి, అక్కలదేవి శ్రీనివాస్, కె.మల్లిఖార్జున్‌రెడ్డిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకోగా.. పిల్లలమర్రి శ్రీనివాస్, యాట్ల చిన్నారెడ్డిలకు జ్యూరీ ప్రత్యేక బహుమతులు అందజేసింది. ఫొటో జర్నలిస్టులలో గొట్టెవెంకన్న, రజనీకాంత్ గౌడ్‌లకు, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి కె.శ్రీశైలం, బి.గురుప్రసాద్, కె.విక్రమ్‌రెడ్డిలకు అవార్డులు ప్రకటించారు. వీడియో జర్నలిస్టులలో డి.సూర్యనారాయణ, అంజి, ప్రత్యేక బహుమతులు శ్రీరాములు గౌడ్‌ను ఎంపిక చేసినట్లు సాగునీటిమంత్రి ఓఎస్‌డి శ్రీధర్‌రావు దేశ్‌పాండే బుధవారం సాయంత్రం తెలిపారు. జ్యూరీ చైర్మన్‌గా అల్లం నారాయణ, సభ్యులుగా బాలకోటేశ్వరరావు, తిగుళ్ల కృష్ణమూర్తిలు వ్యవహరించారు.

సినీ నిర్మాత ఇంటిపై ఐటీ దాడి

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించిన కేంద్ర జిఎస్‌టి అధికారులు వారం రోజుల క్రితం నిర్మాత ఇళ్ళు, కార్యాలయంపై దాడి చేసి సోదాలను నిర్వహించి కొన్ని ఫైళ్ళకు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని పరిశీలించగా జిఎస్‌టి పేరుతో ఏడు కోట్లను చెల్లింపులలో తగ్గించినప్పటికీ ఒక్క పైసా కూడా చెల్లించలేదని గుర్తించారు. దీనిపై జిఎస్‌టి అధికారులు నోటీసులు జారీ చేయగా రూ. 2 కోట్లను చెల్లించిన నిర్మాత మిగతా అయిదు కోట్ల రూపాయలను వారం రోజుల్లో చెల్లిస్తానని లిఖిత పూర్వకంగా ఇచ్చి కేసు నుంచి తప్పించుకున్నారు. జిఎస్‌టి అమలులోకి వచ్చినప్పటి నుంచి చాలా మంది నిర్మాతలు చెల్లింపులలో మినహాయింపులు జరుపుతున్నా ప్రభుత్వానికి చెల్లించడం లేదని అధికారులు గుర్తించారు.

శాస్త్రిగారి కారుకి పీఎన్‌బీలో రుణం!

(మొదటిపేజీ తరువాయి)

చెల్లించారు. ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్న లాల్ బహదూర్ శాస్త్రికి స్వంత కారు లేదు. కుటుంబ సభ్యులు కారు కొనాలని పదేపదే అడుగుతుండటంతో... ఆయన కారు కొనుక్కోవాలని నిర్ణయించుకున్నారు. కారు ఖరీదు ఎంత ఉంటుందో తెలుసుకోవాలని తన కార్యదర్శిని ఆదేశించారు. అప్పట్లో ఫియట్ కారు ఖరీదు 12 వేల రూపాయిలు. లాల్ బహదూర్ బ్యాంకు అకౌంట్‌లో 7 వేల రూపాయిలే ఉన్నాయి. మరొక 5 వేల రూపాయిల కోసం పంజాబ్ నేషనల్ బ్యాంకును రుణమివ్వాల్సిందిగా కోరారు. శాస్త్రి దరఖాస్తు చేసుకున్న రెండు గంటల్లోనే రుణం మంజూరైంది. వెంటనే బ్యాంకు అధికారులను తన ఇంటికి పిలిచి సాధారణ ప్రజానీకానికి కూడా ఇంత త్వరగా రుణాలు మంజూరు చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు. బ్యాంకు ఖాతాదారుల అవసరాలను తీర్చడంలో ప్రాంప్ట్‌గా వ్యవహరించాలని లాల్ బహదూర్ శాస్త్రి బ్యాంకు అధికారులకు సూచించారు. కారు అప్పు తీరకుండానే లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంట్‌లో మృతి చెందారు. ఆయన సతీమణి లలిత తనకు వచ్చే పెన్షన్‌లో నుంచి బ్యాంకు అప్పు పూర్తిగా తీర్చివేశారు. మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారక మందిరంలో 1964 మోడల్‌కు చెందిన ఆ ఫియట్ కారును ప్రదర్శనకు ఉంచారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ట్విట్టర్‌లో బయటపెట్టడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

ఎలక్ట్రానిక్ టైటిల్ డీడ్ కం పాస్ పుస్తకం

• చట్ట సవరణకు ఉత్తర్వులు • మార్చి 11న రైతాంగానికి పాస్‌బుక్‌లు

ఆంధ్రప్రభ, హైదరాబాద్ : వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో నెలకొన్న సందిగ్ధతకు చెక్ పెడుతూ చట్ట సవరణ నోటిఫికేషన్ జారీ అయింది. మార్చి 11నుంచి 30 జిల్లాల్లో 71.75 లక్షలమంది రైతాంగానికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు కం టిటిల్ డీడ్‌లను అందజేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ రైట్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్స్ సవరణ చట్టం-2018ని అమలులోకి తెస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ముద్రణ వేగవంతంగా జరుగుతోంది. ఒక్కో మండలంలో తొలుత 5 గ్రామాల్లో వీటిని పంపిణీ చేసేలా కార్యాచరణ చేస్తున్నారు. మార్చి 11నుంచి దశలవారీగా 71 లక్షల వ్యవ సాయ ఖాతాలకు కొత్త పాస్ పుస్తకాలు అందనున్నాయి. అయితే ఈ దఫా టైటిల్ డీడ్‌లు పూర్తిగా కనుమరుగు కానున్నాయి. తాజాగా అధునాతన రీతిలో రూపొందు తున్న ఎలక్ట్రానిక్ టైటిల్ డీడ్ కం పాస్‌పుస్తకాలకు లిథో, డిజిటల్ ప్రింట్ పేపర్లను వాడనున్నారు. ఇవి నీటిలో తడిచినా పాడవకుండా., చిరిగిపోకుండా రూపొంది స్తున్నారు. 20 రకాల భద్రతా ఫీచర్లు వీటిలో పొందు పరుస్తున్నారు. జీఎస్ఎం 120(గ్రామ్స్ పర్ స్క్వేర్ మీటర్) పేపర్‌తో అద్భుతంగా వీటిని రూపొందిస్తున్నారు. ఈ కాగితం దళసరిగా చిరిగిపోని రీతిలో ఉంటుంది. దీనికి నిర్ధిష్ట మందాన్ని నిర్ణయించనున్నారు. ఒక్కో పుస్తకానికి రూ. 200 వరకు ఖర్చవనున్నట్లు అంచనా. అయితే తొలి దశలో ఉచితంగా అందించాలా...రైతులనుంచి వసూలు చేయాలా అన్న కోణంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. గతేడాది



జూన్ 17న సర్కార్ జారీ చేసిన ఆర్డినెన్స్ ప్రకారం రాష్ట్రంలో కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ నిల్చిపోయింది. డిజిటలైజ్డ్ ఇ పట్టాదార్ పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్‌లను అమలులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేశారు. అయితే ఇదే సమయంలో రిజర్వ్‌బ్యాంకు సూచనల మేరకు రాష్ట్రంలోని 82 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్‌లను పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా ఈ-పాస్ పుస్తకాలను జారీ చేయాలని నిర్ణయించింది.

ఇకపై యాజమాన్య హక్కులు కూడా పట్టాదార్ పాస్ పుస్తకాలద్వారానే రైతులకు సంక్రమించనున్నాయి. రికార్డ్ ఆఫ్ రైట్(ఆర్ఓఆర్)చట్టంలో సవరణలను తేవడంద్వారా 15 రోజుల్లోనే కొనుగోలు దారుకు నేరుగా పట్టాదార్ పాస్‌పుస్తకం కొరియర్‌లో ఇంటికి చేరనుంది. భూముల రిజిస్ట్రేషన్ తహశీల్దార్ చేస్తారు. కొనుగోలుదారుడి ఆధార్, విక్రయదారుడి పట్టాదార్ పాస్ పుస్తకం, టైటిల్‌డీడ్‌లను పరిశీలించి ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. ఈ వెంటనే రికార్డుల్లో మ్యుటేషన్ చేసి తహశీల్దార్ బయోమెట్రిక్ వేస్తారు. తర్వాత రికార్డుల అభ్యంతరాలు వ్యక్తమయ్యే అవకాశం లేదు. ఇప్పుడున్న 90 రోజుల గడువును 15 రోజులకు తగ్గించడంతోపాటు పాస్ పుస్తకాల జారీలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లయింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక మ్యుటేషన్ తతంగాన్ని 15 రోజుల్లోగా పూర్తి చేసేలా చట్ట సవరణ చేసిన సంగతి తెలిసిందే. వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో సంస్కరణలతోపాటు ఆర్వోఆర్ చట్టంలోని సెక్షన్ 60లోమార్పులు పూర్తయ్యాయి. ఇప్పుడున్న పట్టాదార్ పాస్ పుస్తకంతోపాటు, టైటిల్‌డీడ్‌లను వేర్వేరుగా కొనసాగించకుండా టైటిల్‌డీడ్ కం పట్టాదార్ పాస్‌పుస్తకాన్ని రూపొందించేందుకు చట్టసవరణ చేశారు.

ఎంపీ స్థానాల కోసం తెరాస మాస్టర్ ప్లాన్

• బలమైన నేతలను బరిలో దింపే వ్యూహం • 8 నుంచి 10 స్థానాల్లో మార్పు చేర్పులపై చర్చ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాజకీయవ్యూహాల్లో తిరుగు లేని దిట్టగా పేరున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వచ్చే ఎన్నికలలో పార్లమెంట్ స్థానాలకు ప్రత్యేక వ్యూహం అవలంభించాలని యోచిస్తున్నట్లు పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో హైదరాబాద్ మినహా అన్ని పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకునేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తోంది. ఇందుకోసం అనూహ్యంగా కొత్తనేతలను, బలమైన నేతలను బరిలోకి తీసుకురావాలన్న యోచనలో పార్టీ ఉంది. రాష్ట్రరాజకీయాల్లో బలీయ శక్తిగా ఉన్న టిఆర్ఎస్ వచ్చే ఎన్నికలలోనూ అధికారం తమదేనన్న ధీమాను తరచూ వ్యక్తం చేస్తోంది. రాష్ట్రరాజకీయాలే కాకుండా పరిస్థితులు అనుకూలిస్తే కేంద్ర రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించాలని భావిస్తున్న టిఆర్ఎస్ అందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్దం చేసుకుంటోంది. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ 11లోక్‌సభస్థానాలలో విజయం సాధించగా, ఆ తర్వాత నల్లగొండ ఎంపి గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్కాజగిరి ఎంపి మల్లారెడ్డి లు టిఆర్ఎస్ గూటికి చేరారు. దీంతో టిఆర్ఎస్ ఎంపీల సంఖ్య 14కు పెరిగింది. ఈ దఫా 16ఎంపీ స్థానాలపై గురిపెట్టిన టిఆర్ఎస్.. 8నుండి పది స్థానాల్లో మార్పులు,చేర్పులు చేయాలన్న ఆలోచనలు చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చే అవకాశం లేదని, పరిస్థితులు అనుకూలిస్తే ఢిల్లీలో చక్రం తిప్పే అవకాశాన్ని వదులుకోవొద్దని టిఆర్ఎస్ భావిస్తోంది. గతంలో 13మంది ఎంపీలున్న దేవెగౌడ ప్రధాని కాగా, ఇపుడు ఎవరు ప్రభుత్వం ఏర్పాటు చేసినా చక్రం తిప్పేందుకు బలమైన సంఖ్యాబలం సాధించు కోవాలన్న వ్యూహరచనలో పార్టీ ఉంది.

బరిలో హేమాహేమీలు..



టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులుగా బలమైన నేతలను బరిలోకి దింపితే, ఆ ప్రభావం ఆ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉత్సాహం తీసుకొచ్చేలా ఉండాలని టిఆర్ఎస్ భావిస్తోంది. 1996లో కెసిఆర్ సలహా మేరకు టిడిపి అధినేత చంద్రబాబు ఇదే వ్యూహంతో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకున్నారని, ఇపుడు అధినేత అదే వ్యూహాన్ని పరిశీలిస్తున్నారని టిఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, కడియం శ్రీహరి, ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాసరెడ్డిల పేర్లు ఈ క్రమంలో ప్రధానంగా వినిపిస్తుండగా, ప్రస్తుతం పనిచేస్తున్న పలువురు ఎంపీల స్థానాలను కూడా మార్చే అంశంపై సిఎం విలక్షణ వ్యూహాన్ని అవలంభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. మంత్రి తుమ్మల ఖమ్మం నుండి పోటీ చేస్తే ఆ జిల్లా అంతా ఫలితాలు ఏకపక్షంగా ఉంటాయని, కరీంనగర్ నుండి ఈటల, వరంగల్ నుండి కడియంను నిలబెడితే.. బాగుంటుందన్న సూచనలు సిఎంకు అందాయని, వీటిని ఏమేరకు పరిగణనలోకి తీసుకుంటారో ఇపుడే చెప్పలేమంటున్నారు. అయితే హేమాహేమీలను ఎంపీలుగా నిలిపే అంశంపై లోతైన పరిశీలన జరుగుతున్నదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఎంపీల జాబితాలో పలు సంచలనాలు ఖచ్చితంగా ఉంటాయని పార్టీవర్గాలు పేర్కొంటున్నాయి. పెద్దపల్లి ఎంపీ బాల్కసుమన్‌ను అసెంబ్లీ బరిలో నిలిపే అవకాశం ఉందని, ఆ స్థానంలో మాజీ ఎంపి.. ప్రభుత్వ సలహాదారు వివేక్‌ను బరిలో నిలిపే అవకాశం ఉందన్న చర్చ పార్టీలో చాలా కాలంగా జరుగుతోంది. మహబూబ్‌నగర్ నుండి శ్రీనివాసగౌడ్ పేరు తాజాగా వినిపిస్తుండగా.. భువనగిరి నుండి ఉమా మాధవరెడ్డి, ఆదిలాబాద్ నుండి రమేష్ రాథోడ్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డిని చేవెళ్ళ నుండి, చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డిని మల్కాజగిరి నుండి పోటీచేయించే అవకాశాలపై పార్టీలో చర్చ జరుగుతోంది. నిజామాబాద్ ఎంపీ కవిత నిజామాబాద్ నుండే పార్లమెంట్ బరిలో నిలుస్తారా.. అసెంబ్లీ బరిలోకి దిగుతారా అన్నదానిపైనా రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఎంపీలుగా పోటీచేయని నేతలందరికీ.. అసెంబ్లీ అభ్యర్థులుగా సర్దుబాటు చేసే అవకాశాలున్నాయని చెబుతున్నారు. కొందరు ఇష్టపూర్తిగా తమను ఈసారి అసెంబ్లీకి పంపాలని కోరుతుండగా.. మరికొందరు అంతా అధినేత ఇష్టం ఆయన పోటీచేయమన్నా ఓకే.. ప్రచారం చేయమన్నా ఓకే.. ఏ బాధ్యత అప్పగించినా.. ఏ ఆదేశాలిచ్చినా శిరసావహిస్తాం అని చెబుతున్నారు. సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని ఖచ్చితంగా కైవసం చేసుకోవాలన్న వ్యూహంలో టిఆర్ఎస్ ఉంది. ఇక్కడి నుండి నగరానికి చెందిన మాజీ మంత్రి లేదా ప్రస్తుత మంత్రుల్లో ఒకరిని నిలిపే అవకాశం ఉంది. తుమ్మలను ఎంపీగా నిలపాలన్న నిర్ణయానికొస్తే ప్రస్తుత ఎంపీని తుమ్మల ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ స్థానానికి పంపే అవకాశం ఉందని, అలా జరగకుంటే.. ప్రస్తుత స్థానాలే కొనసాగే అవకాశం ఉందని, మహబూబాబాద్ ఎంపీ స్థానం నుండి మాజీ మంత్రి రెడ్యానాయక్‌ను నిలిపే అవకాశం ఉందని, మల్కాజగిరి ఎంపిని అసెంబ్లీకి పంపే అవకాశం ఉందని పార్టీవర్గాల్లో చర్చోపచర్చలు జరుగుతున్నాయి. సమీకరణాలను బట్టి.. అప్పటి రాజకీయ పరిణామాల ఆధారంగా అభ్యర్థుల విషయంలో సిఎం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే ఎంపీ అభ్యర్థులను తేలికగా తీసుకోవద్దని, హేమాహేమీల్లాంటి నేతలు అభ్యర్థులుగా నిలపాలన్న నిర్ణయానికైతే అధినేత వచ్చారని సన్నిహితవర్గాలు తెలిపాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ.. అభ్యర్థులు, బలాబలాలు, ప్రభావిత అంశాలపై టిఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

గురువారం 22 ఫిబ్రవరి 2018

ఒకే ట్రిబ్యునల్ సాధ్యమేనా?

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయ భావస్ఫూర్తిని పెంపొందించేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమే. సైన్యంలో ఒకే ర్యాంకు-ఒకే పెన్షన్ విధానాన్ని అమలు జేసినట్టే, దేశమంతటా ఒకే పన్ను విధానాన్ని (వస్తు, సేవా పన్నును) తీసుకుని వచ్చారు. దానిపై ఎన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయో చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు దేశంలో అన్నినదులకూ ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు చేసేందుకు కసరత్తును పూర్తి చేశారు. నదులన్నింటికీ ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు వల్ల వివాదాలు తేలికగా పరిష్కారం అవుతాయా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాలు స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి కొనసాగుతున్నాయి. 1956లో రాజ్యాంగంలోని 262అధికరణం కింద అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. మన దేశంలో అపార జలరాశి ఉన్నప్పటికీ, రాష్ట్రాల మధ్య వివాదాల కారణంగా గరిష్ఠ స్థాయిలో జలవనరులను వినియోగించుకోలేని దుస్థితి మొదటి నుంచి కొనసాగుతోంది. ఉత్తరాదిన గంగ, యమున, సట్లెజ్, రావి, బియాస్ నదీజలాల పంపిణీ రాష్ట్రాల మధ్య వివాదాల కారణంగా సక్రమంగా సాగడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇరవై ఏళ్ళ పాటు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్సే అధికారంలో ఉన్నప్పటికీ, ఈ వివాదాలను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయకపోవడం వల్లనే ఈ వివాదాలు మరింత ముదిరి గడ్డు సమస్యలుగా తయారయ్యాయి. యమునా నదిలో నీటివాటా కోసం హర్యానా, ఢిల్లీల మధ్య హోరాహోరీగా పోరు జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాగే, దక్షిణాదిన కర్నాటక, తమిళనాడుల మధ్య కావేరీజలాల వివాదం దశాబ్దాలుగా ఇరు రాష్ట్రాల్లో హింసను సృష్టిస్తోంది. కర్నాటక, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రులు నిజలింగప్ప, కామరాజ్ నాడర్‌లు ఇరువురూ కూడా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా వ్యవహరించిన వారే. కేంద్రంలో అధికారాన్ని చెలాయించినా, వారు ఏకాభిప్రాయానికి రాకపోవడంవల్లనే కావేరీ జలాల వివాదం అప్పట్లో పరిష్కారం కాలేదు. ఆ వివాదం దశాబ్దాలుగా మంటలు రేపుతోంది. మొదట్లో నదీ జలాల వివాదాల పరిష్కారానికి ఒకే ట్రిబ్యునల్ ఉండేది.తర్వాత ఆయా నదుల పరీవాహక ప్రాంతాల్లోని రాష్ట్రాల మధ్యవివాదాలు ఎన్నటికీ పరిష్కారం కాకపోవడంతో నదుల వారీగా ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేశారు. ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ని ఏర్పాటు చేయడం వల్ల గోదావరి జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు 1969 ఏప్రిల్‌లో ట్రిబ్యునల్ ఏర్పాటైంది. మహారాష్ట్ర, అవిభక్త ఆంధ్రప్రదేశ్, కర్నాటక మధ్యప్రదేశ్‌ల మధ్య వివాదాన్ని పరిష్కరించడం కోసం ఏర్పాటు చేశారు. ఇప్పుడు తెలంగాణ, చత్తీస్‌గఢ్‌లు కూడా చేరాయి. గోదావరి ట్రిబ్యునల్ 1980లో తొలి తీర్పు ఇచ్చింది. కృష్ణా జలాల వివాద పరిష్కారానికి తొలి ట్రిబ్యునల్ 1969 ఏప్రిల్‌లో ఏర్పాటైంది. కృష్ణా ట్రిబ్యునల్ 1976లో తీర్పు ఇచ్చింది. అదేమాదిరిగా నర్మద,రావి బియాస్, సట్లెజ్,యమునలకు కూడా వేర్వేరు ట్రిబ్యునల్స్ ని ఏర్పాటు చేశారు. వాటికి చైర్ పర్సన్‌గా రిటైర్డ్ హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించేవారు. వీరంతో అనుభవం ఉన్న వారైనప్పటికీ, రాష్ట్రాల మధ్య రాజకీయ పరమైనవైరుధ్యాల వల్ల వివాదాలు ఎప్పటికీ అపరిష్కృతంగానే మిగిలి పోతున్నాయి. ఉదాహరణకు కర్నాటక, తమిళనాడులలో కావేరీ జలాల వివాదం రాజకీయ పార్టీల మధ్య పెను సవాల్‌గా తయారైంది. అవి ప్రతిష్టకు పోవడం వల్ల కూడా వివాదాలు పరిష్కారం కావడం లేదు. తమిళనాడులో ద్రవిడ పార్టీల ప్రాభవం పెరిగిన తర్వాత నదీ జలాల పంపిణీ వివాదాన్ని ఓట్ల రాజకీయంగా మారింది. ఉభయ డిఎంకెలు ప్రజల భావోద్వేగాలను ఆసరాగా చేసుకుని రాజకీయంగా పై చేయి సాధించడం కోసం కావేరీ జలాల సమస్యను ప్రధాన ఆయుధంగా ఉపయోగించుకోవడం మొదలు పెట్టాయి. కృష్ణజలాల వివాదం మొదటి నుంచి ఉన్నప్పటికీ, మాజీ ప్రధాని దేవెగౌడ ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో పెరిగి పెద్దదయింది. ఆల్మట్టి ఎత్తు పెంచే విషయంలో ఆయన ఆంధ్రప్రదేశ్‌ని సంప్రదించకపోవడం వల్ల వివాదం ముదిరింది. అలాగే, నారాయణ్‌పూర్ డ్యాం విషయంలో కూడా దేవెగౌడ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం జరిగింది.మహారాష్ట్రతో గోదావరి జలాల వివాదం శ్రీరామ్ సాగర్‌పై మహారాష్ట్ర అభ్యంతరాలతో ప్రారంభమైంది. మహారాష్ట్రలో బాబ్లీ వద్ద నాందేడ్ జిల్లాలో తాగు నీటి అవసరాల కోసమని చెప్పి కట్టిన ఆనకట్టపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలు తెలిపింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు మహారాష్ట్రతో జరిపిన చర్చలు ఫలించడం వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం దశాబ్దాలుగా పరిష్కారం కాకపోవడానికి పొరుగు రాష్ట్రా ల నుంచి అభ్యంతరాలే కారణం. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పోలవరాన్ని నిర్మించేందుకు కేంద్రంహామీ పడింది.నదుల వారీగా ట్రిబ్యునల్స్ ఉండటం వల్ల వివాదాలు పరిష్కారం కాకపోగా మరింత ముదురుతున్నాయనడానికి 14ఏళ్ళుగా బ్రజేష్ ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకోలేకపోవడమే నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టుపట్టి పట్టిసీమను పూర్తి చేశారు. దీని వల్ల కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఆయకట్టు స్థిరీకరణ అయింది. ఈ ప్రాజెక్టులో తెలంగాణ నీటి వాటా కోరుతోంది. ట్రిబ్యునల్స్ ఉన్నా వాటి తీర్పులు రావడంలో ఆలస్యం కావడం ఒక ఎత్తు అయితే, అవి ఇచ్చిన తీర్పులు అమలు జరగకపోవడం మరో ఎత్తు. రాజకీయ పార్టీలు నదీ జలాల సమస్యను ప్రజల అవసరాలు, ప్రాంతాల సౌలభ్యాలను దృష్టిలో ఉంచుకుని కాక, అమీతుమీ తేల్చుకోవడానికి ఈ వివాదాలను ఉపయోగించుకుంటున్నాయి. వీటి వల్ల ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పదులు,వందల కోట్లనుంచి వేల కోట్ల వరకూ ఎగబాకుతోంది.అందుకు పోలవరమే నిదర్శనం. వాస్తవానికి వర్షాకాలంలో, వరదల సమయంలో నీరు పల్లమెరుగు అనే రీతిలో లక్షలాది క్యుసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న రాష్ట్రాలు ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రాజకీయాల చక్రభ్రమణంలో చిక్కుకుని విలవిలాడుతున్నాయి.నదీ జలాలు వృధా కారాదన్న ఉద్దేశ్యంతోనే నదుల అనుసంధానం అంశాన్ని మళ్ళీ తెరమీదికి తెచ్చారు. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రతిపాదనపై కొంత అధ్యయనం జరిగింది. మళ్ళీ కొత్త ప్రతిపాదనను ప్రస్తుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెరమీదికి తెచ్చారు.అయితే, దానికి ఆదిలోనే తెలుగు రాష్ట్రాల నుంచి అభ్యంతరాలు వ్యక్తంఅయ్యాయి. బహుశా నదుల వారీగా ట్రిబ్యునల్స్ ఉండటం వల్లనే అభ్యంతరాలువస్తున్నాయన్న ఉద్దేశ్యంతోనే ఒకే ట్రిబ్యునల్ ప్రతిపాదనను కేంద్ర మంత్రి మేఘ్వాల్ ప్రస్తావించి ఉండవచ్చు. ఏ ప్రతిపాదన అయినా, పరీవాహక రాష్ట్రాల ఆమోదంతో చేస్తే సక్రమంగా, సజావుగా అమలు జరుగుతుంది.

మంచి మాట

మనిషి చర్యలను కొంతవరకు మార్చవచ్చు కానీ, మనిషి స్వభావాన్ని మార్చడం సాధ్యం కాదు.

-అబ్రహాం లింకన్

జైట్లీయే అసలు జెర్క్!



- పెంటపాటి పుల్లారావు
రాజకీయ విశ్లేషకులు, న్యూఢిల్లీ
ppr193@gmail.com

వారం రోజులు అంటే రాజకీయాల్లో చాలా ఎక్కువ సమయం.. యాభై ఏళ్ళ క్రితం బ్రిటిష్ ప్రధాన మంత్రి హెరాల్డ్ విల్సన్ అన్న మాట ఇది. కాల పరీక్షకు ఈ వ్యాఖ్య నిలబడింది. ఇందుకు అనుగుణంగానే అనూహాతీతమైన పరిణామాలకూ ఒక సూత్రం ఉంది. మీరొక ఫలితాన్ని ఆశించి పనిచేస్తే.. అందుకు వ్యతిరేకమైన ఫలితం మీకు ఎదురుకావచ్చు. 2019 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గుజరాత్ ఎన్నికల ఫలితాల అనంతరం కొద్దిపాటి అనిశ్చితి రాజ్యమేలుతోంది. ఫలితంగా ప్రతి పరిణామాన్నీ ఆసక్తిగా గమనించాల్సి వస్తోంది. నిర్ణయాలకు ఫలితాలు ఊహాతీతంగా ఎలా ఉంటాయోననే అంశాన్ని అనూహాతీత పరిణామాల సూత్రాన్ని ఆపాదించుకోవచ్చు. రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఒకటి ఊహించి కార్యక్రమాలు చేపడతారు. ఫలితాలు మాత్రం అందుకు వ్యతిరేకంగా ఉండవచ్చు. 2018 జనవరి ఒకటో తేదీ నుంచి రాజకీయం చాలా వేగంగా మారిపోతోంది. బడ్జెట్ సమర్పించిన నాటి నుంచి ఉప ఎన్నికలు, గుక్కతిప్పుకోలేని రాజకీయ కార్యక్రమాలు, ఇలా ఊహలకు అందనంత వేగంగా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.

1) బడ్జెట్ సమావేశాలు: తాజా బడ్జెట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజాకర్షణీయంగా రూపొందిస్తారని ప్రతి ఒక్కరూ భావించారు. ఎన్నో రాయితీలు లభిస్తాయనీ, ముఖ్యమైన అంశాలను స్పృశిస్తారనీ, తప్పుడు విధానాలను సరిదిద్దుకుంటారనీ ఊహించారు. వీటిలో ఏ ఒక్కటీ కాలేదు. మెగా హెల్త్ పాలసీ ఒక్కటే అసాధారణమైన ప్రతిపాదనగా బడ్జెట్‌లో కనిపించింది. రైతులకు కనీస మద్దతు ధర అంశంలో కొన్ని రాయితీలను కల్పించింది. రైతులకు సంబంధించి పొలాల్లో సంక్షోభాన్ని పరిష్కరించే చర్యలు చేపట్టలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించారు. ఆ సమస్యలను గురించి చర్చించడానికి ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకూ నిపుణుల సమావేశాన్ని నిర్వహించారు. పునరాలోచించి, రైతులకు ఏం చేయగలమో మేథోమథనం చేయాలన్నారు. రైతుల అంశంలో బడ్జెట్ విఫలమైందని సంకేతమిచ్చారు. రాజకీయంగా అరుణ్‌జైట్లీ బడ్జెట్ ఎంత సంక్షోభాన్ని సృష్టించిందీ తెలుసుకోవడానికి ఇదొక సంకేతం మాత్రమే.

2) పార్లమెంటులో మోడీ: పార్లమెంటులో ప్రతిపక్షం ప్రధాని మోడీని ఎగతాళి చేసి, ఆయన ప్రతిష్టను తగ్గించాలని తీవ్రంగా ప్రయత్నించింది. ఎంపీలు ప్రధాన మంత్రిని దూషిస్తుంటే.. ఆ సన్నివేశాలను దేశమంతా చూస్తుంది. సహజంగానే అది ప్రధాని ప్రతిష్టను మసకబారుస్తుంది. ప్రసంగించడానికి నరేంద్ర మోడీ లేచి నిలబడినప్పుడు ఆయన్ను పదేపదే అడ్డుకున్నారు విపక్ష సభ్యులు. వారిపై ఆధిపత్యం సాధించడానికి మోడీ ప్రసంగించిన తీరు, కనబరిచిన ఆత్మ విశ్వాసం ఆయన ప్రతిష్టను పెంచాయి. ఆయన ప్రసంగించిన తీరు, ఆ మాటల్లో ప్రదర్శితమైన ఆత్మ విశ్వాసం 2019 ఎన్నికల్లో తమదే గెలుపన్న సంకేతాన్ని పంపింది. ఓ మహిళా ఎంపీ నవ్వు విని ప్రధాని గద్దిస్తూ ప్రతిస్పందించిన తీరు యావద్దేశాన్నీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆ సమయంలో ఆయన ఆ ఎంపీ ఎంతసేపు నవ్వితే అంతసేపు నవ్వేలా ఆమెను అనుమతించడంటూ రాజ్య సభ చైర్మన్‌ను మోడీ కోరారు. ఆ నవ్వు తనకు రామాయణం సీరియల్‌ను జ్ఞప్తికి తెస్తోందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాజస్థాన్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమి పాలైనప్పటికీ పార్లమెంటులో మోడీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించుకున్నారు.

3) రిపబ్లిక్ డే ఉత్సవాలకు సాధారణంగా ఒక అతిథినే ఆహ్వానిస్తారు. ఈసారి మాత్రం అసాధారణంగా తొమ్మిది మంది ఆసియాన్ దేశాల అధినేతలను పిలిచారు. ఆ ఉత్సవం ఆసాంతం అత్యద్భుతంగా సాగింది. ఈ చర్య చైనాకు ఓ స్పష్టమైన సందేశాన్ని పంపింది. ఈ దేశాలన్నీ చైనాతో ఏదో ఒక రకంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నవే. ఈ దేశాలను గణతంత్ర దినోత్సవానికి ఆహ్వానించడం దేశానికి పెద్ద ఆశ్చర్యకరమైన పరిణామం.

4) బ్యాంకు కుంభకోణాలు, బడ్జెట్, ఆర్థిక మంత్రిత్వ శాఖ: భారత దేశానికి ఓ గొప్ప ఆర్థికవేత్త లేదా రాజకీయ పరిజ్ఞానమున్న నిపుణుడు దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖకు నేతృత్వం వహించాల్సిన అవసరముందని గడిచిన రెండు నెలల అనుభవం తెలియజేస్తోంది. గడిచిన కాలంలో ఈ శాఖకు ఎవరైనా సరిపోయేవారు. రక్షణ శాఖను అత్యంత కీలకంగా భావించేవారు. ప్రస్తుత తరుణంలో బ్యాంకులో నిల్వ, ఆర్థిక ప్రగతి అనే





రెండు అంశాలు మీకెన్ని ర్యాకెట్లున్నాయన్న దానికంటే ముఖ్యంగా మారాయి. డబ్బుంటే ఏ ఆయుధాన్నైనా కొనవచ్చు. ఎటువంటి భారీ సైన్యాన్నయినా సమకూర్చుకోవచ్చు. సౌదీ అరేబియాలో వేలాదిమందున్న పాకిస్తానీ, బంగ్లాదేశీ బృందాలు రక్షణకు ఉపయోగపడుతున్నాయి.

అవి ఆ దేశ రాజు, ప్రభుత్వానికి రక్షణగా నిలుస్తున్నాయి. బ్యాంకుల్లో కుంభకో ణాలూ, అధ్వాన్నంగా ఉన్న బడ్జెట్లూ, కొనసాగు తున్న రైతులసంక్షోభం, జిఎస్టీవైఫల్యాలు అరుణ్ జైట్లీ ఆ శాఖకు తగడనే అంటున్నాయి. జైట్లీ గొప్ప పార్లమెంటేరియనే కాక మంచి రాజకీయవేత్త కూడా. ఢిల్లీ రాజకీయాలలో ఎవరినైనా తోసి రాజనగలరు. భారత ఆర్థిక వ్యవస్థకు ఎదురవుతున్న సవాళ్ళను ఆయన సమర్థంగా ఎదుర్కొనలేకపోతున్నారు. నరేంద్ర మోడీకి ఇదే పెద్ద బలహీనతగా పరిణ మించింది. ఈ అంశంలో జైట్లీ ప్రతిష్ట అత్యంత దారుణంగా పడిపోయింది.

5) ఆంధ్ర ప్రదేశ్‌లో చిక్కుముడి:

బడ్జెట్ అయిన వెంటనే బీజేపీ ప్రభుత్వం నుంచి తప్పుకోవాలనే ఒత్తిళ్ళు చంద్రబాబుపై పెరుగుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ అంశంలో తన అసంతృప్తిని బహిరంగంగానే ప్రకటించారు. తమ పార్టీ ఒక తీవ్రమైన అడుగు లేదా నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరిక కూడా చేశారు. బీజేపీతో అనుబంధాన్ని తెంచుకుంటామని చెప్పడమే ఆ హెచ్చరిక సారాంశం. బాబు స్వరం మారిన తరువాత టీడీపీ ఎంపీలు పార్లమెంటులో గళమెత్తడమే కాక, నిరసనలు కూడా తెలియజేయడం ప్రారంభించారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రకటనలూ ఇస్తున్నారు. ఇది బీజేపీ ఆశ్చర్యం కలిగించిన అంశం. చంద్రబాబుకు తాము తప్ప ప్రత్యామ్నాయం లేదని బీజేపీ భావిస్తూ వచ్చింది. ఢిల్లీలో తననెవరూ పట్టించుకోకపోవడంతో తన ప్రాధాన్యత తగ్గిందని చంద్రబాబు గ్రహించారు. భారీ నిధులు తెచ్చుకుంటే తప్ప ఆయన ప్రస్తుత పరిస్థితుల్లో 2019 ఎన్నికలకు ప్రజల ముందుకు వెళ్ళలేరు. అందుకనే ఆయన మార్చి 5న హెచ్చరిక జారీ చేశారు. మోడీ ప్రభుత్వం నుంచి తనకు పనులు కావాలనీ, లేకుంటే తీవ్రమైన నిర్ణయం తీసుకుంటాననీ తేల్చిచెప్పారు. భారతీయ జనతా పార్టీతో అనుబంధాన్ని తెంచేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించుకున్నట్లే. ఏదో అద్భుతం చోటుచేసుకుంటే తప్ప, బాబు ఆ నిర్ణయం నుంచి వెనక్కి రారు.

6) బీజేపీకి ఏపీ నుంచి రాజకీయ సవాళ్ళు: తన పార్టీ ఎంపీలు సైతం ఏప్రిల్ 5న రాజీనామాలు చేస్తారని ప్రకటించి, వైయస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి వాతావరణాన్ని మరింత వేడెక్కించారు. ఆంధ్రప్రదేశ్‌కు రాయితీలు కల్పించాల్సిందేననీ, ప్రత్యేక హోదాను ప్రకటించాల్సిందేననీ ఆయన డిమాండ్ చేస్తున్నారు. జగన్‌మోహన్ రెడ్డి విసిరిన ఈ సవాలు తెలుగుదేశం పార్టీకి సూటిగా తగిలింది. ఆ పార్టీ ఎంపీలు కూడా రాజీనామాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. టీడీపీ మార్చి 5వ తేదీన గడువుగా విధించడంతో వైయస్ఆర్ కాంగ్రెస్ మరో అడుగు ముందుకేసింది. మోడీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతానని వెల్లడించింది. టీడీపీకి ఈ అంశంలో ప్రతిపక్ష వైయస్ఆర్ కాంగ్రెస్‌తో కలవక తప్పని స్థితి కలిగింది. స్థూలంగా చూస్తే, బీజేపీ ప్రభుత్వానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమే ప్రధాన సమస్యగా నిలిచింది.

పరిణామాలెలా ఉంటాయి:

ఎ) నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే జోన్ ఇస్తున్నట్లు ప్రకటించడం, మరిన్ని నిధులు కేటాయించడం చేస్తే, టీడీపీని సందిగ్ధంలో పడేస్తుంది. ఇవి సరిపోతాయా లేదా అనేదే ఆ సందిగ్ధత. రాజకీయ పార్టీలన్నీ ప్రతిష్టగా భావిస్తున్న రైల్వే జోన్‌ను బీజేపీ ప్రభుత్వం మంజూరు చేస్తే ఆ పార్టీకి ఎంతో ఊరట కలిగినట్లే. ఇదే కనక వాస్తవ రూపం దాలిస్తే బీజేపీకి వ్యతిరేకంగా చేసిన హెచ్చరికలు నిష్ఫలంగా మారిపోతాయి.

బి) బీజేపీ తదుపరి సవాలు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు. కీలక నిర్ణయం తీసుకోవడానికి ఆ ఎన్నికల ఫలితాలు వచ్చే వరకూ తెలుగుదేశం పార్టీ వేచి ఉంటుంది. బీజేపీకి ఈ ఎన్నికలు కీలకమైనవి. 2013 ఎన్నికల్లో 224 స్థానాలకు బీజేపీ 40 మాత్రమే గెలుచుకోగలిగింది. ఈసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకున్నా అంతకంటే ఎక్కువ స్థానాలలో తప్పనిసరిగా గెలుపొందాలి. కర్ణాటకలో బీజేపీ ఈసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందా లేదా అనేది తెల్చుకోవడానికే టీడీపీ వేచి చూస్తోంది. బీజేపీ ఓడితే, పొత్తును టీడీపీ విడిచిపెడుతుంది.. గెలిస్తే కొనసాగుతుంది.

2014లో ఆంధ్ర ప్రదేశ్ అంశమే ఎన్నికల్లో ప్రధాన అంశమైంది. 2019లో సైతం అదే కాబోతోంది. ఆంధ్రప్రదేశ్ చిన్న రాష్ట్రమైనా పెద్ద అంశంగానే తెరపై ఉంటుంది. బీజేపీ తెలివిగా వ్యవహరించి, పావులు కదపకపోతే ఇబ్బందికరంగానే పరిణమిస్తుంది.

క్రాప్ కాలనీలే మేలు!

రైతు కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుని ఆర్థికంగా స్థిరపడేలా చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్న ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి క్రాప్ కాలనీల ఏర్పాటే ప్రత్యామ్నాయ మార్గమని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. ప్రతి జిల్లాలో కొన్ని గ్రామాలను ఎంపికచేసి ఈ ఏడాది ఖరీఫ్ నుంచే ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ అంశంపై గత కొంత కాలంగా దృష్టి కేంద్రీకరించిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు కూడా జారీ చేశారు. దీంతో వ్యవసాయశాఖ యంత్రాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇజ్రాయిల్‌లో విజయవంతంగా అమలవుతున్న ఈ విధానం మన దేశంలో తొలిసారిగా తెలంగాణాలోనే ప్రవేశపెట్టనున్నారు. అందుకోసం ప్రస్తుతానికి ప్రతి మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేయాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ఈ పథకం వ్యూహాత్మక కార్యక్రమం ఫలిస్తే వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవగాహన రాహిత్యంతో ఊరుఊరంతా రైతులు మూకుమ్మడిగా ఒకే పంట సాగు చేయడం ద్వారా తలెత్తుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఖరీఫ్‌లో రైతులు లాభదాయకమైన పంటలను మాత్రమే సాగుచేసి కష్టాల నుంచి గట్టెక్కేలా చేయాలని సీఎం అధికార యంత్రాంగానికి నిర్దేశించారు.

పంటల ఎంపికలో ఇష్టారాజ్యపు నిర్ణయాలకు స్వస్తి చెప్పి, సాగు నేలలస్థితిగతులను బట్టి వ్యవసాయశాస్త్రవేత్తలు అధిక దిగుబడులనిచ్చే కొత్త వంగడాలను పరిచయం చేస్తారు. క్రాప్ కాలనీల ఏర్పాటులో కొత్తగా ఏర్పాటు చేయబడిన గ్రామ రైతు సమన్వయ సమితుల్లోని సభ్యులే అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తారు. అలాగే ఇజ్రాయిల్‌లో అవలంభిస్తున్న అధునాతన సాగు విధానాలపై అధ్యయనం చేసి ఇక్కడి రైతులకు పరిచయం చేసేందుకు చర్యలు ప్రారంభించారు. అందుకోసం 1000 మంది వ్యవసాయాధికారులను దశల వారీగా ఆ దేశానికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ తర్వాత ప్రతి గ్రామం నుంచి ఎంపిక చేసిన కొంతమంది రైతులతో పాటు సమన్వయ సమితి సభ్యులను కూడా ఇజ్రాయిల్‌కు పంపించి కొత్తకొత్త సాగు విధానాలపై అవగాహన కల్పిస్తారు. అందుబాటులో ఉన్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ వ్యవసాయ రంగాన్ని సస్యశ్యామలం చేయాలన్న దిశగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. చిన్న, సన్నకారు రైతులకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తూ చేయూతనిచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా సాధ్యమైనంత మేరకు ఎక్కువగా చిన్న కమతాలను నెలకొల్పాలని, వాటికి ప్రత్యేక సబ్సిడీలు, రాయితీలు అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు.



ఆ దిశగా కార్యాచరణ ప్రణాళికను వ్యవసాయ శాఖ యంత్రాంగం సిద్ధం చేస్తోంది. ఈ ఏడాది ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన గ్రామాల్లో కార్యక్రమాన్ని విజయవంతం చేసి వచ్చే ఏడాది ఖరీఫ్ నాటికి అన్ని జిల్లాల్లోనూ పంట కాలనీలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో వ్యవసాయాన్నే నమ్ముకున్న పేద రైతులకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా క్షేత్రస్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయి. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన రైతుల భూములను మాత్రమే చిన్న కమతాలుగా మార్చి పంటల ఎంపికలో మెళకువలు పాటించనున్నారు. ముందుగా రైతుల ఆసక్తి మేరకే ఈ విధానాన్ని అమలుచేసి, తర్వాత ఆధునిక సాగు వ్యవస్థపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రభుత్వ పరంగా అందించే సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, ఇతర రాయితీల్లో చిన్న కమతాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న రైతు సమగ్ర సర్వేలో చిన్న కమతాలపై ఆసక్తి గల వారి సమాచారాన్ని కూడా సేకరిస్తున్నారు.

గత కొంత కాలంగా ఇజ్రాయిల్‌లో అవలంభిస్తున్న సాంకేతిక పద్ధతులు, సాగు విధానాలపై అధ్యయనం చేసిన వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికా రులు ఒక నివేదికను రూపొందించారు. తెలంగాణాలోనూ ఆ విధానాలు అవలంభిస్తే సాధ్యమయ్యే సత్ఫలితాలను దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. విపత్తులు, కరువు కారణంగా తగ్గుతున్న పంటల విస్తీర్ణాన్ని పెంచాలన్న లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఒకే ప్రాంతంలో ఒకే రకమైన పంటను ఎక్కువ మంది రైతులు సాగుచేస్తే మద్దతు ధరల సంక్షోభం తలెత్తుతున్నందున వేర్వేరు పంటల సాగుద్వారా చేకూరే లబ్ధిపై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయనున్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, వ్యవసాయ విశ్వ విద్యాలయాల సంయుక్త భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నారు. ఆయా విభాగాల్లో నిష్ణాతులైన, అనుభవమున్న శాస్త్రవేత్తలను పంట క్షేత్రాల వద్దకే తీసుకువెళ్ళి అధునాతన సాగు విధానాలపై రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా ఆశించిన ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నారు.

తగ్గిపోతున్న కొన్ని పంటల సాగు విస్తీర్ణాన్ని ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాంతాల వారీగా వేర్వేరు విధానాలను రూపొందించుకుంటున్నారు. గ్రామస్థాయిలో రైతుల అవసరాలను గుర్తించి, స్థానికంగా పంటల సాగుకు గల అవకాశాలను తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటారు. రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగి ఉన్న వారే అధికంగా ఉన్నందున వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు క్రాప్ కాలనీలు దోహదపడతాయి. వాతావరణ మార్పుల నేపథ్యంలో వ్యవసాయ రంగం ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతున్నందున అధికార యంత్రాంగం మరింత నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరముందని ప్రభుత్వం గుర్తించింది. వచ్చే ఏడాది నుంచి క్షేత్రస్థాయి అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సమన్వయంతో, సమిష్టిగా కృషి చేస్తారు. తెలంగాణ వ్యాప్తంగా సాగు విస్తీర్ణంలో 75 శాతం మేర వరి, పత్తి, మొక్క జొన్న పంటలే ఆక్రమించిన అపరాలు, నూనెగింజలు, చిరు ధాన్యాల పంటల విస్తీర్ణం భారీగా తగ్గిపోతోంది. ఈ పరిస్థితుల్లో రైతులను ప్రోత్సహించేందుకు, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో నాణ్యతను పెంచి రైతులకు పంటలు గిట్టుబాటయ్యేలా చర్యలు తీసుకునేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.

వచ్చే ఏడాదికి 50 శాతం రైతులు బీమా పరిధిలోకి

ప్రస్తుతం 56 లక్షల రైతు కుటుంబాల్లో 20 శాతా నికి మించి పంటల బీమా పథకంపై ఆసక్తి చూపడం లేదని తెలంగాణ వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారధి తెలిపారు. 2019 నాటికి రాష్ట్రంలో 50 శాతానికి మించిన రైతులను బీమా పథకంలో చేర్పించాలన్న లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశవ్యాప్తంగా 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్నారని తెలిపారు.

- రాజేష్ జైన్

రెండో రాజధానిగా హైదరాబాద్

భారతదేశంలోని 29వ రాష్ట్రమైన తెలంగాణా రాజధాని హైదరాబాద్‌ను భారతదేశ 2వ రాజధానిగా కేంద్రం గుర్తించి, జూన్‌లో జరిగే వర్షకుల సమావేశాలు, డిసెంబర్‌లో జరిగే సమావేశాలను పార్లమెంట్ సభ్యులతో నిర్వహించాలి. భారత దేశంలోని 29 రాష్ట్రాల ప్రజలు హైదరాబాద్‌లో ఏ బాదరబందీ లేకుండా జీవిస్తుండడం, హైదరాబాద్‌లో దొరికే బిర్యాని ఘుమఘుమలు భారతదేశంలోని ఏ రాష్ట్రంలో దీని రుచి (ప్యారడైజ్) ముందు బలాదూర్. హైదరాబాద్‌లో ఫేమస్ చార్మినార్, ట్యాంక్‌బండ్, న్యూజెర్సీ (అమెరికా) రాష్ట్రంలాగా హైదరాబాద్ సిఎం గారి పరిపాలనలో మెరిసి స్వర్ణమైంది. హైదరాబాద్ మినీ ఇండియాగా దేశంలోనే పేరుగాంచింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ బొల్లారంలో రాష్ట్రపతి నిలయం, రవీంద్ర భారతి, ఆర్థిక పరంగా రిజర్వ్ బ్యాంక్ సైఫాబాద్‌లో ఉంది. మొగలుల కాలం నాటి చారిత్రక కట్టడాలతో హైదరాబాద్ బాగుంటుంది, రాష్ట్ర విభజనపై కేంద్రం ఏర్పాట్లు చేసిన శ్రీకృష్ణ కమిషన్ సూచించిన ప్రతిపాదనల్లో రెండో రాజధానిగా హైదరాబాద్ పేరు రావడంపై దేశ ప్రధాని మోడీ గారు గత నవంబర్‌లో జరిగిన డబ్ల్యుటిఓ సదస్సులను కేంద్రం హైదరాబాద్‌లో నిర్వహించడం ద్వారా హైదరాబాద్ ప్రపంచ దేశాలకు పేరుగాంచింది. హైదరాబాద్‌లో తెలుగువారు 46 లక్షల మంది ఉంటే 72 లక్షల మంది ప్రజలు 29 రాష్ట్రాలవారు, ఇందులో విదేశీయులు ఉన్నారు. హైదరాబాద్ భారతదేశ 2వ రాజధానిగా చేస్తే ఎంపిలకు పార్లమెంటు సమావేశాలలో చలితో, వర్షాలతో వాతావరణం ఏ ఇబ్బంది లేకుండా ఉంటుంది. రాష్ట్రపతి గారు హైదరాబాద్‌ను 2వ రాజధానిగా గుర్తించాలని దేశ ప్రధాని మోడీగార్ని కోరుతున్నాను.

-కోలిపాక శ్రీను,
బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లా

ఇబ్బంది పెట్టవద్దు

ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. విద్యార్థులంతా బహుశ్రద్ధగా, పట్టుదలగా పాఠ్యాంశాలను పునర్విమర్శ చేసుకొనే సమయం, ఉదయం 4 గంటల నుండి రాత్రి వరకు ప్రణాళికలు వేసుకొని, తదనుగుణంగా పరీక్షకు చదువుకునే సమయం. ఈ సమయంలో విద్యుత్ కోతలు వద్దు. పరీక్షలు ముగిసేదాకా ప్రతిపల్లె, పట్టణం అంతటా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేటట్లు చూడాలి. అలాగే తల్లిదండ్రులు పెద్దల బాధ్యత ఎంతోఉంది. విద్యార్థుల స్థాయిని మించి మరీ ఎక్కువ మార్కులు లేదా గ్రేడులు లక్ష్యాలుగా పెట్టి, రాకపోతే దండన ఉంటుందని హెచ్చరించి, అనవసరమైన ఒత్తిడి తేవద్దు. మంచి ప్రోత్సాహంతో చదివించాలి. పెద్దలు తాము రోజూ వీక్షించే టివి కార్యక్రమాలను త్యాగం చేసి, టివిల నోళ్ళు మూయించాలి. అనవసరమైన పనులు చెప్పవద్దు. వారి ఆహార విషయంలోనూ శ్రద్ధవహించాలి. శీతల పానీయాలు, జంక్‌ఫుడ్స్, అనారోగ్య కారకాలైన ఆహారానికి దూరంగా ఉంచాలి. ఆరోగ్యకరమైనవే తినిపించాలి. నిపుణుల సలహాలు, సూచనలతో తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు, గ్రేడులు తెచ్చుకునేలా చూడాలి.

-సరికొండ శ్రీనివాసరాజు
వనస్థలిపురం

చదువుల ఖజానా

నేడు మౌలానా ఆజాద్ వర్ధంతి

ఏదైనా నేర్చుకోవాలన్న తపన మనిషిలో ఉంటే, ఆర్థిక పరిస్థితులు, సామాజిక స్థితిగతులు అడ్డురావనటానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నిలువెత్తు నిదర్శనం.కృషిఉంటే మనుషులు రుషులవుతారన్న నానుడి ఆయన విషయంలో అక్షరసత్యంఅయింది. బాల్యంలో పుస్తకాలు చదవాలనే పట్టుదలే ఆయన్ని విద్యాశాఖ మంత్రిని చేసిందని పలువురు అభిప్రాయపడుతుంటారు. అది కూడా దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా నియమితులు కావటం విశేషం. బాల్యంలో ఆయన బడికెళ్ళలేదు. తండ్రి వద్దనే విద్యనభ్యసించారు. పాఠశాల వైపు వెళ్ళని ఆ బాలుడు, ఖిలాఫత్ ఉద్యమంలో పాల్గొన్నారు. సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్న అతడు, కాలక్రమంలో గొప్ప స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపు పొందాడు. పరభాషలపై వ్యామోహంతో పర్షియన్, అరబిక్, ఉర్దూ భాషలు పుస్తకాలు కొనేవారు. వాటిని క్షుణ్ణంగా చదివేవారు. గణిత శాస్త్రం, యునానీ వైద్య శాస్త్రంతోపాటు, మతపరమైన గ్రంథాలు కూడా చదివి అవగాహన పెంచుకొన్నారు. పదిహేడవ ఏటనే లాల్ హిలాల్ (చంద్రవంక) అనే ఉర్దూ పత్రికను కూడా ప్రారంభించారు. ఆ పత్రిక ద్వారా స్వాతంత్ర్య భావాలను ప్రేరేపించటానికి, ప్రచారం చేయటానికి ప్రయత్నించారు. ప్రజలకు నచ్చే విధంగా, ప్రజలు మెచ్చే విధంగా లాల్ హిలాల్‌ను తీర్చిదిద్దారు. 1915లో ఆల్ బలఘ్ మరో కొత్త వారపత్రికను ప్రారంభించారు. ఆ పత్రిక కూడా ప్రభుత్వ నిషేధానికి బలైంది. అంతేకాదు, భారత రక్షణ చట్టం కింద ఆయన్ని అరెస్టు చేశారు. తొలిరోజుల్లో ముస్లింలీగ్‌కి కూడా ఆయన దూరంగానే ఉన్నారు. మహమ్మదీయులకు వ్యతిరేకులైన బెంగాలు తీవ్రవాదులతో కలిసి ఆయన పనిచేశారు కూడా. ఆల్ బలఘ్ మాత, అహమ్మద్ అరెస్టు విషయాలు మహాత్మాగాంధీ చెవిన పడ్డాయి. గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి రాకముందే అహమ్మద్ అరెస్టు జరిగింది. దేశంలోని రాజకీయ పరిస్థితులను గాంధీజీ ఆకళింపు చేసుకొంటున్న దశలో అహమ్మద్ విషయం గాంధీజీకి చేరింది. అహమ్మద్ విధి విధానాలు గాంధీజీకి నచ్చాయి. జైలుకెళ్ళి అహమ్మద్‌ను కలవటానికి కూడా సిద్ధమయ్యారు.. గాంధీ ఆయన్ని కలవటానికి గాంధీ ప్రయత్నాలు ఫలించలేదు. ఆతర్వాత గాంధీజీ మాటల పట్ల విశ్వాసం పెంచుకొన్న అహమ్మద్ క్రమక్రమంగా కాంగ్రెస్‌కి దగ్గరయ్యారు. భారత జాతీయ ఉద్యమ చరిత్రలో ప్రముఖ పాత్ర వహించారు. 1942లో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.

-దాసరి ఆళ్వారస్వామి
9393818199

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ
(భారత ప్రభుత్వము)

బహిరంగ ప్రకటన

(జాతీయ రహదారుల చట్టము 1956లోని సెక్షన్ 3-జి (3) క్రింద నోటీసు, ఎన్‌హెచ్- 161 పై సంగారెడ్డి- నాందేడ్ - అఖోల సెక్షన్ లోని కి.మీ. 0.000 నుండి 39.980 వరకు నాలుగు లేన్ల రహదారి విస్తరణ కొరకు)

నెం. బి3/ఎన్.హెచ్-161/1032/2017 **తేది : 21.02.2018**

సంగారెడ్డి జిల్లా - సంగారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలో 161 నెంబరు జాతీయ రహదారి కి.మీ. 0.000 నుండి కి.మీ. 39.980 వరకు విస్తరణ చేయు నిమిత్తం భారత ప్రభుత్వ అధికార పత్రంలో అసాధారణ భాగం-II, విభాగం 3, ఉప విభాగం (ii) ఫిబ్రవరి 09, 2018 తేదీలో ప్రచురించబడిన నోటిఫికేషన్, ఎస్.ఓ 565(ఇ)లో పేర్కొనబడిన ప్రకారం జాతీయ రహదారుల చట్టం, 1956లోని సెక్షన్ 3 డి(2) క్రింద దిగువ షెడ్యూల్‌లో సూచించిన నిర్మాణములు, చెట్లు వగైరాలతో కూడిన భూములు ఎటువంటి వివాదములు లేకుండా భారత ప్రభుత్వానికి సంక్రమించినవి. ఈ భూములందు గల నిర్మాణములపై ఆసక్తి గల వ్యక్తులు స్వయంగా లేదా మధ్యవర్తి ద్వారా, న్యాయ సలహాదారుల ద్వారా వారి భూములలో గల నిర్మాణములకు సంబంధించిన అసలు పత్రములు మరియు వాటి నకలు ప్రతులను తీసుకుని సంబంధిత అధీకృత అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, సంగారెడ్డి వారి సమక్షంలో, దిగువ పట్టికలో పేర్కొన్న కార్యాలయంలో సూచించిన తేదీలో హాజరయి వారికి గల భూములు మరియు నిర్మాణముల పట్ల వారికి గల హక్కును ధృవపరచుకోనవలసిందిగా, తెలియజేయవలసిందిగా కోరడమైనది.

క్ర. సంఖ్య	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ స్థలం	తేదీ మరియు సమయం
1	సంగారెడ్డి	సంగారెడ్డి	1. ఫసల్ వాడి	రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం సంగారెడ్డి	03-03-2018
2		పుల్కల్	1. శివంపేట్ 2. చక్రియాల్ 3. తడ్డనపల్లి 4.సుల్తాన్‌పూర్ 5.సరాఫ్ పల్లి 6. చౌటకూర్		
3		అందోల్	1. అల్మాయిపేట్ 2.సంగుపేట్ 3. ఆందోల్ 4. డాకూర్ 5. ఎర్రారం 6. రాంసాన్‌పల్లి		

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలో, సంగారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి నెం.161 యొక్క కి.మీ. 0.000 నుండి కి.మీ.39.980 **(సంగారెడ్డి - నాందేడ్ - అకోలా సెక్షన్)** వరకు గల భూ భాగంలో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా, సేకరించవలసిన భూముల వివరణ.

సర్వే నెం.	భూమి యొక్క రకము	భూమి యొక్క స్వభావం	విస్తీర్ణం చ.మీ.	భూమి యజమానులు / ఆసక్తిగల వ్యక్తుల పేర్లు /అనుబంధ కట్టడాలు
5	6	7	8	9
తాలూకా / మండలం : 1. సంగారెడ్డి				**గ్రామం : (1) ఫసల్‌వాడి**
572	ప్రైవేట్	మెట్ట	763	1. పుర్ర అమృత భర్త శ్రీనివాస్ 2. పుర్ర అంత తండ్రి పెంటయ్య నిర్మాణాలు: బోరు-2
531	ప్రైవేట్	మెట్ట	809	1. కె. నర్సింములు తండ్రి బాలయ్య 2. కె. రవి రాజు తండ్రి నర్సింలు
532	ప్రభుత్వ	శికం	41	1. శికం
250	ప్రైవేట్	మాగాణి	2808	1. టి.నీరజ భర్త లక్ష్మీకాంత్ రెడ్డి 2. జల్లరి ఎత్తయ్య తండ్రి చంద్రయ్య
256	ప్రైవేట్	మాగాణి	297	1. షేక్ జావీద్ తండ్రి అహ్మద్
262	ప్రైవేట్	మాగాణి	1785	1. బగరి సాయమ్మ భర్త సాయిలు 2. ఎస్. రాజేందర్ కౌర్ తండ్రి మహిపాల్ సింగ్ 3. బెగరి రాంచందర్ తండ్రి రామయ్య 4. బెగరి మురళీ తండ్రి రామయ్య 5. బెగరి నర్సింలు తండ్రి రామయ్య 6. బెగరి రాములు తండ్రి నర్సింలు 7. బెగరి మల్లయ్య లింగయ్య 8. బెగరి దానయ్య తండ్రి లక్ష్మయ్య 9. బెగరి పార్వతమ్మ భర్త శివయ్య
267	ప్రైవేట్	మాగాణి	42	1. చాకలి లచ్చయ్య తండ్రి బాలయ్య
269	ప్రైవేట్	మాగాణి	506	1. రాజేందర్ తండ్రి మహిపాల్‌సింగ్
279	ప్రైవేట్	మాగాణి	911	1. గొడుగు ఇసారి పాండు తండ్రి రామయ్య
280	ప్రైవేట్	మాగాణి	1720	1. ఆచారి సుభాష్ చౌదరి తండ్రి కొమురయ్య 2. ఎ. శంకరయ్య తండ్రి కొమురయ్య 3. గొడుగు పాండు తండ్రి రామయ్య
281	ప్రైవేట్	మాగాణి	405	1. టి. నీరజ భర్త లక్ష్మీకాంత్ రెడ్డి
282	ప్రైవేట్	మాగాణి	2316	1. దిగ్వాల్ పాండు తండ్రి చెన్నయ్య 2. దిగ్వాల్ స్వాతి భర్త పాండు 3. చింతల అంజయ్య
283	ప్రైవేట్	మాగాణి	2942	1. గుడ్ల సత్యమ్మ భర్త రాములు 2. గౌసియా బేగం భర్త మహతాబ్ సాబ్
359	ప్రైవేట్	మాగాణి	1679	1. గొడుగు అంజయ్య తండ్రి బాగయ్య 2. జి. ఇంద్రేశం 3. జి. పాండు తండ్రి సత్తయ్య
356	ప్రైవేట్	మాగాణి	202	1. బి. వెంక పెంటయ్య తండ్రి రామయ్య మరియు ఇతరులు
357	ప్రైవేట్	మాగాణి	688	1. కాశిపురం పరమయ్య తండ్రి రామయ్య 2. కె.నర్సింలు తండ్రి రామయ్య 3. కె. సత్తయ్య తండ్రి రామయ్య
302	ప్రైవేట్	మాగాణి	795	1. బి. అనురాధ రెడ్డి భర్త వీరా రెడ్డి
309	ప్రైవేట్	మాగాణి	152	1. అజ్మత్ అలీ తండ్రి అసం అలీ
324	ప్రైవేట్	మాగాణి	865	1. పట్లోళ్ళ లక్ష్మీ బాయ్ భర్త రాంరెడ్డి 2. ఎల్లగూడ మంగమ్మ భర్త మల్లయ్య
323	ప్రైవేట్	మాగాణి	751	1. ఎం. నయీముద్దీన్ తండ్రి షార్ఫోద్దీన్
322	ప్రైవేట్	మాగాణి	764	1. పట్లోళ్ళ రంజిత భర్త లక్ష్మీకాంత్ రెడ్డి 2. ఎస్. ప్రభాకర్ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి
308	ప్రైవేట్	మాగాణి	405	1. పి. శంకరమ్మ భర్త రాములు 2. పి. నర్సిములు మల్లయ్య
325	ప్రైవేట్	మాగాణి	809	1. రామేశ్వరం లక్ష్మమ్మ భర్త మల్లయ్య
326	ప్రైవేట్	మాగాణి	506	1. ఆర్. లక్ష్మమ్మ భర్త మల్లయ్య
328	ప్రైవేట్	మాగాణి	1518	1. ఆర్.లక్ష్మమ్మ భర్త మల్లయ్య
329	ప్రైవేట్	మాగాణి	1619	1. బిండ్ల బాలయ్య తండ్రి సాయన్న 2. పి. ప్రభాకర్ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి (కొనుగోలుదారు)
332	ప్రైవేట్	మాగాణి	202	1. బుచ్చి లింగం తండ్రి చంద్రయ్య 2. పి. ప్రభాకర్ రెడ్డి తండ్రి కిష్ట రెడ్డి
374	ప్రైవేట్	మాగాణి	51	1. గొల్ల బుచ్చమ్మ భర్త కొమురయ్య
43	ప్రైవేట్	మాగాణి	3466	1. పుజారి రామలక్ష్మి భర్త యాదగిరి
40	ప్రైవేట్	మాగాణి	2075	1. కొర్పోలె సావిత్రి భర్త మైసా గౌడ్ నిర్మాణములు: బోరు-1 & గిలుగు-1,
39	ప్రైవేట్	మాగాణి	51	1. కాశిపురం విట్టమ్మ భర్త సత్తయ్య
42	ప్రైవేట్	మాగాణి	2833	1. ఔసలి చంద్రమౌళి భర్త నర్సిములు
153	ప్రైవేట్	మెట్ట	2732	1. తాడ్లపల్లి వీరప్ప తండ్రి సంగప్ప నిర్మాణములు: బోరు-1, డ్రిప్ పైప్ & మల్బరి-1
154	ప్రైవేట్	మెట్ట	2886	1. ఉడుత లక్ష్మమ్మ భర్త మానయ్య నిర్మాణములు: డ్రిప్ పైప్, కొబ్బరి-2 & వేప-1
151	ప్రైవేట్	మెట్ట	712	1. పుర్ర శ్రీధర్ తండ్రి మల్లయ్య 2. కుమ్మరి బాలమణి భర్త అంజయ్య 3. కుమ్మరి రాములు తండ్రి మాచయ్య 4. ఉడుత పాపమ్మ భర్త అంజయ్య
530	ప్రైవేట్	మాగాణి	1886	1. సయ్యద్ యూనుస్
529	ప్రైవేట్	మాగాణి	202	1. రుక్కమ్మ భర్త వెంకటయ్య గౌడ్ 2. బాలమ్మ భర్త నర్సిములు
531	ప్రైవేట్	మాగాణి	809	1. కల్వగురి నర్సిములు తండ్రి బుచ్చయ్య 2. కల్వగురి రవి రాజు తండ్రి నర్సిములు
బాట	ప్రభుత్వ	మెట్ట	1214	1. బాట
			45217	
తాలూకా/ మండలం : 2. పుల్కల్				**గ్రామం (1) శివంపేట**
209	ప్రైవేట్	మెట్ట	726	1. మంగలి బసవయ్య తండ్రి రాములు 2. అనంత్ సిద్ధ గోష్ తండ్రి ఒడగోసు 3. దత్త నాగేష్ తండ్రి సద గోస
223	ప్రైవేట్	మెట్ట	3644	1. కొత్తపల్లి ఆశయ్య తండ్రి ఎల్లయ్య
245	ప్రైవేట్	మెట్ట	466	1. మిరియాల మొగులయ్య తండ్రి పెంటయ్య 2. దేవుని అనిత భర్త సత్యనారాయణ 3. దేవుని అంజమ్మ భర్త వీరయ్య
246	ప్రైవేట్	మెట్ట	1320	1. దేవుని అంజయ్య తండ్రి మల్లయ్య 2. బి. భూపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి 3. బండ్లబోయిని పోచయ్య తండ్రి 4. బండ్ల నర్సింహులు తండ్రి లక్ష్మయ్య నిర్మాణములు: రేకుల ఇళ్లు - 4
307	ప్రైవేట్	మెట్ట	1580	1. పుట్టి నర్సింహులు తండ్రి నారాయణ 2. పుట్టి పోచమ్మ భర్త ప్రభాకర్ నిర్మాణములు: గది-1 & పంచర్ షాపు-1
149	ప్రైవేట్	మెట్ట	703	1. దాశలి భారతమ్మ భర్త మాణిక్యం 2. మహమ్మద్ ఛాంద్ హుస్సేన్ తండ్రి మక్బుల్ హుస్సేన్
490	ప్రైవేట్	మెట్ట	1172	1. సి. చంద్రయ్య తండ్రి బాలయ్య 2. నాతి రాములు తండ్రి గౌరయ్య 3. సి.శాంతమ్మ భర్త రంగయ్య 4. సి.రంగమ్మ భర్త సత్తయ్య 5. సి. కిష్టయ్య తండ్రి సత్తయ్య 6. సి. మల్లయ్య తండ్రి
487	ప్రైవేట్	మెట్ట	829	1. ఎరిగిపల్లి బాలమ్మ భర్త సత్తయ్య 2. ఎం.ఎస్. ప్రవీణ భర్త మనోహర్ రావు
486	ప్రైవేట్	మెట్ట	2214	1. ఎల్.ఉమా రాణి భర్త హన్మంత రావు
488	ప్రైవేట్	మెట్ట	304	1. షేక్ ముంతాజ్ బేగం భర్త షేక్ మహ్మద్ అలీ 2. సుజాత భర్త రామి రెడ్డి 3. ఎం.ఎస్. ప్రవీణ భర్త మనోహర్ రావు నిర్మాణములు: బోరు-1, స్లాబ్ గది-1, గేటు, ఉసిరి -2, మామిడి చెట్లు-45, జామ-93, మామిడి మొక్కలు-60, టేకు-70 & వేప -13
244	ప్రైవేట్	మెట్ట	708	1. మిర్యాల రాములు తండ్రి 2. మిర్యాల మొగులయ్య తండ్రి 3. మిర్యాల అంజమ్మ భర్త విఠల్ 4. మిర్యాల మల్లేశం తండ్రి
249	ప్రైవేట్	మెట్ట	7183	1. బి. చెన్నమ్మ భర్త 2. బి. లింగా గౌడ్ తండ్రి 3. బి. నాగరత్నం గౌడ్ తండ్రి 4. బి. కిష్టా గౌడ్ తండ్రి 5. సురేంద్ర కుమార్ అగర్వాల్
259	ప్రైవేట్	మెట్ట	1012	1. సాయి రైస్ మిల్
303	ప్రైవేట్	మెట్ట	607	1. మిరియాల విఠల్
360	ప్రైవేట్	మాగాణి	197	1. దర్జి ఆనందం తండ్రి శివలింగం
375	ప్రైవేట్	మెట్ట	101	1. పోచం సుధాకర్ తండ్రి 2. యుసుఫ్
378	ప్రైవేట్	మెట్ట	51	1. కాంట శ్రీనివాస్ తండ్రి సత్యనారాయణ
384	ప్రైవేట్	మెట్ట	1214	1. దేవుని వీరప్ప తండ్రి బాలకిష్టయ్య 2. దేవుని గోపాల్ తండ్రి బాలకిష్టయ్య 3. దేవుని మల్లేశం తండ్రి బాలకిష్టయ్య 4. దేవుని శంకరయ్య తండ్రి బాలకిష్టయ్య 5. దేవుని శివనీల భర్త నర్సింహులు నిర్మాణములు: షట్టర్-3, ఇల్లు-1 & బోరు-1
385	ప్రైవేట్	మెట్ట	2327	1. బి. లక్ష్మా రెడ్డి తండ్రి రామకృష్ణా రెడ్డి 2. దేవుని రాణి భర్త శ్రీనివాస్ 3. పోసాని పల్లి మధు తండ్రి మల్లయ్య 4. చెట్టప్ప బాగా రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి 5. సి. మల్లేశ్వరి భర్త సంగారెడ్డి 6. మిరియాల అంజయ్య తండ్రి మల్లయ్య నిర్మాణములు: రేకుల ఇల్లు-1 షాపు -1, సా మిల్-1, బోరు-2, భవనములు -2, బ్యాంకు, రేకుల షెడ్డు-1, స్లాబ్ -1, బేస్మెంట్ -1, చింత-1 & కొబ్బరి-1
386	ప్రైవేట్	మెట్ట	202	1. మిరియాల విఠల్ తండ్రి అంజయ్య 2. మిరియాల మల్లేశం తండ్రి వీరయ్య నిర్మాణములు: రేకుల షెడ్డు-1, & బోరు1
388	ప్రైవేట్	మెట్ట	1315	1. చంద్రా రెడ్డి తండ్రి కిష్టా రెడ్డి
494	ప్రైవేట్	మెట్ట	1214	1. సి. పార్వతమ్మ భర్త 2. సి. విఠల్ తండ్రి 3. సి. సత్యనారాయణ తండ్రి 4. సి. దుర్గయ్య
			29089	
తాలూకా/ మండలం 2. పుల్కల్				**గ్రామం : (2) చక్రియాల్**
123	ప్రైవేట్	మెట్ట	1113	1. చాకలి దేవమ్మ భర్త చాకలి నారాయణ 2. చాకలి కిష్టయ్య తండ్రి భూమయ్య 3. చాకలి వీరయ్య తండ్రి మల్లయ్య 4. చాకలి రామయ్య తండ్రి నర్సయ్య 5. వడ్డె గోపాల్ తండ్రి రాములు 6. వడ్డె విజయ భర్త పండరి
122	ప్రైవేట్	మెట్ట	525	1. బట్ట నింగమ్మ భర్త రాములు 2. శ్రీమతి మద్దికుంట యాదమ్మ భర్త రంగయ్య 3. జంగలి బాలయ్య తండ్రి వీరయ్య 4. జె. మల్లయ్య తండ్రి వీరయ్య 5. ఎం. కిష్టయ్య తండ్రి బాగయ్య 6. ఎం. చంద్రయ్య తండ్రి పెంటయ్య 7. ఎం. రత్నయ్య తండ్రి శివయ్య 8. కశబ్జి చిన్న నర్సయ్య తండ్రి బుచ్చయ్య 9. కె. లచ్చయ్య తండ్రి బాలయ్య 10. కె. మనెమ్మ భర్త నరసయ్య 11. కె. బాలయ్య తండ్రి మల్లయ్య 12. ఎన్. పెంటయ్య తండ్రి బాలయ్య 13. ఎన్. రాములు తండ్రి బాలయ్య 14. జి. మనెమ్మ భర్త బాగయ్య 15. ఇ. రత్నమ్మ భర్త కొండయ్య 16. కె. మల్లయ్య తండ్రి ఎల్లయ్య 17. కె. వీరయ్య తండ్రి మల్లయ్య 18. కె. ఏసయ్య తండ్రి శివయ్య 19. కె. లింగయ్య తండ్రి ముల్లయ్య 20. కె. లింగయ్య తండ్రి శివయ్య 21. కె. మల్లయ్య తండ్రి లింగయ్య 22. కె. సంజీవయ్య తండ్రి మల్లయ్య 23. కె. పోచమ్మ భర్త దుర్గయ్య 24. దాపు అంతయ్య తండ్రి బుచ్చయ్య 25. కె. లక్ష్మయ్య తండ్రి పోచయ్య 26. సంగం పెంటయ్య తండ్రి సాయన్న 27. సంగం లక్ష్మయ్య తండ్రి పోచయ్య 28. కె. సంజీవయ్య తండ్రి మల్లయ్య 29. కె. పోచమ్మ భర్త సాయిలు 30. కె. కదిర్ తండ్రి సాయిలు 31. ఎం. ఆశమ్మ భర్త బాగయ్య
115	ప్రైవేట్	మెట్ట	1325	1. డి.జి. రాములు తండ్రి లక్ష్మయ్య 2. ఎం. వినయ్ కుమార్ సింగ్ తండ్రి మాధవ ప్రసాద్ సింగ్ 3. రాములు తండ్రి లక్ష్మయ్య
150	ప్రైవేట్	మెట్ట	248	1. సంగం పెంటయ్య తండ్రి సాయన్న
124	ప్రైవేట్	మెట్ట	92	1. కాశప్ప లింగయ్య తండ్రి మల్లయ్య 2. దప్పు బాలయ్య తండ్రి మల్లయ్య 3. ఏనుగు రత్నమ్మ భర్త కదయ్య 4. కాశప్ప బాలయ్య తండ్రి మల్లయ్య 5. బండని చంద్రయ్య తండ్రి పోచయ్య 6. కాశప్పగారి అంతమ్మ భర్త పోచయ్య 7. కాశప్పగారి సత్తయ్య తండ్రి శివయ్య 8. కాశప్పగారి అక్కయ్య తండ్రి పోచయ్య 9. జంగిచిన మల్లయ్య తండ్రి వీరయ్య 10. గంగనోళ్ల మణయ్య తండ్రి బాగయ్య 11. మద్దికుంట చంద్రయ్య తండ్రి పెంటయ్య 12. కాశప్పగారి లక్ష్మయ్య తండ్రి పోచయ్య 13. సంగం లక్ష్మయ్య తండ్రి పోచయ్య 14. కాశప్పగారి లక్ష్మయ్య తండ్రి పోచయ్య 15. మద్దికుంట రత్నయ్య తండ్రి శివయ్య 16. సంగం పెంటయ్య తండ్రి సాయన్న 17. కాశప్పగారి చిన్న మల్లయ్య తండ్రి బుచ్చయ్య 18. కాశప్పగారి లచ్చయ్య తండ్రి బాలయ్య 19. నిజాంపురం రాములు తండ్రి బాలయ్య 20. ఎన్.పెంటయ్య తండ్రి బాలయ్య 21. జనకలె కరుణమ్మ భర్త కామయ్య 22. జనకాల చంద్రయ్య తండ్రి బంగారయ్య 23. జనకాల శామమ్మ భర్త అంతయ్య 24. కాశప్పగారి కదయ్య తండ్రి సాయిలు నిర్మాణములు: చింత చెట్టు 1 & 2, బావి-1
114	ప్రైవేట్	మెట్ట	7137	1. సయ్యద్ ఇబ్రహీం తండ్రి తాజోద్దీన్ 2. మంగేరాజు అనురాధ భర్త విజయ భాస్కర్ రావు 3. శాంతా రాం తండ్రి అభిరాం 4. మైసగోని మల్లయ్య తండ్రి బాలయ్య 5. మైసగోని భిక్షపతి తండ్రి బాలయ్య 6. మైసగోని పోచయ్య తండ్రి బాలయ్య 7. మైసగోని శ్రీను తండ్రి బాలయ్య 8. పిల సీతారాం రెడ్డి తండ్రి రాం రెడ్డి 9. పిల శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాంరెడ్డి
116	ప్రైవేట్	మెట్ట	1214	1. ఎన్. కరుణ్ కుమార్ రెడ్డి తండ్రి జోషెఫ్ రెడ్డి 2. పల్లె ప్రభాకర్ తండ్రి శంకరయ్య 3. పల్లె జనార్ధన్ తండ్రి సత్తయ్య
			11654	
తాలూకా/ మండలం : 2. పుల్కల్				**గ్రామం : (3) తడ్డన్‌పల్లి**
76	ప్రైవేట్	మెట్ట	392	1.అరువ జార్జ్ రెడ్డి తండ్రి చెన్నప్ప రెడ్డి 2. అబిడ్ పాషా తండ్రి భిక్కుషాబ్ 3. షేక్ సబ్బీర్ తండ్రి భిక్కుషాబ్ నిర్మాణములు: బోర్లు-2
79	ప్రైవేట్	మెట్ట	51	1. షేక్ మహ్మద్ తండ్రి ఇబ్రహీం షాబ్
58	ప్రైవేట్	మెట్ట	773	1. సత్యనారాయణ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి 2. వెంకట్ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి 3. ఎ. అనిల్ రెడ్డి తండ్రి రాయప్ప రెడ్డి
59	ప్రైవేట్	మెట్ట	1922	1. అకుమరాం తండ్రి చెల్లా రాంజి 2. బేగరి శాంతమ్మ భర్త దుర్గయ్య 3. రత్నమ్మ భర్త కిష్టోఫర్ 4. నేత లక్ష్మయ్య తండ్రి లక్ష్మయ్య 5. నేత శివమ్మ భర్త గోపాల్
56	ప్రైవేట్	మెట్ట	1214	1. అర్జున్ గౌడ్ తండ్రి అంజా గౌడ్
			4352	
తాలూకా/ మండలం : 2. పుల్కల్				**గ్రామం : 4. సుల్తాన్‌పూర్**
36	ప్రైవేట్	మెట్ట	951	1. అబడి & హౌసెస్ 2. బి. శ్రీనివాస్ తండ్రి గురునాథం 3. కోమటి లక్ష్మి భర్త అప్పా రావు 4. రాం మందిర్ 5. చర్చ్ 6. జి. పున్యా దాస్ తండ్రి పోచయ్య 7. నేత నిర్మల 8. మన్నె శాంతయ్య తండ్రి బాగయ్య 9. గ్రాం పంచాయత్ 10. సి. ఎల్లయ్య తండ్రి దుర్గయ్య 11. బండ్ల మోహన్ రెడ్డి తండ్రి సదాశివరెడ్డి నిర్మాణములు: ఆర్‌సిసి హౌస్-3, బేస్‌మెంట్-2, ఆర్‌సిసి షాప్స్-5, బోరు-2, జామ-7, వేప-6, అశోక-20, రేకుల షెడ్డు-2, మేడి-1, ఖాళీ ప్లాటు 2 & గది 1
38	ప్రైవేట్	మెట్ట	758	1. మొల్ల మౌలాన తండ్రి ఖాజా మియ 2. మహ్మద్ అజిముద్దీన్ తండ్రి ఖాజా మియ 3. మొల్ల బషీరుద్దీన్ తండ్రి ఖాజామియ 4. మొల్ల ఫక్రుద్దీన్ తండ్రి హుస్సేన్ సాబ్ 5. మొల్ల మొయినుద్దీన్ తండ్రి హుస్సేన్ సాబ్ 6. మసీదు 7. మొల్ల షబ్బీర్ తండ్రి నిర్మాణములు: బోరు-1, ఆర్‌సిసి-1, ఇళ్లు-1, ఆర్‌సిసి షాప్స్, కొబ్బరి-2, మామిడి-1, టేకు-1, ఖాళీ స్థలం, మసీదు, షెట్టర్స్-4, బోరు-3, చింత-3, వేప-4, తుమ్మ-4, వాటర్ ప్లాంట్-2, పెట్రోల్ బంకు-1 & షెడ్డు-1
40	ప్రైవేట్	మెట్ట	1336	జెఎన్‌టియు., హైదరాబాద్
41	ప్రైవేట్	మెట్ట	1821	జెఎన్‌టియు., హైదరాబాద్
48	ప్రైవేట్	మెట్ట	202	1. కమలుద్దీన్ తండ్రి గౌసుద్దీన్
49	ప్రైవేట్	మెట్ట	506	1. సింగోర్ కెనాల్ 2. లకావత్ శీల భర్త పాండ్య 3. బాలంపల్లి విఠల్ తండ్రి చంద్రా రెడ్డి నిర్మాణములు: పెంకుల ఇల్లు & రేకుల షెట్టర్
52	ప్రైవేట్	మెట్ట	304	1. పల్లె కౌశల్య భర్త దత్తాత్రేయ 2. ఎస్.నర్సింహ రావు తండ్రి కాశయ్య 3. డి. నటరాజ్ తండ్రి నర్సా రెడ్డి 4. పటలు అనిత భర్త ఆమను రాజ్
55	ప్రైవేట్	మెట్ట	607	1. బి. శ్రీనివాస్ కుమార్ తండ్రి పండారి 2. కె. మాధవి భర్త శ్రీనివాస్ రెడ్డి 3. బి. శశికళ భర్త దుర్గారెడ్డి 4. పల్లె కౌశల్య భర్త దత్తాత్రేయ
58	ప్రైవేట్	మెట్ట	405	1. చాకలి మన్నెమ్మ భర్త పెంటయ్య 2. చాకలి సత్తమ్మ భర్త మల్లయ్య 3. టి. రజిత తండ్రి నరేందర్ రెడ్డి 4. మంగలి శివ రాములు తండ్రి కిష్టయ్య 5. మంగలి విఠల్ తండ్రి కిష్టయ్య 6. మంగలి చంద్రయ్య తండ్రి కిష్టయ్య 7. మంగలి మల్లేశం తండ్రి కిష్టయ్య
59	ప్రైవేట్	మెట్ట	708	1. కె. మురళి క్రిష్ణ తండ్రి తావుర్యా 2. కె. శ్యాంసుందర్ తండ్రి తావుర్యా
105	ప్రైవేట్	మెట్ట	12141	1. లోగల్ల సత్యనారాయణ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి 2. ఎల్. వెంకట్ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి 3. మన్నె ప్యాట్రిక్ తండ్రి సంజీవ రావు 4. చిలకమర్రి గోవర్ధన్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి 5. సిహెచ్. భాగ్యమ్మ భర్త గోవర్ధన్ రెడ్డి
110	ప్రైవేట్	మెట్ట	9105	1. పి. కొండల్ రెడ్డి తండ్రి చెన్నా రెడ్డి 2. ఎన్. ప్రమీలా భర్త మనయ్య 3. ఎం. జార్జ్ తండ్రి బాలయ్య 4. కోమటి అన్నపూర్ణ భర్త చంద్రశేఖర్ 5. అమీన భర్త లియాకత్ 6. అలి తండ్రి షాబుద్దీన్ 7. పోచారం చోటి భాయ్ భర్త మొగులు 8. రసూల్ తండ్రి సత్తార్ 9. పుట్నాల హమీద్ తండ్రి ఖాజా మియా 10. మంగలి బాల్‌రాజ్ తండ్రి దుర్గయ్య 11. చాకలి చెన్నయ్య తండ్రి మల్లయ్య 12. చాకలి శివయ్య తండ్రి భూమయ్య
			28844	
తాలూకా/ మండలం : 2. పుల్కల్				**గ్రామం : (5) షరఫ్‌పల్లి**
264	ప్రైవేట్	మాగాణి	3712	1. టి. రాములు తండ్రి లక్ష్మయ్య 2. తను బాలమణి భర్త బాగయ్య 3. ఎం. మణెమ్మ భర్త మానిక్ రెడ్డి నిర్మాణములు: బోరు-1
5	ప్రైవేట్	మాగాణి	304	1. పి. చంద్రా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి 2. పి. భరత్ రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి 3. పి. లక్ష్మా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి 4. పి. రాం రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి నిర్మాణములు: ప్రహరీ గోడ-1, మామిడి-1, అల్లనేరడి-1, ఉసిరి-1, వేప-3, నీలగిరి-3 & టేకు-4
6	ప్రైవేట్	మాగాణి	202	1. పి.రాం రెడ్డి తండ్రి మకుంద్ రెడ్డి 2. పి. లక్ష్మా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి 3. పి. భరత్ రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి 4. చంద్రా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి నిర్మాణములు: టేకు-8
7	ప్రైవేట్	మాగాణి	355	1. కొన్యాల అంజనేయులు తండ్రి లక్ష్మయ్య
8	ప్రైవేట్	మాగాణి	506	1. హన్మంత రావ్ తండ్రి వెంకటేశం 2. ఎన్. సరస్వతి తండ్రి ప్రభాకర్ 3. ఎన్. ప్రభాకర్ తండ్రి మొగులయ్య
20	ప్రైవేట్	మాగాణి	1619	1. లక్ష్మా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి
43	ప్రైవేట్	మాగాణి	51	1. పేదోళ్ల లలిత భర్త రాంరెడ్డి
44	ప్రైవేట్	మాగాణి	986	1. రాం రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి (కంచె-1, పైప్ లైన్-1, వేప-8, తుమ్మ-2)
45	ప్రైవేట్	మాగాణి	658	1. పి. చంద్రారెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి 2. పి. భరత్ రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి నిర్మాణములు: కంచె, వేప-1 & టేకు -2
49	ప్రైవేట్	మాగాణి	506	1. మన్నె మల్లయ్య తండ్రి లింగయ్య
54	ప్రైవేట్	మాగాణి	1113	1. భరత్ రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి
55	ప్రైవేట్	మాగాణి	1012	1. వెంకట్ చారి తండ్రి 2. పి. ముకుంద్ రెడ్డి తండ్రి వీరా రెడ్డి 3. పద్మనాభం తండ్రి నారాయణ రెడ్డి 4. పి. ముకుంద్ రెడ్డి తండ్రి వీరా రెడ్డి 5. గుండమ్మ 6. భరత్ రెడ్డి
56	ప్రైవేట్	మాగాణి	101	1. భరత్ రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి నిర్మాణములు: కంచె, వేప-1 & టేకు -1
57	ప్రైవేట్	మాగాణి	101	1. పి. వెంకట్ రెడ్డి తండ్రి రాంరెడ్డి
58	ప్రైవేట్	మాగాణి	304	1. పి. వెంకట్ రెడ్డి తండ్రి రాంరెడ్డి
60	ప్రైవేట్	మాగాణి	1416	1. పి. రాంరెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి
61	ప్రైవేట్	మాగాణి	456	1. పి. భరత్ రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి
245	ప్రైవేట్	మాగాణి	556	1. పేదోళ్ల లక్ష్మా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి
246	ప్రైవేట్	మాగాణి	2833	1. పి. లక్ష్మా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి 2. పి. చంద్రా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి
247	ప్రైవేట్	మాగాణి	202	1. పి. లక్ష్మా రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి
248	ప్రైవేట్	మాగాణి	1063	1. పి. సంధ్య తండ్రి చంద్రా రెడ్డి (బోరు)
263	ప్రైవేట్	మాగాణి	1063	1. ఎం. మణెమ్మ భర్త మానిక్ రెడ్డి
360	ప్రైవేట్	మెట్ట	1518	1. జి. స్వప్న భర్త సురుగోన్ కుమార్
361	ప్రైవేట్	మెట్ట	202	1. జె.ఎన్.టి.యు. హైదరాబాద్ (ప్రహరీ గోడ)
362	ప్రైవేట్	మెట్ట	2630	1. జె.ఎన్.టి.యు. హైదరాబాద్
363	ప్రైవేట్	మాగాణి	5868	1. ఎ. రాజి రెడ్డి తండ్రి జోగి రెడ్డి 2. కె. హనుమంత్ రావు తండ్రి వెంకట్ రావు 3. కరుణం కిషన్ తండ్రి పాండు రంగం 4. కరుణం చక్రపాణి తండ్రి పాండు రంగం 5. వసుంధర సింగ్ భర్త వినయ్ కుమార్ సింగ్ 6. మహ్మద్ సబీనా బేగం భర్త ఖలీల్ 7. ఎస్. రాం ప్రసాద్ తండ్రి ఈశ్వరయ్య 8. టి. చంద్రశేఖర్ తండ్రి నర్సింలు 9. సోమ ప్రశాంత్ తండ్రి నర్సింలు 10. పి. యాదగిరి తండ్రి చెన్నయ్య 11. ఎం.ఎల్. చౌదరి తండ్రి ముద్రిక చౌదరి 12. చందన్ కుమార్ జైన్ తండ్రి మందర్ బాన్ జైన్ 13. అలోక్ కుమార్ జైన్ తండ్రి బి. చందర్ జైన్ 14. జైన్ విశ్వేశ్వర్ తండ్రి రాంధల్ విశ్వేశ్వర్ నిర్మాణములు: 1. మల్బరి తోట, మామిడి-17, వేప-1 & నీలగిరి-2
			29337	
తాలూకా/ మండలం: 2. పుల్కల్				**గ్రామం : (6) చౌట్కూర్**
1572	ప్రైవేట్	మెట్ట	2175	1. గౌసియా బేగం భర్త ఇస్మాయిల్ (రేకుల షెడ్డు, బోరు-3)
1625	ప్రైవేట్	మెట్ట	318	1. సంగం పుష్ప
1626	ప్రైవేట్	మెట్ట	1216	1. సంగం అరవింద్ కుమార్ తండ్రి అంజయ్య 2. ఐ.వి.ఎల్. నరసింహరాజు తండ్రి సీతారామరాజు 3. అబ్దుల్ బాలి అల్తార్ తండ్రి రషీద్ అక్తర్
1629	ప్రైవేట్	మెట్ట	7267	1. బోగ రఘురాములు తండ్రి నర్సిములు
298	ప్రైవేట్	మెట్ట	4426	1. బాగరి సామ్యూల్ తండ్రి గంగయ్య 2. బాగరి ఏసోబు తండ్రి గంగయ్య 3. బాగరి సైలు తండ్రి గంగయ్య 4. తలారి లక్ష్మయ్య తండ్రి ఆశయ్య 5. బాగరి పాపమ్మ భర్త గాలయ్య 6. పెంటమ్మ భర్త రాములు 7. బాగరి పద్మయ్య తండ్రి బాలయ్య 8. నర్సమ్మ భర్త ఎల్లయ్య 9. బాగరి అంజయ్య తండ్రి ఎల్లయ్య 10. బాగరి దేవయ్య తండ్రి ఎల్లయ్య 11. బాగరి మానమ్మ భర్త వెంకటయ్య 12. బేగరి ప్రభాకర్ తండ్రి లక్ష్మయ్య 13. దావీద్ తండ్రి లక్ష్మయ్య 14. ఆదమ్మ తండ్రి లక్ష్మయ్య 15. బాగరి శాంతమ్మ భర్త లక్ష్మయ్య 16. బాగరి కిష్టయ్య తండ్రి లక్ష్మయ్య 17. బాగరి సామ్యూల్ తండ్రి గంగయ్య 18. ఏసోబు తండ్రి గంగయ్య 19. బాగరి సైలు తండ్రి గంగయ్య 20. బాగరి రత్నయ్య తండ్రి ఆశయ్య 21. బాగరి నర్సమ్మ భర్త ఎల్లయ్య 22. బాగరి రత్నమ్మ భర్త శివయ్య 23. బాగరి పద్మయ్య తండ్రి బాలయ్య 24. బాగరి అంజయ్య తండ్రి ఎల్లయ్య 25. బాగరి దేవయ్య తండ్రి ఎల్లయ్య 26. బాగరి మణెమ్మ భర్త వెంకయ్య 27. బాగరి ప్రభాకర్ తండ్రి లక్ష్మయ్య 28. బాగరి దావీద్ తండ్రి లక్ష్మయ్య 29. బాగరి ఆదమ్మ తండ్రి లక్ష్మయ్య 30. బాగరి శాంతమ్మ భర్త లక్ష్మయ్య 31. బాగరి దాకమ్మ భర్త రాములు 32. బాగరి రత్నమ్మ భర్త లక్ష్మయ్య 33. బాగరి కిష్టయ్య తండ్రి లక్ష్మయ్య
287	ప్రైవేట్	మెట్ట	639	1. పర్కల ప్రభాకర్ రెడ్డి తండ్రి బాలకిష్ట రెడ్డి 2. పర్కల నర్సమ్మ భర్త కిష్ట రెడ్డి 3. పర్కల చంద్రా రెడ్డి తండ్రి బాలకిష్ట రెడ్డి 4. పర్కల మాణిక్ రెడ్డి తండ్రి బాల కిష్ట రెడ్డి చెట్లు: చింత -3
39	ప్రైవేట్	మెట్ట	1246	1. గొంగుటూరు మెఘా తండ్రి విధురుడు 2. గొగులూరు జనార్ధన్ తండ్రి అంతయ్య
38	ప్రైవేట్	మెట్ట	1987	1. విజయలక్ష్మి భర్త జితేంగప్ప 2. రుక్మిణి భర్త సత్యనారాయణ 3. గొంగులూరు జనార్ధన్ తండ్రి అంతయ్య 4. గొంగులూరు వరలక్ష్మి భర్త విధురుడు
23	ప్రైవేట్	మెట్ట	2724	1. చొక్కన్‌పల్లి వీరప్ప తండ్రి శివసింగప్ప 2. విశ్వనాథం తండ్రి వీరప్ప 3. మల్లికార్జున్ తండ్రి వీరప్ప 4. ప్రభు లింగం తండ్రి వీరప్ప 5. సి. వీర్ సంగప్ప తండ్రి శివలింగప్ప
17	ప్రైవేట్	మెట్ట	1287	గౌసియా బేగం భర్త ఇస్మాయిల్
299	ప్రైవేట్	మెట్ట	1860	1. యేసు తండ్రి సాయిలు 2. యాదగిరి తండ్రి సాయిలు 3. అంతయ్య తండ్రి సాయిలు 4. దాసు తండ్రి సాయిలు 5. టి. శాంతమ్మ భర్త లింగం 6. మంగమ్మ భర్త సాయిలు 7. టి. శంకరయ్య తండ్రి రాములు 8. టి. రాములు తండ్రి కిష్టయ్య
1619	ప్రైవేట్	మెట్ట	687	1. అండర్ రోడ్డు బౌండ్రి
6	ప్రైవేట్	మెట్ట	1720	1. ఎం. పవన్ కుమార్ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి (చింత-1)
14	ప్రైవేట్	మాగాణి	304	1. ఎం. పవన్ కుమార్ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి
15	ప్రైవేట్	మాగాణి	809	1. ఎం. పవన్ కుమార్ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి
18	ప్రైవేట్	మెట్ట	355	1. కిష్టయ్య తండ్రి రాములు
37	ప్రైవేట్	మెట్ట	304	1. సింగూరు కెనాల్ 2. పి. నాయన్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి
303	ప్రైవేట్	మెట్ట	3541	1. పి. రాం రెడ్డి తండ్రి మల్లా రెడ్డి
306	ప్రైవేట్	మాగాణి	2327	1. పి. రాం రెడ్డి తండ్రి మల్లా రెడ్డి
307	ప్రైవేట్	మెట్ట	708	1. పి. రాం రెడ్డి తండ్రి మల్లా రెడ్డి 2. పి. మహిపాల్ రెడ్డి తండ్రి మానిక్ రెడ్డి నిర్మాణములు: కంచె, బోరు-1 & చింత-11
308	ప్రైవేట్	మెట్ట	1315	1. పుల్లరెడ్డిగారి రాం రెడ్డి తండ్రి మల్లా రెడ్డి 2. పి. మహిపాల్ రెడ్డి తండ్రి మానిక్ రెడ్డి
1571	ప్రైవేట్	మెట్ట	2833	1. దేవాస్ బల్‌వీర్ తండ్రి భాగ్య వ్యస్

మిగతా 6వ పేజీలో

అమెరికాలో పెట్టుబడులు
ఈబీ-5తో ఛాన్స్



హైదరాబాద్,ఆంధ్రప్రభ: అమెరికాలో పెట్టుబడులు పెట్టడంతోపాటు శాశ్వత నివాసం(గ్రీన్‌కార్డ్) కోరుకునే భారతీయులకు ఈబీ-5 ఇమ్మిగ్రేషన్ ఇన్వెస్ట్ ప్రోగ్రాం చక్కని అవకాశమని న్యూయార్క్ ఇమ్మిగ్రేషన్ ఫండ్‌కు చెందిన అరుణ్ నందా తెలిపారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత విధించిన ఆంక్షల వల్ల వచ్చిన సమస్యల నేపథ్యంలో వారు బుధవారం క్రాస్ బోర్డర్స్‌కు చెందిన ప్రతినిధులతో కలిసి ప్రైవేటు హోటల్‌లో మీడియాకు భాస్కర్ దూలం, సుబ్బరాజుతో కలిసి వివరాలను తెలిపారు. అమెరికా ప్రభుత్వం ఫెడరల్ చట్టాన్ని ఈబీ-5 ఇమ్మిగ్రేషన్ ఇన్వెస్ట్ ప్రోగ్రాం రూపంలో ప్రవేశ పెట్టిందని అరుణ్ నందా తెలిపారు. ఇది ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీన్ కార్డ్ స్కీమ్ అని, వలసదారులు కాని ప్రపంచ పౌరులు దీనికి అర్హులని అన్నారు. అయితే అటువంటి వారు అమెరికాలో పెట్టుబడులు పెట్టి అక్కడే నివసించడానికి సన్నద్ధులై ఉండాల్సి ఉంటుందన్నారు. న్యూయార్క్ ఇమిగ్రేషన్ బృందం భారత దేశ పర్యటనలో భాగంగా నగరానికి విచ్చేసిందన్నారు.



ఏపీ ఉద్యోగులకు తీపికబురు
డీఏ పెంపు

కేబినెట్ భేటీలో నిర్ణయం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రభుత్వోద్యోగులకు తీపికబురు అందిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీని వలన ప్రభుత్వానికి 845.44 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో మూడు గంటలకుపైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పెరిగిన 2.096 శాతం కరవు భత్యం 2017 జనవరి ఒకటి నుంచి చెల్లించనున్నారు. యూజీసీ స్కేల్ వర్తించేవారికి 132 నుంచి 136 శాతానికి డీఏ పెరిగింది. ఈ పెంపు వల్ల 3.86 లక్షల మంది ఉద్యోగులకు లబ్ది చేకూరనుంది. పెంచిన కరవు భత్యం నగదు రూపంలో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటిన తీసుకునే మార్చి జీతంతోపాటు అందించనున్నారు. పాతబకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాలోకి జమ చేస్తారనీ, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు మార్చి వేతనం నుంచే డీఏ పెంపు వర్తించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. కరవు భత్యం పెంపువల్ల ప్రభుత్వంపై ప్రతినెలా రూ.69.91 కోట్లు, ఏడాదికి రూ.838.87 కోట్ల చొప్పున భారం పడనుంది. గ్రామ రెవెన్యూ సహాయకులకు నెలకు రూ.300 చొప్పున తాత్కాలికంగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం ఏడాదికి రూ.6.57 కోట్ల భారం పడగా, ఈ రెండూ కలిపి ప్రభుత్వంపై రూ.845.44 కోట్ల భారం పడునుంది.

బెంగళూరులో తెలుగువాసి హత్య

హైదరాబాద్, ఆంధ్రప్రభ: బెంగళూరు నగరంలో ప్రతినిత్యం సంచరించే బీఎంటీసీ సిటీ బస్సులో పట్టపగలు ప్రయాణీకులు అందరూ చూస్తుండగా యువకుడిని వేటకొడవళ్లతో అతి కిరాతకంగా నరికి చంపేశారు. ప్రత్యర్థి చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత హంతకులు దర్జాగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. హత్యకు గురైంది ఆంధ్రా యువకుడని, హంతకులు రాయలసీమ యాసలో మాట్లాడని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బుధవారం తమిళనాడు శివార్లలోని అనేకల్ నుంచి బెంగళూరులోని మెజిస్టిక్‌కు బీఎంటీసీ బస్సు బయల్దేరింది. మార్గ మధ్యలో ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని కూనప్పన అగ్రహారం వద్ద బస్సు డ్రైవర్ కొంత వేగం తగ్గించాడు. బస్సు మెల్లిగా వెళుతున్న సమయంలో ఓ యువకుడు(32) పరుగు పరుగున వచ్చి బస్సులోకి ఎక్కాడు. అదే సమయంలో యువకుడిని వెంటాడిన ముగ్గురు అదే బీఎంటీసీ బస్సులో ఎక్కారు. చేతిలో వున్న వేట కొడవళ్లతో యువకుడి మీద ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. యువకుడి మీద వేటకొడవళ్లతో దాడి చేస్తున్న సమయంలో డ్రైవర్ బస్సును నిలిపేశాడు. ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కిందకు పరుగులు తీశారు. యువకుడి మీద దాడి చేసిన ముగ్గురు వ్యక్తులు వీడు చచ్చాడు పదండిరా అంటూ తెలుగులో గట్టిగా అరుస్తూ అక్కడి నుంచి దర్జాగా వెళ్లిపోయారు. బీఎంటీసీ బస్సులో యువకుడు హత్యకు గురయ్యాడని సమాచారం తెలుసుకున్న ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. హంతకుల్లో 60 ఏళ్ల వృద్ధుడు, 30 ఏళ్లు వయసు ఉన్న ఇద్దరు యువకులు ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారని పోలీసులు తెలిపారు. బీఎంటీసీ బస్సులో యువకుడిని హత్య చేసిన ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని, రాయలసీమ యాసలో మాట్లాడారని ప్రత్యక్ష సాక్షులు సమాచారం ఇచ్చారని పోలీసులు వెల్లడించారు. హత్యకు గురైన యువకుడి దగ్గర ఉన్న మొబైల్ ఫోన్ నుంచి ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం, అతని వివరాలు తెలియలేదని, మృతదేహాన్ని విక్టోరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఆయుర్వేదంతోనే
సంపూర్ణ ఆరోగ్యం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సంపూర్ణ ఆరోగ్యానికి ఆయుర్వేద వైద్య విధానం చాలా ఉపయోగపడుతుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. కాలేజీ ఆఫ్ ఆయుర్వేదిక్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఆయుర్వేద్ పర్వ్-2018 పేరిట బెంగళూరులో ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు జరిగింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వారి సహకారంతో ఆల్ ఇండియా ఆయు ర్వేదిక్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విద్యాశాఖ నుంచి మరియు ఆయుర్వేద రంగం నుంచి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఆయుర్వేదిక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పద్మభూషణ్ డాక్టర్ విడి.దేవేంద్ర త్రిగుణకు మరియు ప్రొఫెసర్ గుర్దీప్‌సింగ్‌కు భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సలహాదారు డాక్టర్ మనోజ్ నేసారి చేతులమీదుగా జాతీయ దన్వంతరి ఆయుర్వేద అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మధుమేహ వ్యాధి గురించి ఎక్కువగా చర్చించారు. ఇంటర్నేషనల్ డయాబెటిక్ ఫెడరేషన్ వారి గణాంకాల ప్రకారం 2030 నాటికి భారతదేశంలోని వయోజనుల్లో 8.4 శాతం మంది మధుమేహ వ్యాధి బారిన పడతారని ఈ సంఖ్య 101.1 మిలియన్లు దాటవచ్చని అంచనా.

(5వ పేజీ తరువాయి)				2. గౌసియా బేగం తండ్రి ఇస్మాయిల్ 3. ఎ. శ్రీలత భర్త రవీందర్ రెడ్డి 4. ఆకుల రమేష్ తండ్రి నారాయణ
1618	ప్రైవేట్	మెట్ట	2428	1. మంగలి రంగయ్య తండ్రి వెంకయ్య 2. ఆర్కల మల్లమ్మ భర్త భూమయ్య 3. ఆర్కల కిష్టయ్య తండ్రి ఎల్లయ్య 4. అర్కల యాదమ్మ భర్త పోచయ్య 5. ఆర్కల బుడ్డమ్మ భర్త పెంటయ్య
1618/2/2	ప్రైవేట్	మెట్ట	809	1. మంగలి రంగయ్య తండ్రి వెంకయ్య
1618/3/2	ప్రైవేట్	మెట్ట	1821	1. ఎరకల మల్లమ్మ భర్త భూమయ్య 2. ఎరకల కిష్టయ్య తండ్రి ఎల్లయ్య 3. ఎరకల యాదయ్య తండ్రి పోచయ్య 4. ఎరకల బుడమ్మ భర్త పెంటయ్య
1628	ప్రైవేట్	మెట్ట	4350	1. మహ్మద్ షబ్బీర్ అలి తండ్రి మహ్మద్ ఉస్మాన్ అలి 2. మహ్మద్ కుర్షిద్ అలి తండ్రి మహ్మద్ ఉస్మాన్ అలి 3. సబీర్ అలి తండ్రి మహ్మద్ ఉస్మాన్ అలి నిర్మాణములు: బోర్ బావి-1
			49456	
తాలూకా / మండలం: 3. అందోల్				గ్రామం: (1) అల్మాయిపేట
209	ప్రైవేట్	మెట్ట	1315	1. పెద్దగొల్ల పోచయ్య తండ్రి వీరయ్య 2.పి.విఠల్ తండ్రి నారాయణ మరియు ఇతరులు
211	ప్రైవేట్	మెట్ట	1922	1. బాగరి సత్యానంద్ తండ్రి బాగయ్య 2. బాగరి విజేందర్ తండ్రి బాగయ్య మరియు ఇతరులు
212	ప్రైవేట్	మెట్ట	1214	1. బాగరి ఆనంద్ ప్రసాద్ తండ్రి నర్సింగ్‌రావు 2. బాగరి దుర్గాప్రసాద్ తండ్రి నర్సింగ్ రావు 3. అవుసలి రాజేష్ తండ్రి బసవరాజ్ 4. అవుసరి శంకరమ్మ భర్త బసవరాజ్ 5. డి.గణేష్ కుమార్ తండ్రి అంజయ్య
352	ప్రైవేట్	మాగాణి	911	1. బాగరి చంద్రమ్మ భర్త నర్సింహ్మారావు 2. మైసగొల్ల బాలయ్య తండ్రి రామయ్య 3. రవూఫ్ ఖాన్ తండ్రి ఖయ్యూం 4. ఆర్.సత్యనారాయణ తండ్రి రాములు నిర్మాణములు: ఆర్‌సిసి స్లాబ్ & కొబ్బరి-1
371	ప్రైవేట్	మాగాణి	304	1. వెంకట కిష్టారెడ్డి తండ్రి జహంగీర్ రెడ్డి
424	ప్రైవేట్	మెట్ట	137	1. శ్రీనివాస్ తండ్రి సంగయ్య
427	ప్రైవేట్	మెట్ట	708	1. రాంరెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి
462	ప్రైవేట్	మాగాణి	101	1. హన్మంత్ రెడ్డి
472	ప్రైవేట్	మాగాణి	304	1. మహ్మద్ ఖాద్రి తండ్రి హుస్సేన్ 2. శ్రీనివాస్ తండ్రి సంగయ్య 3. నయాబ్ జబ్బార్ తండ్రి ఉస్మాన్ అలి
479	ప్రైవేట్	మాగాణి	607	1. రాయని అంజమ్మ భర్త సాయిలు 2. రాయని నర్సింలు తండ్రి వీరయ్య 3. రాయని కిష్టయ్య తండ్రి వీరయ్య 4. రాయని సత్తయ్య తండ్రి సాయిలు
483	ప్రైవేట్	మాగాణి	101	1. ఎం.వినోద్ కుమార్ తండ్రి విఠల్
208	ప్రైవేట్	మెట్ట	2141	1. మహ్మద్ మౌలానా తండ్రి అనీసుద్దీన్ 2. మహబూబ్ అలి తండ్రి అసనుద్దీన్
423	ప్రైవేట్	మెట్ట	232	1. మహ్మద్ గఫార్ అహ్మద్ తండ్రి మొయినుద్దీన్
425	ప్రైవేట్	మెట్ట	28	1. వెంకట కిష్టారెడ్డి తండ్రి జహంగీర్ రెడ్డి
459	ప్రైవేట్	మాగాణి	355	1. జయపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి
480	ప్రైవేట్	మాగాణి	169	1. సయ్యద్ అబేద్ అలి
481	ప్రైవేట్	మాగాణి	406	1. కలాల్ మణెమ్మ భర్త నారాయణ గౌడ్ 2. కలాల్ నర్సింలు తండ్రి బలరాం 3. కలాల్ నాగరత్నం తండ్రి బలరాం
351	ప్రైవేట్	మెట్ట	393	1. నర్సింగరావు తండ్రి సాయన్న
			11348	
తాలూకా / మండలం: 3. అందోల్				గ్రామం: (2) సంగుపేట
34	ప్రైవేట్	మెట్ట	405	1. జి.శాంతమ్మ భర్త బాలయ్య
33	ప్రైవేట్	మెట్ట	316	1. హెచ్.రాజేష్ గౌడ్ తండ్రి గోపాల్ గౌడ్ 2. ఎరుకల కాశీనాథ్ తండ్రి భూలింగం నిర్మాణములు: మామిడి-35, ఖర్జూర-5 & ఈత-10
			721	
తాలూకా / మండలం: 3. అందోల్				గ్రామం: (3) అందోల్
1234	కుంట	మెట్ట	2531	1. బోయిని బాగయ్య తండ్రి చెన్నయ్య 2. అర్జునయ్య తండ్రి దుర్గయ్య
1232	ప్రైవేట్	మెట్ట	9113	1. ఎన్.శ్రీనివాస్ తండ్రి మన్నాయుడు (1. ఫెన్సింగ్ రాళ్ళు-93, 2. పైపులైన్ & 3. బోరు-2)
1317/1 1317/3	ప్రైవేట్	మెట్ట	12174	1. మౌలానా సాబ్ తండ్రి షాబుద్దీన్ 2. లింగాపురం అర్జున్ తండ్రి నర్సింలు 3. చినగారి సత్తయ్య తండ్రి సాయన్న నిర్మాణములు: ఈద్గా, సమాధి-1, చింత-1 & వేప-1
913	ప్రైవేట్	మెట్ట	506	1. అల్తాఫ్ అలి తండ్రి ఆరిఫ్ అలి
915	ప్రైవేట్	మెట్ట	405	1. అల్తాఫ్ అలి తండ్రి ఆరిఫ్ అలి
916	ప్రైవేట్	మెట్ట	1416	1. అల్తాఫ్ అలి తండ్రి ఆరిఫ్ అలి (ఫెన్సింగ్ రాళ్ళు-220)
917	ప్రైవేట్	మెట్ట	202	1. నామన్ అలి తండ్రి ఆరిఫ్ అలి
918	ప్రైవేట్	మెట్ట	7082	1. నామన్ అలి తండ్రి ఆరిఫ్ అలి
919	ప్రైవేట్	మెట్ట	3541	1. అల్తాఫ్ అలి తండ్రి ఆరిఫ్ అలి 2. నామన్ అలి తండ్రి ఆరిఫ్ అలి
921	ప్రైవేట్	మెట్ట	911	1. హెచ్.సతీష్ గౌడ్ తండ్రి నారాయణ గౌడ్ 2. హెచ్.ప్రదీప్ గౌడ్ తండ్రి నారాయణ గౌడ్ 3. హెచ్.ప్రవీణ్ గౌడ్ తండ్రి నారాయణ గౌడ్
1176	ప్రైవేట్	మెట్ట	6171	1. అవుసలి సుభాషిణి తండ్రి నర్సింహులు 2. అన్నాసాగర్ సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య 3. శ్రావణ్ కుమార్ తండ్రి సత్యనారాయణ నిర్మాణములు: బోరు బావి-1
1195	ప్రైవేట్	మెట్ట	1214	1. అవుసలి సుభాషిణి భర్త నర్సింహులు 2. ఎ.సందీప్ కుమార్ తండ్రి సత్యనారాయణ 3. సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య 4. కామాటి రాజేందర్ తండ్రి విఠల్ 5. ఎ.సందీప్ కుమార్ తండ్రి సత్యనారాయణ 6. బాల లింగం తండ్రి రాందాస్
1196	ప్రైవేట్	మెట్ట	3136	1. ఎ.సుభాషిణి భర్త నర్సింహులు 2. ఎ.శ్రావణ్ కుమార్ తండ్రి సత్యనారాయణ 3. ఎస్.మిట్టం క్రిష్ణ తండ్రి జగన్‌మోహన్ 4. బాల లింగం తండ్రి రాందాస్ 5. ఎ.సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య
1203	ప్రైవేట్	మెట్ట	1416	1. సి.వామన్ రావ్ తండ్రి వెంకటయ్య 2. దిలీప్ కుమార్ తండ్రి వెంకటయ్య 3. చాకలి శివమ్మ భర్త మానయ్య 4. యాదమ్మ భర్త మాణిక్యం 5. సి.సుధీర్ రావు తండ్రి వెంకట్ రావు 6. సి.దామోదర్ తండ్రి వెంకటయ్య 7. సి.సరస్వతి భర్త నర్సింహా రావు
1272	ప్రైవేట్	మెట్ట	6880	1. సి.అనసూజ భర్త జగ్గయ్య 2. సి.శ్రీను తండ్రి మల్లయ్య మరియు ఇతరులు నిర్మాణములు: బావి-1, చింత-1 & మామిడి-1
1273	ప్రైవేట్	మెట్ట	3136	1. సి.అనసూజ భర్త జగ్గయ్య 2. సి.శ్రీను తండ్రి మల్లయ్య 3. సి.పోచయ్య తండ్రి మల్లయ్య 4. దాకూరి మల్లమ్మ భర్త బాలయ్య మరియు ఇతరులు నిర్మాణములు: డ్రిప్, పైప్‌లైన్
1276	ప్రైవేట్	మెట్ట	12145	1. మణెమ్మ భర్త లింగమయ్య 2. వి.రుక్కమ్మ భర్త విఠల్ 3. పెదగొల్ల మల్లయ్య తండ్రి యాదయ్య మరియు ఇతరులు నిర్మాణములు: బావి-1
1303	ప్రైవేట్	మెట్ట	11028	1. సురబోయిన బాగయ్య తండ్రి రంగయ్య 2. ఎస్.యాదమ్మ భర్త భూమయ్య 3. ఎస్.పండరి తండ్రి కిష్టయ్య 4. ఎస్.శివమ్మ భర్త బుచ్చయ్య 5. ఎస్.కిష్టయ్య తండ్రి రంగయ్య 6. ఎస్.మొగులయ్య తండ్రి కిష్టయ్య 7. ముత్తంగి పద్మమ్మ భర్త రమణారెడ్డి నిర్మాణములు: మామిడి & పైపులైన్
1305	ప్రైవేట్	మెట్ట	11533	1. పెద్దగొల్ల కవిత భర్త దశరథ 2. సురబోయిన మొగులయ్య తండ్రి లక్ష్మయ్య 3. సురబోయిన చెన్నయ్య తండ్రి వెంకయ్య 4. ముత్తంగి ప్రభావతి భర్త ప్రభాకర్ రెడ్డి నిర్మాణములు: పైపులైన్-3, చింత-1 & వేప-3
1306	ప్రైవేట్	మెట్ట	4249	1. ఎం.పుష్పలత భర్త రాజు
1307	ప్రైవేట్	మెట్ట	2023	1. సురబోయిన కిష్టమ్మ భర్త మొగులయ్య
1309	ప్రైవేట్	మెట్ట	3642	1. డాకూరి అశోక్ తండ్రి కిష్టయ్య 2. షరీఫా భర్త చాంద్ 3. డాకూరి నారాయణ తండ్రి మల్లయ్య 4. డాకూరి అమృత భర్త శంకరయ్య
1311	ప్రైవేట్	మెట్ట	2630	1. ఖాజా మియా తండ్రి మహ్మద్ సాబ్ 2. డాకూరి అమృత భర్త శంకరయ్య నిర్మాణములు: పైపులైన్
1321	ప్రైవేట్	మెట్ట	2428	1. పెద్దగొల్ల మల్లయ్య తండ్రి మల్లయ్య 2. మొహియుద్దీన్ అలీ తండ్రి జహంగీర్ 3. పెద్దగొల్ల పెంటయ్య తండ్రి మల్లయ్య 4. యు.శంకరయ్య తండ్రి చెన్నయ్య 5. ఎన్.ఎల్లయ్య తండ్రి గంగయ్య 6. యు.సత్యనారాయణ తండ్రి గంగయ్య నిర్మాణములు: సమాధి-1 & వేప-2
1322	ప్రైవేట్	మెట్ట	7790	1. పెద్దగొల్ల మల్లయ్య తండ్రి మల్లయ్య 2. మొహియుద్దీన్ తండ్రి జహంగీర్ 3. పి.జి.పెంటయ్య తండ్రి మల్లయ్య నిర్మాణములు: బావి
1323	ప్రైవేట్	మెట్ట	25	1. చిన్న పోచయ్య తండ్రి భూమయ్య మరియు ఇతరులు
1337	ప్రైవేట్	మెట్ట	708	1. సురబోయిన మల్లేశం తండ్రి వెంకయ్య మరియు ఇతరులు
1349	ప్రైవేట్	మెట్ట	202	1. ప్యాట అడివయ్య తండ్రి మల్లయ్య 2. ప్యాట వెంకటేశం తండ్రి మొగులయ్య మరియు ఇతరులు
1352	ప్రైవేట్	మెట్ట	1669	1. పోతుగంటి రాగమ్మ భర్త జగ్గయ్య 2. చిన్నగారి దుర్గయ్య తండ్రి బాగయ్య 3. పోతుగంటి చంద్రమ్మ తండ్రి మల్లయ్య 4. పోతుగంటి దుర్గయ్య తండ్రి బాగయ్య 5. పి.బాగమ్మ భర్త రామయ్య నిర్మాణములు: నీలగిరి-5
1353	ప్రైవేట్	మెట్ట	202	1. బత్తిని అంజయ్య తండ్రి లక్ష్మయ్య (సమాధి-42, చింత-133, వేప-1)
1355	ప్రైవేట్	మెట్ట	4654	1. ప్యాట వెంకటేశం తండ్రి మొగులయ్య 2. ప్యాట భూమయ్య తండ్రి మొగులయ్య 3. ప్యాట శేఖర్ తండ్రి నర్సింహులు 4. ప్యాట నర్సింహులు తండ్రి మల్లయ్య మరియు ఇతరులు నిర్మాణములు: మామిడి-2
1356	ప్రైవేట్	మెట్ట	911	1. పోతుగంటి మల్లయ్య తండ్రి లింగయ్య 2. బాలయ్య మరియు ఇతరులు
1357	ప్రైవేట్	మెట్ట	3035	1. ప్యాట అడివయ్య తండ్రి మల్లయ్య 2. ప్యాట వెంకటేశం తండ్రి మొగులయ్య 3. ప్యాట అంతయ్య తండ్రి లక్ష్మయ్య 4. ప్యాట శేఖర్ తండ్రి నర్సింలు మరియు ఇతరులు నిర్మాణములు: బావి-1, బోరు బావి-1, మామిడి-1, తాడి-1 & అల్ల నేరడి-1
1358	ప్రైవేట్	మెట్ట	1720	1. ప్యాట అడివయ్య తండ్రి మల్లయ్య 2. ప్యాట వెంకటేశం తండ్రి మొగులయ్య 3. ప్యాట అనంతయ్య తండ్రి లక్ష్మయ్య మరియు ఇతరులు
1360	ప్రైవేట్	మెట్ట	2327	1. పి.నారాయణ తండ్రి లక్ష్మయ్య 2. పి.మల్లయ్య తండ్రి పోచయ్య
1361	ప్రైవేట్	మెట్ట	1720	1. బాల వీరప్ప తండ్రి బసప్ప 2. సి.సుందరయ్య తండ్రి నారాయణ 3. సి.రాములు తండ్రి నారాయణ 4. యు.మల్లయ్య తండ్రి పోచయ్య
1362	ప్రైవేట్	మెట్ట	1720	1. సురబోయిన కిష్టమ్మ భర్త కిష్టయ్య (ఒక పైపులైన్)
1363	ప్రైవేట్	మెట్ట	202	1. మాసన్‌గారి లక్ష్మీ భర్త జోగయ్య మరియు ఇతరులు
1366	ప్రైవేట్	మెట్ట	101	1. చెట్టుకింద శ్రీను తండ్రి మల్లయ్య మరియు ఇతరులు
1367	ప్రైవేట్	మెట్ట	1214	1. సురబోయిన మల్లేశం తండ్రి వెంకయ్య 2. ఎస్.చెన్నయ్య తండ్రి వెంకయ్య 3. ఎస్. పెద్దరాములు తండ్రి రంగయ్య మరియు ఇతరులు
1368	ప్రైవేట్	మెట్ట	1821	1. ఎస్.వెంకయ్య తండ్రి నారాయణ 2. సి.శ్రీను తండ్రి మల్లయ్య 3. సి.రాజు తండ్రి యాదయ్య
1369	ప్రైవేట్	మెట్ట	809	1. చెట్టుకింద రాజు తండ్రి యాదయ్య 2. సి.శ్రీను తండ్రి మల్లయ్య
1371	ప్రైవేట్	మెట్ట	708	1. చెట్టుకింద అనసూజ తండ్రి జోగయ్య 2. సి.రాజు తండ్రి యాదయ్య
1373	ప్రైవేట్	మెట్ట	5666	1. ఎస్.లక్ష్మయ్య తండ్రి చెన్నయ్య 2. సి.యాదయ్య తండ్రి పోచయ్య 3. యు.మల్లయ్య తండ్రి పోచయ్య 4. ఎస్.లత భర్త కిషన్ 5. వడ్డే బాలయ్య తండ్రి నర్సయ్య 6. ఎస్.లక్ష్మీ భర్త నర్సింలు 7. వడ్డే నాగమ్మ భర్త బాబయ్య
1374	ప్రైవేట్	మెట్ట	1416	1. నీరుడి క్రిష్ణ తండ్రి అంజయ్య 2. నీరుడి శ్రీనివాస్ తండ్రి అంజయ్య 3. ఆర్.బాలప్ప తండ్రి మానయ్య మరియు ఇతరులు నిర్మాణములు: సమాధి-1
1676	ప్రైవేట్	మెట్ట	5564	1. బీర్ల పాపయ్య తండ్రి అంజయ్య 2. కె.గాలప్ప తండ్రి చెన్నయ్య 3. కె.జోగినాథ్ తండ్రి చెన్నయ్య 4. కె.వెంకటేశం తండ్రి చెన్నయ్య మరియు ఇతరులు చెట్లు: వేప-5
1677	ప్రైవేట్	మెట్ట	9409	5. బీర్ల సంగమ్మ భర్త మల్లయ్య చెట్లు: వేప-5
			163105	
తాలూకా / మండలం: 3. అందోల్				గ్రామం: (4) డాకూర్
257	ప్రైవేట్	మెట్ట	2023	1. చెట్ల నర్సమ్మ భర్త వెంకయ్య 2. భాగయ్య తండ్రి వెంకయ్య
258	ప్రైవేట్	మెట్ట	5261	1. గోనెగారి సుగుణమ్మ భర్త మాణయ్య
259	ప్రైవేట్	మెట్ట	525	1. మహ్మద్ జఫ్ఫార్ తండ్రి 2. ఆకుల రజని భర్త మల్లేశం
263	ప్రైవేట్	మెట్ట	3420	1. ఇందూరి రామమ్మ భర్త గంగయ్య 2. పి.సరస్వతి భర్త మల్లేశం
264	ప్రైవేట్	మెట్ట	6475	1. తలారి భూమయ్య తండ్రి వెంకయ్య 2. తలారి పోచయ్య తండ్రి రామయ్య
265	ప్రైవేట్	మెట్ట	4249	1. పెర్ల భాగయ్య తండ్రి లక్ష్మయ్య
267	ప్రైవేట్	మెట్ట	7183	1. ఇందూరి బలరాం తండ్రి గంగయ్య 2. ఇందూరి రామయ్య తండ్రి సీతయ్య 3. ఇందూరి దుర్గయ్య తండ్రి రామయ్య 4. ఇందూరి క్రిష్ణ తండ్రి పాపయ్య 5. ఇందూరి సుగుణ భర్త వీరయ్య 6. ఇందూరి వీరయ్య తండ్రి వీరయ్య 7. ఇందూరి యాదయ్య తండ్రి అడివయ్య 8. ఇందూరి పెంటయ్య తండ్రి రామయ్య 9. ఇందూరి యాదమ్మ భర్త రామయ్య 10. ఇందూరి సుశీల భర్త విఠల్ 11. ఇందూరి శివమ్మ భర్త చెన్నయ్య
268	ప్రైవేట్	మెట్ట	51	1. ఇందూరి సుశీల భర్త విఠల్
269	ప్రైవేట్	మెట్ట	1619	1. శామమ్మ భర్త మొగులయ్య 2. గౌండ్ల ఊషయ్య తండ్రి లక్ష్మయ్య 3. జి.పోచమ్మ భర్త జి.చిన్ని మొగులయ్య
291	ప్రైవేట్	మెట్ట	3136	1. సుగ్రీవ తండ్రి వీరయ్య 2. వీరయ్య తండ్రి వీరయ్య 3. ఇందూరి స్వరూప తండ్రి నర్సిములు
275	ప్రైవేట్	మెట్ట	5463	1. సుగ్రీవ తండ్రి వీరయ్య 2. చివంగల తండ్రి శంకరయ్య 3. చెంగ రత్నయ్య తండ్రి పోచయ్య 4. ఐ. సుగ్రీవ తండ్రి వీరయ్య
276	ప్రైవేట్	మెట్ట	2586	1. సంతనోళ్ల సంజీవయ్య తండ్రి కిష్టయ్య 2. కంసాన్‌పల్లి పార్వతమ్మ భర్త వీరయ్య 3. అబ్బ రవి తండ్రి దుర్గయ్య
277	ప్రైవేట్	మెట్ట	6273	1. కంసాన్‌పల్లి దుర్గమ్మ భర్త మొగులయ్య 2. పర్వయ్య తండ్రి మల్లయ్య 3. బి. దుర్గయ్య తండ్రి పోచయ్య
283	ప్రైవేట్	మెట్ట	2833	1. కంసాన్‌పల్లి కిష్టయ్య తండ్రి నారాయణ 2. కంసాన్‌పల్లి అంతమ్మ భర్త మల్లయ్య 3. కంసాన్‌పల్లి మొగులయ్య తండ్రి దేవయ్య
282	ప్రైవేట్	మెట్ట	7891	1. నల్లోల్ల యాదయ్య తండ్రి మాణయ్య 2. చేవెళ్ల దేవణమ్మ భర్త చెన్నయ్య 3. ఎ. మొగులమ్మ భర్త ఊశయ్య 4. చేవెళ్ల చెన్నయ్య తండ్రి పెంటయ్య 5. బుర్రి బుర్రయ్య తండ్రి వెంకయ్య 6. గొంగుల్ల బాలయ్య తండ్రి లక్ష్మయ్య 7. ఆర్. చెనమ్మ భర్త చెన్నయ్య
279	ప్రైవేట్	మెట్ట	7689	1. బత్తిని వీరయ్య తండ్రి దుర్గయ్య 2 నక్క మల్లయ్య తండ్రి కిష్టయ్య 3. బత్తిని అంజయ్యతండ్రి దేవయ్య 4. రంగంపేట లక్ష్మయ్య తండ్రి మల్లయ్య
280	ప్రైవేట్	మెట్ట	1518	1. మొగులయ్య తండ్రి చెన్నయ్య 2. కంసాన్‌పల్లి మల్లయ్య తండ్రి మల్లయ్య 3. కె. దేవయ్య
163	ప్రైవేట్	మెట్ట	911	1. కల్లెపల్లి కిష్టమ్మ భర్త సాయిలు
162	ప్రైవేట్	మెట్ట	15479	1. రోయ చెన్నమ్మ తండ్రి అంజయ్య 2. రోయ పెద్దయ్య తండ్రి జోగయ్య 3. ఎస్. గంగమ్మ భర్త మల్లయ్య 4. రంగంపేట సత్యం తండ్రి బాలయ్య 5. మాసన్‌పల్లి పండరి తండ్రి చెన్నయ్య 6. కంసాన్‌పల్లి లక్ష్మయ్య తండ్రి మల్లయ్య 7. కంసాన్‌పల్లి మల్లమ్మ భర్త నారాయణ 8. కె. చెన్నయ్య తండ్రి వీరయ్య
311	ప్రైవేట్	మెట్ట	1878	1. కంసాన్‌పల్లి అంతమ్మ భర్త మల్లయ్య
312	ప్రైవేట్	మెట్ట	13810	1. కె. సత్యనారాయణ తండ్రి దేవయ్య 2. కె. కిష్టమ్మ భర్త చెన్నయ్య
314	ప్రైవేట్	మెట్ట	2630	1. అత్కూరి ఖాజమ్మ భర్త బాగయ్య
315	ప్రైవేట్	మెట్ట	1315	1. పీర్ల కమలాకర్ తండ్రి మొగులయ్య
316	ప్రైవేట్	మెట్ట	2226	1. అబ్బ మల్లమ్మ భర్త విఠల్
317	ప్రైవేట్	మెట్ట	8094	1. సందీప్ రెడ్డి తండ్రి కిష్ట రెడ్డి
321	ప్రైవేట్	మెట్ట	17401	1. పీర్ల కమలాకర్ తండ్రి మొగులయ్య 2. సాయి కృష్ణ తండ్రి మొగులయ్య 3. పీర్ల లలితమ్మ భర్త కిష్టయ్య
529	ప్రైవేట్	మెట్ట	1821	1. గోపాల్ తండ్రి యాదయ్య
531	ప్రైవేట్	మెట్ట	1821	1. అబ్బ సత్యం తండ్రి మల్లయ్య
532	ప్రైవేట్	మెట్ట	20031	1. బంటు సత్యనారాయణ తండ్రి బీరప్ప 2. గ్రామపంచాయతీ రోడ్డు 3. బంటు సత్యనారాయణ తండ్రి బీరప్ప 4. అందోల్ రత్నమ్మ భర్త నాగయ్య 5. అందోల్ లలిత భర్త భూషణం 6. అందోల్ సంజీవులు తండ్రి లక్ష్మయ్య 7. గొనగరి నర్సయ్య తండ్రి శివయ్య 8. గొనగరి సుగుణమ్మ భర్త మానయ్య 9. గొన్నగారి పాపమ్మ భర్త లామయ్య 10. అత్కూరి దుర్గయ్య తండ్రి రామయ్య
525	ప్రైవేట్	మాగాణి	202	1. పర్వీణ్ సుల్తాన భర్త గౌసిద్దిన్ 2. గ్రామపంచాయతీ రోడ్డు నిర్మాణాలు: బోరు 1
617	ప్రైవేట్	మాగాణి	3541	1. సత్యనారాయణ తండ్రి బీరప్ప
618	ప్రైవేట్	మాగాణి	2529	1. పి. నరేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 2. పి. సురేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి
620	ప్రైవేట్	మాగాణి	202	1. పి. మహేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 2. పి. సురేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి
621	ప్రైవేట్	మాగాణి	3946	1. పి. సురేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 2. నరేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 3. మహేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి
622	ప్రైవేట్	మాగాణి	3237	1. పి. సురేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 2. నరేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 3. మహేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి
623	ప్రైవేట్	మాగాణి	1416	1. పి. సురేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 2. మహేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి
624	ప్రైవేట్	మాగాణి	3946	1. పి. సురేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి 2. నరేందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి
625	ప్రభుత్వ	మెట్ట	5564	కుంట
628	ప్రైవేట్	మాగాణి	101	1. ప్రభుగారి జనార్దన్ రెడ్డి తండ్రి రాం రెడ్డి
633	ప్రైవేట్	మెట్ట	4351	1. పి. రాకేష్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి
649	ప్రైవేట్	మెట్ట	12240	1. దుడిల రామక్రిష్ణ తండ్రి గోపాల్ రావు 2. మరియమ్మ భర్త రాములు 3. బి. మణెమ్మ భర్త ఆగమయ్య
678	ప్రైవేట్	మెట్ట	1363	1. అర్జునయ్య తండ్రి అడవయ్య 2. కాలువ 3. యర్రం శాంతమ్మ భర్త బాగయ్య 4. అర్జునయ్య తండ్రి అడవయ్య 5. కాలువ 6. అర్జునయ్య తండ్రి అడవయ్య 7. యెర్రం బాలయ్య తండ్రి దేవయ్య 8. వై. మల్లేశం తండ్రి బాగయ్య 9. వై. నర్సయ్య తండ్రి బాగయ్య 10. వై. పోచయ్య తండ్రి బాగయ్య 11. యెర్రం ఎల్లమ్మ భర్త భాగయ్య చెట్లు: వేప-3
679	ప్రైవేట్	మెట్ట	953	ఎస్.వెంకటేశ్వర్లు తండ్రి మంగేశ్వర్ రావు
			199203	
తాలూకా / మండలం : 3. అందోలు				గ్రామం : (5) యెర్రారం
270	ప్రైవేట్	మెట్ట	9312	1. అగనొల్ల మల్లయ్య తండ్రి ఆగమయ్య 2. రాములమ్మ భర్త గోపాల్ రెడ్డి 3. లక్ష్మమ్మ భర్త ప్రభాకర్ రెడ్డి నిర్మాణాలు: బోర్లు 3
274	ప్రైవేట్	మెట్ట	8358	1. కలాలి అంజ గౌడ్ తండ్రి దుర్గా గౌడ్ 2. కలాలి శ్రీనివాస్ గౌడ్ తండ్రి మొగుల గౌడ్ 3. కలాలి హన్మ గౌడ్ తండ్రి కిష్టా గౌడ్ 4. మాసంగరి సాయి రెడ్డి తండ్రి రాం క్రిష్ణా రెడ్డి
2	ప్రైవేట్	మెట్ట	2342	1. జి. పెంటమ్మ భర్త మోహన్ రెడ్డి 2. సి. పట్లోళ్ళ మోహన్ రెడ్డి తండ్రి గోవింద్ రెడ్డి
3	ప్రైవేట్	మెట్ట	6770	1. కలాలి శ్రీనివాస్ గౌడ్ తండ్రి మొగుల్ గౌడ్ 2. పట్లోళ్ళ నాగమణి భర్త దుర్గా రెడ్డి
598	ప్రైవేట్	మెట్ట	2307	1. కలాలి హన్మ గౌడ్ తండ్రి కిష్టా గౌడ్ 2. కలాలి స్వర్ణ లత భర్త హన్మ గౌడ్ 3. కలాలి సాకేత్ గౌడ్ తండ్రి హన్మ గౌడ్ 4. కలాలి స్వరూప భర్త జెన్నా గౌడ్ 5. కలాలి కిష్టమ్మ భర్త నర్సింహ గౌడ్
596	ప్రైవేట్	మెట్ట	1067	1. బోయిని చంద్రమ్మ భర్త మానయ్య
600	ప్రైవేట్	మెట్ట	607	1. బట్ట కంసమ్మ భర్త మల్లయ్య
			30763	
తాలూకా / మండలం : 3. అందోలు				గ్రామం : (6) రాంసాన్‌పల్లి
271	ప్రైవేట్	మెట్ట	2125	1. దేవరశెట్టి సరిత భర్త గణేష్ 2. శ్రీనివాస రెడ్డి తండ్రి రాం రెడ్డి
273/1 273/2	ప్రైవేట్	మెట్ట	1428	1. శ్రీనివాస రెడ్డి తండ్రి రాం రెడ్డి 2. మల్‌రెడ్డి మాలతి భర్త ప్రభాకర్ రెడ్డి 3. కె. క్రిష్ణ తండ్రి పోచయ్య నిర్మాణాలు: ఫెన్సింగ్ రాళ్ళు -114, షెడ్, బావి-1, చింత-1 & మామిడి- 52
275	ప్రైవేట్	మెట్ట	1269	1. మల్‌రెడ్డి మాలాతి భర్త ప్రభాకర్ రెడ్డి 2. ఎస్.సూర్య భర్త క్రిష్ణా రెడ్డి 3. ఎస్. అర్చన భర్త నరేందర్ రెడ్డి
356	ప్రైవేట్	మెట్ట	3339	1. మాలెపల్లి నరేందర్ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి 2. వీరెల్లి కొమరా రెడ్డి తండ్రి మల్లా రెడ్డి
382	ప్రైవేట్	మాగాణి	405	1. సార నరేష్ కుమార్ తండ్రి కిషోర్ కుమార్
389	ప్రైవేట్	మాగాణి	3946	1. ఉప్పు లలిత తండ్రి చంద్రప్ప
280	ప్రైవేట్	మెట్ట	5275	1. ఎస్. అర్చన భర్త నరేందర్ రెడ్డి 2. అబ్దుల్ హమీద్ తండ్రి అజీముద్దిన్ నిర్మాణాలు: ఫెన్సింగ్ రాళ్ళు 123 & మామిడి 145
345	ప్రైవేట్	మెట్ట	1556	1. కాశినాత్ తండ్రి భూమలింగం
337	ప్రైవేట్	మెట్ట	749	1. కీ॥ అక్తర్ హుస్సేన్ తండ్రి కాజం హుజ్జన్ 2. మహ్మద్ జావీద్ తండ్రి ఎండి. అక్తర్ హుస్సేన్
460/2	ప్రైవేట్	మెట్ట	4105	1. ఎండి. అలీముద్దిన్ అస్రఫ్ తండ్రి లతీఫుద్దిన్ 2. ఎండి. అలీముద్దిన్ తండ్రి లతీఫుద్దిన్
457	ప్రైవేట్	మెట్ట	1722	1. చాకలి కిష్టయ్య తండ్రి పండారి (బోరు-1)
			25919	
వెరశి మొత్తం			629008.00	

సం/- రాజేష్ గుప్తా, డిప్యూటీ సెక్రటరీ
[F.No. NHAI/PIU-HYD/ NH-161/S-N-A/GC/1/2016]

సం/- డా॥డి. శ్రీనివాస్ రెడ్డి
Revenue Divisional Officer/
Compentent Authority
for LA, NH.161, NHAI Sangareddy

రూ. 25 లక్షల గంజాయి స్వాధీనం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: విశాఖపట్టణం జిల్లా నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్న రెండు వాహనాలను సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 25 లక్షల వరకు ఉంటుందని మెదక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కెఎబి శాస్త్రి తెలిపారు. స్కార్పియో వాహనంలో గంజాయి రవాణా అవుతున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో జహీరాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మిద్దె అశోక్‌తో పాటు సంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అధికారి చంద్రయ్య, ఎఇఎస్ గాయత్రితో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్లు రమేష్‌రెడ్డి, మోహన్, ఎస్‌ఐలు సుభాష్, ఖాజామియా, చంద్రశేఖర్‌లు ఝరా సంఘం సమీపంలోని ఎల్గోయి గ్రామ శివార్లలో మంగళవారం సాయంత్రం నుంచి కాపు కాశారు. రాత్రి పొద్దుపోయిన తర్వాత అనుమానాస్పదస్థితిలో వస్తున్న స్కార్పియోను ఆపేందుకు ప్రయత్నించగా అందులో వారు వాహనాన్ని నిలిపి వేసి చీకట్లో తప్పించుకుపోయారు. స్కార్పియోతో పాటు ద్విచక్ర వాహనంపై వస్తున్న వారు కూడా వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయారు. అనంతరం సోదా చేయగా దాదాపు 120 కిలోల ఎండు గంజాయి బయట పడింది. పట్టుబడ్డ వాహనాల నంబర్ల ఆధారంగా నిందితులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

దేశ రాజధానిలో తెలుగు సౌరభాలు

● ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : దేశ రాజధానిలో తెలుగు సౌరభం వెల్లివిరిసింది. ఆదిలీలా ఫౌండేషన్, టీమ్ ఏపీ భవన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో మాతృ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బహు భాషాతనాన్ని, భాషా - సాంస్కృతిక భిన్నత్వాన్ని గుర్తించేందుకు, అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా ఫిబ్రవరి 21వ తేదీన మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అంబేద్కర్ ఆడిటోరియంలో విభాగాల వారీగా నిర్వహించిన కార్యక్రమాల్లో తెలుగు వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒక నిమిషం పాటు పూర్తిగా తెలుగులో మాట్లాడడం, ఒక నిమిషంలో తెలుగు కవితలు, ఒక నిమిషం తెలుగులో హాస్య గుళికలు, మూడు నిమిషాలు తెలుగులో వక్తృత్వ పోటీలు, తెలుగులో పర్యాయ పదాలు, తెలుగు పద్యాల పోటీలు... ఇలా అంశాల వారీగా నిర్వహించిన పోటీల్లో అనేక మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన వారు బహుమతులు అందజేశారు. పర భాష మోజులో మాతృ భాషను మర్చిపోతున్న వారి కోసం ప్రతి ఏడాదీ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వహకులు ఆదినారాయణ తెలిపారు.

'ఢిల్లీ సీఎస్‌పై దాడి సరికాదు'

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై ఈనెల 20న జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. అర్ధరాత్రి సమయంలో ఢిల్లీ సీఎం నివాసంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎదుటే ఇంతటి ఘాతుకం జరగడం ఆందోళనకరమని ఐఏఎస్ అధికారుల సంఘం వ్యాఖ్యానించింది. అత్యున్నత స్థాయిలో రాజకీయ నేతల స్వార్ధపు ప్రయోజనాల కోసమే అనైతిక డిమాండ్లను ప్రశ్నించినందుకే ఈ దాడి జరిగిందని ఐఏఎస్‌ల సంఘం పేర్కొంది. ఈ సందర్భంగా 1949 అక్టోబర్ 10న రాజ్యాంగ సభలో సర్దార్ పటేల్ చెప్పిన మాటలను ఈ సంఘం ప్రస్తావించింది. మీరు సమర్ధవంతమైన అఖిల భారత సర్వీసును కావాలనుకుంటే స్వేచ్ఛగా సలహాలను అనుమతించాలని సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో ఢిల్లీ ప్రభుత్వ అధికారుల మూడ అసోసియేషన్లకు బలమైన సంఘీభావం, మద్దతును వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తెలిపింది.

హిందుయేతర ఉద్యోగులను తొలగించొద్దు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) పరిధిలోని దేవాలయాల వెలుపల విధులు నిర్వహిస్తున్న హిందూయేతరులను ఉద్యోగాల నుంచి తొలగించొద్దని తితిదే ను హైకోర్టు తితిదే ను ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఇతర మతాలకు చెందిన వారిని ఉద్యోగాల్లో కొనసాగించాలని తితిదే కార్యనిర్వహణాధికారి(ఈవో)ను ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. తితిదే జారీ చేసిన షోకాజ్ నోటీసులకు వివరణ ఇవ్వాలని ఆ ఉద్యోగులను ఆదేశించిన హైకోర్టు వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించింది. అయితే తితిదే ఈవో జారీ చేసిన షోకాజ్ నోటీసుల చట్టబద్ధతను తర్వాత పరీక్షిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు ప్రతివాదులందరినీ ఆదేశించింది..ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ కె.విజయలక్ష్మి తో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

తెలుగు,ఆంగ్లంలో పీఈటీ ప్రశ్నాపత్రం

● టీఎస్‌పీఎస్సీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,ఆంధ్రప్రభ : ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ)వ్యవహారంలో పీఈటీ అభ్యర్థులకు ప్రశ్నపత్రాన్ని తెలుగుతో పాటు ఆంగ్ల భాషలో భాషలో కూడా ముద్రించి ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీఎస్ పీఎస్సీ) ను హైకోర్టు ఆదేశించింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎమ్మెస్ రామచంద్రరావు బుధవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 28న నిర్వహించనున్నటీఆర్‌టీ పరీక్షలో పీఈటీ తెలుగు మీడియం అభ్యర్థులకు తెలుగుతో పాటు ఇంగ్లీషులో కూడా ప్రశ్నపత్రం ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ నల్గొండ జిల్లాకు చెందిన కె.వెంకటరమణ తోపాటు మరో ముగ్గురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పిటిషనర్ల తరపున న్యాయవాది బి.రమేశ్ వాదనలు వినిపిస్తూ ..పీఈటీ సిలబస్ ఆంగ్లంలో ఉందన్నారు. ప్రశ్నలను తెలుగు భాషలో మాత్రమే ఇస్తే అర్థం చేసుకోవడానికి అభ్యర్థులు ఇబ్బందులు పడే అవకాశముందన్నారు. గతంలో నిర్వహించిన పరీక్షల్లో ప్రశ్న పత్రాన్ని రెండు భాషల్లో ముద్రించి ఇచ్చారని తెలిపారు. న్యాయవాది తెలిపిన వివరాల్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి పీఈటీ ప్రశ్నపత్రాన్ని రెండు భాషల్లో ముద్రించి ఇచ్చేలా చూడాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

వాతావరణ మార్పుల వల్లే వడగాలులు

● జాతీయ స్థాయి సదస్సులో నిపుణులు

అమరావతి ఆంధ్రప్రభ: వాతావరణంలో అప్పటికపుడు ఏర్పడే మార్పుల వల్ల వడగాలుల తీవ్రత ప్రభావం ఉంటుందని, ఇది గాలిలో తేమపై కూడా ప్రభావం చూపుతుందని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. వడగాలులపై సంసిద్ధత, ఉపశమన చర్యలు అనే అంశంపై విజయవాడ బందరురోడ్‌లోని ఒక హోటల్‌లో బుధవారం సదస్సు జరిగింది. జాతీయ విపత్తుల నివారణ సంస్థ సభ్యుడు ఆర్‌కె జైన్ సదదస్సును ప్రారంభించారు. ఈ సదస్సుకు 17 రాష్ట్రాల నుంచి వాతావరణశాఖ నిపుణులు, విపత్తుల నివారణ సంస్థ బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌కె జైన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సంభవించేవడగాలులు, ముందస్తు ఉపశమన చర్యలపై తీసుకోవాల్సిన చర్యలను అధ్యయనం చేసి వాటి ఉత్తమ విధానాలు దేశంలో అమలు చేయడానికి ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో జాతీయ విపత్తుల నివారణ సంస్థ సభ్యుడు ఆర్.కె.జైన్ ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించాక ఆయన మాట్లాడుతూ వడగాలులపై 2015వ సంవత్సరంలో జపాన్‌లోని సెండాయ్‌లో నిర్వహించిన సదస్సుకు 175 దేశాల సభ్యులు హాజరై చర్చించడం జరిగిందన్నారు. ఈ సదస్సులో భారతదేశ ప్రతినిధులు పాల్గొని జాతీయ ప్రణాళికను ఇందులో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రపంచ దేశాలలో వడగాలులపై అవలంభిస్తున్న విధా నాలను పరిశీలించి మన దేశంలో అవలంభించే కార్యాచరణను తగిన విధంగా అమలు పరచాలన్న ఉద్దేశ్యంతో ఈ రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టీఆర్టీ పరీక్షలు యథాతథం

● వదంతులు నమ్మవద్దు

● హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

● త్వరలో 3599 పోస్టులు నోటిఫికేషన్లు

● టిఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉపాధ్యాయ నియామక పరీక్షలపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని... టిఆర్‌టి పరీక్షలు యథాతథంగా జరుగుతాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఆచార్య ఘంటా చక్రపాణి స్పష్టం చేశారు. సీజీజీలో తప్పిదాల వలన హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌లో కొన్ని సమస్యలు తలెత్తాయని, వాటిని గుర్తించి వెంటనే సరిచేశామని చెప్పారు. 23 వ తేదిన జరిగే పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. బుధవారం ఆయన టిఎస్‌పిఎస్సీ కార్యాలయంలో కమిషన్ కార్యదర్శి వాణిప్రసాద్, సభ్యురాలు చంద్రావతి, సభ్యులు సి విఠల్, రాజేందర్, వివేక్ తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు సంబంధించి 9500 మందికిపైగా తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు. అందులో వేల మంది తెలుగు స్కూల్ అసిస్టెంట్ల పరీక్షలకు హాజరయ్యే వారు ఉన్నారని చెప్పారు. టిఆర్‌టికి సంబంధించిన పరీక్షలను సెషన్ల వారీగా 48 పరీ క్షలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఎస్‌జిటి 2 పరీక్షలు, స్కూల్ అసిస్టెంట్ గణితం, బయాలజీ తప్ప మిగిలిన అన్ని పరీక్షలను కంప్యూటర్ బేస్ట్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్‌టి) పద్ధతిలో ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్టు స్పష్టం చేశారు. తద్వారా ఫలితాలను వేగవంతంగా ఇవ్వడానికి అవకాశం ఉంటుందని, పరీక్ష పారదర్శకంగా జరిగే అవకాశాలు ఉంటాయన్నారు.

సీబీఆర్‌టి పరీక్షలకు కేంద్రాలను హైదరా బాద్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన నాలుగు జిల్లాలకు చెందిన వారిని దగ్గరలోని జిల్లాల్లో, హెచ్‌ఎండీఏ పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో వేశామన్నారు. అయితే సీజీజీ వారు తాము సూచించిన విధంగా హాల్ టికెట్లను జారీ చేయలేదని అందుకే మొదట జారీ చేసిన వాటిని ఆపేసి తరువాత సరిచేసి హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం ఇచ్చామన్నారు. ఉద్యోగాల భర్తీకి సమయం పడుతుందన్నారు. తమకు ప్రభుత్వం పంపిన ఉద్యోగాల పోస్టులు 30,618 ఉండగా వాటిలో 3599 పోస్టులకు ఇండెంట్ పంపించకపోవడంతో నోటిఫికేషన్లు జారీ చేయలేదని అన్నారు. త్వరలోనే వాటికి సంబంధించిన ఇండెంట్లు రాగానే రెవిన్యూ, ఎక్సైజ్ శాఖల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేస్తామని స్పష్టం చేశారు. టిఆర్‌టి పరీక్షలు ముగిసిన తరువాత వాయిదా పడిన గురుకుల డిగ్రీ, జూనియర్ కాలేజీల లెక్చరర్ పోస్టుల పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేస్తామని చక్రపాణి తెలిపారు.

క్యాన్సర్ రోగులకు 'టాటా' సేవలు




హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర వ్యాప్తంగా 8 క్యాన్సర్ స్క్రీనింగ్ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచనలో ఉంది. దీనికి అవసరమైన సాంకేతిక, పరికర, ఇతర అవసరమైన సహకారాలను టాటా ట్రస్టు నుంచి తీసుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి తో టాటా ట్రస్ట్ ప్రతినిధులు సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో సమావేశమయ్యారు. చాలా అంశాల మీద వారు మంత్రితో చర్చించారు.

క్యాన్సర్ వైద్య పరీక్షలు, చికిత్సకు సంబంధించి తమ సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడానికి టాటా ట్రస్ట్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. సాంకేతిక పరికరాల పరంగా ఇతరత్రా అవసరమైన సహాయ, సహకారాన్ని అందిస్తామని ఆ సంస్థ ప్రతినిధులు మంత్రితో తెలిపారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి అపెక్స్ సెంటర్‌గా రాష్ట్రంలో 8 కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్టు తెలిపింది. ఆదిలాబాద్, రిమ్స్, వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ, మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీ పరిధుల్లో ఒక్కొక్కటి ఖమ్మం, కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 8 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ధారించారు. విధి, విధానాలు ఖరారైతే రాష్ట్రంలో క్యాన్సర్ పరీక్షలు, చికిత్సలు తొందరగా జరిగే అవకాశముందని వారు మంత్రితో పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో కేవలం ఎంఎన్‌జే ఆస్పత్రిలోనే పరీక్షలు, చికిత్సలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారి, ఎన్‌హెచ్‌ఎం చీఫ్ ప్లానింగ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, టాటా ట్రస్ట్ ప్రతినిధులు శ్రీనివాస్, అభిషేక్, మృణాళిని తదితరులు పాల్గొన్నారు.

వేగం ప్రాణం తీసింది

● రోడ్డు ప్రమాదంలో 9 మంది దుర్మరణం ● కనిమెట్ట జాతీయ రహదారిపై ఢీకొన్న రెండు కార్లు ● అతి వేగమే ప్రమాదానికి కారణం





ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కార్లు... మృతులు

మహబూబ్‌నగర్, ప్రభన్యూస్ బ్యూరో : రెప్పపాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తొమ్మిది మంది ప్రాణాలను బలిగొనగా.. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. ఈ విషాధ ఘటన వనపర్తి జిల్లా , కొత్తకోట మండలం కనిమెట్ట వద్ద బుధవారం ఉదయం చోటు చేసుకుంది.

కడప జిల్లా కేంద్రానికి చెందిన సూరిబాబు (52) 20 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి దిండులు తయారు చేయించి అమ్మకం సాగిస్తు సరూర్‌నగర్ మండలం బడంగ్‌పేటలో ఉంటున్నాడు. ఇతడికి అనంతపురం జిల్లా, పూలకుండ్ల మండలం, మేకల చెరువు గ్రామానికి చెందిన రాజమ్మ ఆలియాస్ రాజేశ్వరి కూతురు సునితతో (20)ఏళ్ల క్రితం వివాహం జరిగింది. సూరిబాబు, సునిత దంపతులకు మౌనిక, కల్పన అనే ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మౌనికకు వివాహం కాగా కల్పనకు సంబంధాలు వెతుకుతున్నారు. మంగళవారం కర్నూల్ జిల్లా, కల్లూరులో సూరిబాబు మేనత్త ప్రసూన మనవడు సాయి వివాహ వేడుకకు హాజరయ్యారు. బంధువులతో రోజంతా ఆనందంగా గడిపి బుధవారం ఉదయం ఆరు గంటలకు సొంత రెనార్డ్‌పల్స్ వాహనం టీఎస్ 08 ఈక్యూ 8108లో సూరిబాబు, సునిత, కల్పన, రాజమ్మ, ప్రసూనలు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం కొత్తకోట మండలం కనిమెట్ట వద్దకు చేరుకోగానే హైదరాబాద్ నుంచి వస్తున్న కారు టీఎస్ 08 యూఏ 3801వేగంగా వస్తూ అదుపు తప్పి రోడ్డు ఆవతలి వైపునకు వచ్చి సూరిబాబు కుటుంబం ప్రయాణిస్తున్న కారును ఢీ కొట్టింది. గోపన్‌పేట గ్రామానికి చెందిన బీరప్ప (24)ఆ కారును నడుపుతున్నాడు. తొందరగా గమ్యస్థానం చేరుకోవాలనే ఆత్రుతలో వాహనాన్ని మితిమీరిన వేగంతో నడుపుతూ కొత్తకోట మండలం కనిమెట్ట వద్దకు చేరుకోగానే అదుపు తప్పి అవతలివైపుకు వెళ్లింది.

రెండు వాహనాలు మితిమీరిన వేగంతో ఢీ కొనడంతో రెండు వాహనాలు నుజ్జునుజ్జుయ్యాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో సూరిబాబు, ప్రసూన, రాజమ్మ, బీరప్ప, అంజనేయులు, రాజు, మల్లేష్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయాపడిన సునిత, కల్పన, నరేష్, మొగులయ్యలను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ ఆసుపత్రికి తరలించగా అక్కడ సునిత, నరేష్‌లు మృతి చెందారు. కల్పన, మొగులయ్యల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్‌కు తరలించారు.

చెరువులో పడి ముగ్గురు విద్యార్థులు మృతి



వరంగల్, ప్రభన్యూస్ బ్యూరో : స్నేహితుని వివాహానికి హాజరైన ముగ్గురు విద్యార్థులు చెరువులో ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఇద్దరు బీటెక్ విద్యార్థులు కాగా, మరొకరు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. మృతులంతా వరంగల్ అర్బన్ జిల్లాలోని కొత్తవాడ ప్రాంతానికి చెందినవారు. వరంగల్ రూరల్ జిల్లా, శాయంపేట మండలం మాందారిపేటలో బుధవారం ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు నిమ్మల రమేష్ కుమార్తె వివాహం జరిగింది. పెళ్లి కుమారుడు తరపున వరంగల్ నుంచి అతని స్నేహితులు వివాహానికి హాజరైనారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఆలేటి సునీల్, రంగు సాయి కృష్ణ దేవులపల్లి వంశీ గ్రామ సమీపంలో ఉన్న గోగుంటా చెరువులో ఈతకు వెళ్లారు. ఆ ముగ్గురికి ఈత రాకపోవడంతో చెరువులో మునిగిపోయారు. తొలుత దేవులపల్లి వంశీ చెరువులో ఈతకు దిగాడు. తర్వాత వంశీ వెళ్లి మునిగిపోయాడు. సాయి కృష్ణ స్నేహితుడ్ని కాపాడేందుకు చెరువులోకి దిగి మునిగిపోయాడు. వీరిద్దర్ని కాపాడే ప్రయత్నంలో సాయికృష్ణ మృతిచెందారు. ఒడ్డున ఉన్న ఇతర స్నేహితులు బంధువులకు సమాచారం ఇవ్వడంతో చెరువు వద్దకు చేరుకుని ఆ ముగ్గుర్ని బయటకు తీశారు. ఆలేటి స్వామి విజయ దంపతుల కుమారుడైన సునీల్ (19), దేవులపల్లి సురేష్ అరుణ కుమారుడు వంశీ (19)లు నర్సంపేటలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఇంజనీరింగ్ చదువుతున్నారు. రంగు సునీత మార్కెండయల కుమారుడైన సాయికృష్ణ (17) హన్మకొండలోని భద్రకాళి కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. సమాచారం అందుకున్న వెంటనే పరకాల ఏఎస్పీ సుదీంద్ర, శాయంపేట తహసీల్దార్ వెంకట భాస్కర్, సీఐ సాదుల్లాబాబలు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు.

చిన్నారిని చితకబాదిన టీచర్

విద్యార్థి సంఘాల ఆందోళన



పటాన్‌చెరు, ప్రభ న్యూస్ : చిన్నారిని టీచర్ చితకబాదిన సంఘటన పటాన్‌చెరు పట్టణంలో చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు శాంతినగర్ కాలనీలో ఉన్న మంజీరా హైస్కూల్లో ముత్తంగి గ్రామానికి చెందిన శేఖర్ కుమార్తె పుష్పాంజలి యూకేజీ చదువుతోంది. మంగళవారం పుష్పాంజలి అల్లరి చేసిందంటూ వీపుపై టీచర్ చితకబాదింది. సాయంత్రం ఇంటికి వెళ్ళిన పుష్పాంజలిని గమనించిన తల్లి వివరాలు తెలుసుకుంది. వృత్తి రీత్యా డ్రైవర్ అయిన శేఖర్ మంగళవారం రాత్రి పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనను తెలుసుకున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు, నవ భారత్ నిర్మాణ్ యువసేన సభ్యులు బుధవారం పాఠశాల, టీచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈఓకు ఆ ఫిర్యాదు చేశాయి. ఎంఈఓ హైస్కూల్‌ను సందర్శించి సంఘటనపై విచారణ చేపట్టారు.

ఎస్సీ నిధుల దారిమళ్లింపు సహించం

● మూడు నెలలకోసారి సమీక్ష ● అధికారులతో ఎస్సీ కమిషన్ చైర్మన్ కటారియా




హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఎస్సీలకు కేటాయించిన నిధులను దారి మళ్లిస్తే ఇకపై సహించే ప్రసక్తిలేదని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ రామ్‌శంకర్ కటారియా అన్నారు. ప్రతి మూడు నెలలకోసారి సమీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయకపోవడం సరికాదని వ్యాఖ్యానించింది. జిల్లా స్థాయిల్లో కూడా కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో దళితుల ప్రగతి, దాడులు, లైంగిక హింస, బడ్జెట్ కేటాయింపులు, నిధుల వ్యయంపై రామ్ శంకర్ కటారియా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషీ, డీజీపీ మహేందర్‌రెడ్డితో పాటు 36 శాఖలకు చెందిన ముఖ్య కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పథకాల వారిగా కటారియా సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీసుల హింసపై ఆయన ఘాటుగా హెచ్చరిక చేసినట్లు తెలిసింది. సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులను హింసించిన ఎస్పీపై చర్యలు తీసుకోకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిషన్ సభ్యుడు కె రాములు ఘటనా ప్రదేశానికి వెళ్లి వాస్తవాలు సేకరించి ఎస్పీపై చర్య తీసుకోవాలని కోరినప్పటికీ స్పందించకపోవడం పోలీస్ శాఖ నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తోందన్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడంతో సికింద్రాబాద్‌కు చెందిన సాయిదీప, మారేడ్‌పల్లికి చెందిన సంధ్యారాణి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటన లను తీవ్రంగా పరిగణించాలని కోరారు.

ఈ సందర్భంగా ఆర్థిక శాఖ కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత నిధుల వినియోగంలో లోపాలను ఈ సందర్భంగా కటారియా ఎత్తిచూపారు. మురుగు కాల్వల్లో పడి కార్మికులు చనిపోతున్న సంఘటనలను ఆషామాషీగా తీసుకోరాదని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములను సేకరించడంపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిధుల వినియోగం, కేసుల నమోదు, పరిహారం చెల్లింపు తదితర లోటుపాట్లను సవరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని సీఎస్ , డీజీపీ హామీ ఇచ్చారు.

బ్యాంకుల్లో మోసాలపై సీబీఐ విచారణ

ప్రధానికి కృష్ణయ్య లేఖ



హైదరాబాద్,ఆంధ్రప్రభ: బ్యాంకుల్లో జరుగుతున్న వేల కోట్ల రూపాయల అవినీతిపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బ్యాంకుల్లో జరిగే మోసాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసం చేసి రూ. 11,400 కోట్ల కుంభకోణం చేసిన నీరవ్ మోడీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా సమగ్ర న్యాయ విచారణ జరపించాలన్నారు. పేదలకు స్వయం సహాయక రుణాలు రూ. లక్ష ఇవ్వడానికే వంద షరతులు పెట్టే బ్యాంకులు వేల కోట్లను అప్పుగా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బ్యాంకుల మోసాలపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఏరియా ఆస్పత్రుల స్థాయి పెంపు

● వైద్య విధాన పరిషత్ కమిషనర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: అవకాశం ఉన్న చోట ఏరియా ఆస్పత్రులను గుర్తించి ఎన్‌హెచ్‌ఎం ద్వారా జిల్లా ఆస్పత్రిగా మార్చడానికి కృషి చేస్తామని టీవీవీపీ (తెలంగాణ వైద్య విధాన పరిషత్) కమిషనర్ డాక్టర్ శివప్రసాద్ తెలిపారు. కొత్తగా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు రోగుల సంఖ్య పెరిగిందని, వైద్య ఆరోగ్య శాఖ అమలు చేస్తున్న పలు పథకాలు అందరినీ ఆకర్షించే విధంగా ఉన్నాయన్నారు. జిల్లా, ఏరియా ఆస్పత్రుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసి పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి కృషి చేస్తానన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో 21 ఏరియా ఆస్పత్రులను జిల్లా ఆస్పత్రులుగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6 మాత్రమే జిల్లా ఆస్పత్రులు ఉన్నాయని , ఏరియా ఆస్పత్రులను జిల్లా ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు.

పారదర్శకంగానే వైద్యుల పోస్టులను భర్తీ చేస్తామన్నారు. త్వరలో డీఎస్సీ (డిపార్ట్‌మెంట్ సెలక్షన్) ద్వారా పోస్టుల భర్తీని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ద్వారా చేపట్టనున్నామన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 250 మంది డాక్టర్ పోస్టులకు రాత పరీక్షతో పాటు కీ విడుదల అయినప్పటికీ తుది జాబితాను ప్రకటిం చకపోవడంతో తక్షణ అవసరాల కోసం డీఎస్సీ ద్వారా పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. అందులో భాగంగా 2,517 పోస్టుల భర్తీకి అవకాశం లభించిందన్నారు. అం దులో 15 స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 1, 133 సివిల్ అసిస్టెంట్ పోస్టులు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 14లు ఉన్నాయ న్నారు. వీటితో పాటు మరో 7 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 42 పోస్టులు, ఎంబీబీఎస్ జనరల్ పోస్టులు 91 పోస్టులతో పాటు మరిన్ని పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. 840 ఎఎన్‌ఎం, జీఎన్‌ఎం, నర్సింగ్‌తో టెక్నికల్ పోస్టులుసర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయనున్నామన్నారు.



రెండేళ్ల క్రితమే రొటొమాక్ రుణం
మొండిబకాయిల ఖాతాల్లోకి...

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ ఇండియా రొటొమాక్ గ్రూపుకంపెనీలకు మంజూరు చేసిన రుణాలు 2015-16 సంవత్సరంలోనే మొండిబకాయిల పద్దుల్లోకి రాసుకున్నామని బ్యాంకు బుధవారం ప్రకటించింది. ఇప్పటికే బ్యాంకు 100 శాతం కేటాయింపులు కూడా చేసేసిందని తెలిపింది. అయితే బ్యాంకు రొటొమాక్ గ్రూపునకు ఎంత మొత్తం రుణం అందజేసిందనే వివరాలు మాత్రం వెల్లడించలేదు. రొటొమాక్ యాజమాని బ్యాంకుల నుంచి రూ.800 కోట్ల రుణం తీసుకొని దేశం నుంచి పరా రయ్యాడన్న వార్తలు వెలువడిన వెంటనే స్టాక్ ఎక్స్ఛేంజీలు బ్యాంకులను వివరణ కోరడంతో బ్యాంకు ఆఫ్ ఇండియా స్పందించింది. రొటొమాక్ గ్రూపు ఆఫ్ కంపెనీలు నిబంధనల ప్రకారం రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాయని.. కన్సార్షియం ఒప్పందం కింది రొటొమాక్‌కు రుణాలు మంజూరు చేసినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. కాగా మంగళవారం నాడు ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులు స్టాక్ ఎక్స్ఛేంజీలకు వివరణ ఇచ్చుకున్నాయి.

ఖాతాదారులకు
పీఎన్‌బీ అభయం!



న్యూఢిల్లీ : పీకల్లోతు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతాదారులతో పాటు కస్టమర్లకు అభయం ఇచ్చింది. రూ.11,400 కోట్ల మోసం జరిగిన తట్టుకొని నిలబడే సత్తా బ్యాంకు ఉందని స్పష్టం చేసింది. పీఎన్‌బీ వద్ద సరిపడేంత మూలధనం ఉంది. దీంతో పాటు సావరిన్ అండ (ప్రభుత్వం మద్దతులు)న్నాయని పేర్కొంది. ఖాతాదారులకు తాము భరోసా ఇస్తున్నామని ప్రస్తుతం మీ బ్యాంకింగ్ లావాదేవీలు యథావిధిగా కొనసాగుతున్నా యని పంజాబ్ నేషనల్ బ్యాంకు ఒక ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉండగా పీఎన్‌బీ విత్‌డ్రాయల్స్‌పై ఆంక్షలు విధించినట్లు మీడియాలో వస్తున్న వార్తలను కొట్టిపారేసిం ది. ఇవన్నీ ఒట్టి పుకార్లేనని.. తమకు బలమైన సావరిన్ మద్దతు... ప్రభుత్వం అండదండలున్నాయని స్పష్టం చేసింది. స్పష్టంగా చెప్పాలంటే బ్యాంకు బ్రాండ్ తమకు పెద్ద ఆస్తి అని.. 123 సంవత్సరాల నుంచి బ్యాంకిగ్ లావాదేవీలు నిర్వహిస్తున్నామని, దీంతో పాటు బలమైన కరెంట్, సేవింగ్స్ ఖాతా బేస్ ఉందని, స్థిరమైన ఆస్తులున్నాయని.. డిజిటైజేషన్ శరవేగంగా పూర్తి చేస్తున్నామని పీఎన్‌బీఐ ఒక ప్రకటనలో వివరించింది. ఇదిలా ఉండగా ఈ నెల ప్రారంభంలో వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీతో పాటు మెహుల్ చోక్సీలు మోసపూ రితంగా 177 కోట్ల డాలర్ల లెటర్ ఆఫ్ అండర్‌స్టాండిం గ్(ఎల్‌ఓయూ)ను దక్కించుకొని విదేశీ బ్యాంకుల నుంచి వేలాదికోట్ల రూపాయల రుణాలు తీసుకున్నారని ప్రకటించి దేశ ప్రజలను అవాక్కయ్యేలా చేసింది. దీనిపై సీబీఐతో పాటు ఈడీలో విస్తృతస్థాయిలో దర్యాప్తు ప్రారంభించింది. ఎలాంటి పరిస్థితి ఎదరైనా ఎదుర్కొరేందుకు తమ బ్యాంకు సిద్ధంగా ఉందని సంస్థ ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చింది. టెలివిజన్ చానల్స్‌లో కొన్ని మీడియాలో పీఎన్‌బీ విత్‌డ్రాయల్స్‌పై ఆంక్షలు విధిస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని, కొన్ని దుష్ట శక్తులు కావాలని ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేయిస్తు న్నాయని.. ఇవి పూర్తి అర్థంపర్థం లేనివని పీఎన్‌బీఐ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా బీఎస్ఈలో దీని షేరు ఫ్లాట్‌గా ముగిసింది.

రేటింగ్‌కు గండం ! :

ఇదిలా ఉండగా అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఇన్వెస్టర్ సర్వీసెస్ పాటు ఫిచ్‌రేటింగ్‌లు మం గళవారం నాడు పీఎన్‌బీ రేటింగ్‌ను కుదిస్తామని హెచ్చరించింది. నికర విలువ కరిగిపోవడంతో బ్యాంకు నష్టా లు మరింత పెరిగిపోతాయని పేర్కొంది. రేటింగ్‌ను కుదించ డానికి దా రి తేసే పరిణామాల గురించి ప్రస్తావిస్తూ.. మోసం ద్వారా బ్యాంకుపై పడే ఆర్థిక భారం, బ్యాంకు యాజమా న్యం మూలధనం మెరుగుప ర చుకో వడానికి తీసుకునే చర్యలు, బ్యాంకుపై నియంత్ర ణా సంస్థలు తీసుకునే కఠిన చర్యల ఆధారంగానే రేటింగ్ ఆధా రపడి ఉంటుందని రేటింగ్ ఏజెన్సీలు వివరించా యి.

- సరిపడేంత మూలధనం ఉంది
- ప్రభుత్వం అండ ఉంది
- విత్‌డ్రాయల్స్‌పై ఆంక్షలు లేవు
- బ్రాండే పెద్ద ఆస్తి
- ఆందోళన వద్దు..



బ్యాంకుల స్కామ్‌ల భారం ప్రతి భారతీయుడిపై
రూ.7,000

పీఎస్‌యు బ్యాంకులు మోసగాళ్లకు అడ్డాగా మారిపోయాయి. సమాజంలో బడా పారిశ్రామికవేత్త లేదా.. పెద్ద వ్యాపారి అయితే బ్యాంకులు కళ్లు మూసుకొని కోట్లాది రూపాయల రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.11,400కోట్ల స్కాం బయటపడ్డంతో పాటు దేశంలోని పీఎస్‌యు బ్యాంకులు కాన్పూర్‌కు చెందిన రొటొమాక్ పెన్ యాజమాని విక్రమ్ కొఠారికి రూ.3,965 కోట్ల వరకు రుణాలు ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నాయి. దేశంలోని ఆమ్‌ఆద్మీని నుంచి ప్రతి ఒక్కరూ దీనిపై చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం పీఎన్‌బీ భారీ ఎత్తున నష్టపోయినా.. ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి మళ్లీ సాధారణ పౌరుడే వీటిని పూడ్చాల్సి వస్తోంది. బ్యాంకు నష్టం ఎంత పెద్దదైతే ఆ మొత్తం సామాన్యుడిపై మరింత పెరుగుతూ వస్తుంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం బ్యాంకు స్కాం సుమారు రూ.20వేల కోట్ల వరకు ఉందనుకుంటే ....దీనిపై పక్కా లెక్కిస్తే... బ్యాంకు షేరు ఎంత క్షీణించిందో లెక్కగట్టి చివరకు చివరకు వచ్చే అంకె చూస్తే మతి పోయే పరిస్థితి ఉంటుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఒక తప్పు చేస్తే మరో జాతీయ బ్యాంకు మరో తప్పు చేసి బ్యాంకులు భారీ మొత్తంలో చేతులు కాల్చుకుంటున్నాయి. బ్యాంకుల్లో స్కాంలు ఏర్పడ్డానికి ప్రధాన కారణం బ్యాంకు టాప్ మేనేజ్‌మెంట్ పటిష్టమైన నిర్ణయాలు తీసుకోవడం విఫలం కావడమే కారణం. ఉదాహరణకు దేశం రూ.7,34,000 కోట్లు నష్టపోయింది అనుకుందాం.. వీటిని పూడ్చడానికి కోట్లాది రూపాయిలు కావాల్సి ఉంటుంది. ఈ లోటును పూడ్చడానికి దేశంలోని 130 కోట్ల మంది ఆ భారాన్ని మోయాల్సి వస్తుంది. తలా ఒక్కొక్కరి నెత్తిపై రూ.5,600 భారం పడుతుంది. జాతీయ బ్యాంకులో స్కాం ఎందుకు ఏర్పడుతుందంటే.. దానికి బ్యాంకు టాప్ మేనేజ్‌మెంట్ లేదా యాజమాన్యం తీసుకొనే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. బ్యాంకుల్లో ఏర్పడిన లోటును పూడ్చడానికి మళ్లీ సామాన్యుడి చెల్లించే పన్నులే దిక్కు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల సమాచారం ప్రకారం గత 11 సంవల్సరాల నుంచి దివాలా తీసిన లేదా ఖాయిలాపడిన బ్యాంకులకు ప్రభుత్వం సుమారు రూ.2,60,000 కోట్లు సమకూర్చింది. దీన్ని బట్టి చూస్తే ప్రతి భారతీయుడి జేబు నుంచి ఈ బ్యాంకులకు రూ.2,000 సర్దుబాటు చేసిందని చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ఒకపక్క దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తామని ప్రకటనలు గుప్పిస్తోంది.. దీంతో సామాన్యుడి చేతికి డబ్బు రావాలి.. కానీ వాస్తవంగా చూస్తే ఇక్కడ పరిస్థితులు పూర్తి వ్యతిరేకంగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం బ్యాంకుల వైఫల్యమే. దీంతో సామాన్యుడు నష్టపోతున్నాడు. బ్యాంకులకు తిరిగి మూలధనం సమకూర్చడానికి తిరిగి పన్ను చెల్లింపుదారుడి సొమ్మే కావాల్సి వస్తోంది.


1నుంచి స్కోడాకార్ల ధరకు రెక్కలు

- రూ.35వేల వరకు పెంపు

న్యూఢిల్లీ : స్కోడా ఇండియా అన్నీ మోడల్స్ కార్ల ధరలను మార్చి 1 నుంచి గరిష్ఠంగా రూ.35వేల వరకు పెంచుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్రబడ్జెట్లో ప్రభు త్వం కస్టమ్స్ సుంకా న్ని పెంచినందుకు ధర లు పెంచు తు న్నట్లు కంపెనీ ప్రకట నలో వివరించింది. దశల వారీగా ధరలను పెంచుతున్నామని దీని వల్ల వినియోగ దారు డిపై పెద్ద భారం పడకుండా చూస్తామని పే ర్కొంది. స్కో డా ఇండి యా ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుం కంలో ఒక శాతం మాత్రమే వినియోగదారుడిపై మోపుతు న్నట్లు తెలిపింది. దీంతో కార్ల ధరలు రూ.10వేల నుంచి రూ.35వేల వరకు అన్నీ మోడల్స్‌పై పెరుగుతాయని స్కోడా ఆటో ఇండియా ఒక ప్రకట నలో తెలిపింది. అయితే కంపెనీ చెందిన వివిధ రకాల మోడ ల్స్‌ను బట్టి ధరలు 3 నుంచి నాలుగు శాతం వరకు పెరుగుదల ఉంటుందని తెలిపింది. కాగా స్కో డా ఆటో వివిధ రకాల వాహనాల ను విక్రయిస్తోం ది. వాటిలో మిడ్ సైజ్ సెడాన్ ర్యాపి డ్ రూ.8.32 లక్షల నుంచి ఎస్ యూ వీ కొడియాక్ రూ. 34.5 లక్షలవరకు విక్రయిస్తోంది. క స్టమర్లు మరో స్కో డా ప్రొడక్టును కొనుగోలు చేస్తే రూ.50వేల లాయల్టీ బోనస్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా 2018-19 బడ్జెట్‌లో ఆర్థికమం త్రి అరుణ్‌జైట్లీ సీకెడీ (కంప్లీట్ లీ నాక్డ్ డౌన్) సీకెడీ దిగుమ తి చేసుకొనే మోటార్ వాహనాలపై ... మోటా ర్ కార్స్, మోటార్‌సైకి ల్ పై ఎక్సైజ్ సుంకాన్ని పది నుంచి 15 శాతా నికి పెం చింది. అదే సీబీయు (కం ప్లీట్లీ బిల్ట్ యూ నిట్స్) దిగుమతి చేసుకొనే మోటార్ వెహికిల్స్ (ట్రక్కులు, బస్సులపై) ఎక్సైజ్ సుంకాన్ని 20 నుంచి 25 శాతానికి పెంచింది.



మధ్యకాలికానికి వృద్ధిరేటు 7శాతం



న్యూఢిల్లీ : భారత జీడీపీ వృద్ధిరేటు మధ్యకా లికానికి ఏడు శాతంపైనే సాధించే సత్తా ఉందని గ్లోబ ల్ ఫైనాన్సియల్ దిగ్గజం యూబీఎస్ ఒక నివేదికలో ప్రకటించింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీ సుకొస్తున్న సంస్కరణలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం వృద్ధి రేటుస్థిరంగా ఉన్నందు వల్ల పెద్దమొ త్తంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపింది. అభి వృద్ధి చెందుతున్న ఇతర మార్కెట్లు బ్రెజిల్, రష్యా, ఇండోనేషియా, చైనాలతో పోల్చుకుంటే మధ్య కాలా కానికి వృద్ధిరేటు భారత్‌దే అధికం గా ఉంటుందని తెలిపింది. బ్రెజిల్ విషయానికి వస్తే మధ్య కాలికానికి 2.2 నుంచి 2.8 శాతానికి రష్యా విషయానికి వస్తే 1. 52 శాతం నుంచి 2.0 శాతానికి ఇండోనేషియా 5.4 శాతం నుంచి 5.8 శాతానికి చైనా 5.5 నుంచి 6.0 శాతం మ ధ్యలో ఉంటుందని తెలిపింది.

వృద్ధిరేటు స్థిరంగా ముం దుకు పోవాలనుకుంటే ప్ర భుత్వం మౌలికరం గంపై పెట్టు బడులు కొనసాగించాలని, కార్మిక సంస్కరణలతో పాటు విద్య, ఆరోగ్యం రంగాల్లో సంస్కరణలతో పాటు నియం త్రణా సంస్థ నిబంధనలు సడలించాలిస్తే మధ్య కాలికానికి వృద్ధి రేటు జోరందుకుంటుందని పేర్కొంది.

అయితే పెట్టుబడులు మందగమనం లో కొనసాగినా వచ్చే రెండు మూడు సంవత్సరాల వరకు వృద్ధిరేటు 8 శా తం వరకు సాధించే సత్తా భారత్‌కు కలి గి ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా భారత్ జీడీపీ వృద్ధిరేటు 2003-08 వరకు సరా సరి 7.6 శాతం నుంచి 20 14-15 నాటికి 6.7 శాతానికి దిగి వచ్చింది. దీనికి కారణం పెట్టుబడులు తగ్గడంతో పాటు సంస్కరణల జోరు తగ్గడమేనని పేర్కొంది. గత నాలుగు సంవత్సరాల నుంచి చూస్తే భారత్ వృద్ధిరేటు గతంతో పో ల్చుకుంటే స్వల్పంగా మెరుగుపడి 2016-17 నాటికి 7 శా తం దాటిపోయిందని యూబీఎస్ తెలి పింది. కేంద్రంలో ని నరేంద్రమోడీ సర్కార్ ఇప్పటికే పలు సంస్కరణలు జీఎస్టి, అమల్లోకి తెచ్చిందని, దీం తో పాటు బ్యాంక్‌ర ప్టసీకోడ్, ఫైనాన్షియల్ ఇంక్లూషన్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, నల్ల ధనం వెలికి తీయడానికి చర్యలు తీసుకుంది. డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించిందని గుర్తు చేసింది.

ముంజాల్ యూనివర్సిటీకి
అసోచామ్ అవార్డు

హైదరాబాద్ : బీఎంఎల్ ముంజాల్ యూనివర్శిటీస్ స్కూల్ ఆఫ్ ఇంజినీ రింగ్ అండ్ టెక్నాలజీ ప్రతిష్టాత్మకమైన 'మోస్ట్ అప్‌కమింగ్ ఇంజినీరింగ్ కాలేజీ' అవార్డును అసోసియేటెడ్ చాంబర్ ఆఫ్‌కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (అసోచామ్) నుంచి దక్కించుకుంది. బీఎంఎల్ ముంజాల్‌యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ బీఎస్ సత్యనారాయణ ఇటీవల జరిగిన ఒక సదస్సులో ఉన్నత విద్య సహాయమంత్రి సత్యపాల్ సింగ్ చేతుల మీదుగా స్వీకరించారు.

కార్ ఆఫ్ ది ఇయర్ నెక్స్‌జెన్ వెర్నా



హైదరాబాద్: హ్యుందాయ్ మోటార్ ఇండియాకు చెందిన నెక్స్ జెన్ వెర్నాకు బుధవారం ప్రతిష్టాత్మకమైన కార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. దీనిపై కం పెనీ ఎండీ, సీఈవో వైకె కూ మాట్లాడుతూ.. నెక్స్‌జెన్ వెర్నా కు అత్యాధునిక టెక్నాలజీని వినియోగిం చామని, దీంతొ పాటు అత్యుద్భుమైన ఇంజి నీరింగ్‌ను అందుబాటులోకి తెచ్చా మని, వెర్నాతో మిడ్‌సైజ్‌సెడాన్ విభాగంలో విప్లవాత్మకమైన మార్పులు చూస్తా మని ఆయన అన్నారు. ప్రతిష్టాత్మకమైన మీడియా హౌజ్ ఐకోటి 2018 కూడా అవార్డుకు ఎంపిక చేసిందని చెప్పారు.

స్పైస్‌జెట్‌లో 10 లక్షల షేర్లు

- కొనుగోలు చేసిన ఝున్‌ఝున్ వాలా



న్యూఢిల్లీ : ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. దీంతో ప్రముఖ ఇన్వెస్టర్ రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా విమానయాన రంగానికి చెందిన మూడు లిస్టెడ్ కంపెనీల షేర్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేశారు.. గత వారం పది లక్షల స్పైజ్‌జెట్ షేర్లు కొనుగోలు చేసినట్లు మీడి యా లో వార్తలు వచ్చాయి. నవంబర్ 28, 2014న ఝున్‌ఝున్‌వాలాకు చెందిన రేర్ ఎంటర్ ప్రైజెస్ స్పైస్‌జెట్‌లో 1.4 శాతం వాటాలు సుమారు 75 లక్షల షేర్లను సరాసరి రూ. 17.88కు కొనుగోలు చేశారు. కాగా మంగళవారం నాడు స్పైస్‌జెట్ రూ.141.10 వద్ద ముగిసింది. సోమవారంతో పోల్చుకుంటే 1.64 శాతం క్షీణించింది.

పెట్టుబడుల ఉపసంహరణ కోసం
ఖాయిలా పీఎస్‌యూ యూనిట్ల జాబితా



న్యూఢిల్లీ : నీతి ఆయోగ్ ఖాయి లాపడ్డ కంపెనీ జాబితాను తయారు చేస్తోంది. ఈ కంపెనీలను త్వర లోనే ప్రైవేట్ పరం చేయబోతోందని నీతిఆయోగ్ సీఈవో అమితా బ్‌కాంగ్ బుధ వారం నాడు ఇక్కడ చెప్పారు. ప్రధా నమంత్రి కార్యాలయం నీతిఆయో గ్‌ను పిలిపించుకొని ప్రభు త్వరంగానికి చెందిన ఖాయిలా పరిశ్రమల జాబితాను సిద్ధం చేయాలని కోరింది. కాగా నీతిఆయోగ్ ఇప్పటికి సు మారు ప్రభుత్వరంగానికి చెందిన 40 ఖాయిలా పరిశ్రమల జాబితాను అందజేసి, ఈ కంపెనీల నుంచి పెట్టుబడులు ఉపసంహరించాలని సిఫారసు చేసింది. ఈ కంపెనీలపై పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపం)పెట్టుబడల ఉపసంహారణపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే నాలుగు ఖాయిలాపడ్డ కంపెనీల జాబితాను ప్రభు త్వా నికి అంద జేశా మని.. ఐదు కంపె నీపై కసర త్తు చేస్తున్నామని, త్వరలో ఆరు, ఏడవ కం పెనీ జాబితాను సిద్ధం చేస్తామని కాంత్ అన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరం పీఎస్‌యు కంపెనీల నుచి రూ.80000 కోట్ల పెట్టుబడులు వ సూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. . 2017-18 బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రభు త్వరంగానికి చెందిన కంపెనీల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ.72,500 కోట్లు నిర్ణయించింది. వాటిలో రూ.45,500 కోట్లు వ్యూహాత్మక పెట్టు బడుల ఉపసంహరణ రూ.15వేల కోట్లు, బీమా కంపెనీల నుంచి రూ.11వేల కోట్లు పెట్టుబడులు ఉపసంహంచి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

6 రోజుల్లో 56శాతం క్షీణించిన
గీతాంజలి జెమ్స్ షేరు



న్యూఢిల్లీ : గీతాంజలి జెమ్స్ షేరు బుధవారం నాడు మరో పదిశాతం క్షీణించింది. గత వారం రోజుల నుంచి దీని మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.419 కోట్లు ఆవిరయింది. బుధవారం నాడు బీఎస్ఈలో దీని షేరు 9.85 శాతం క్షీణించి రూ. 27.45 వద్ద ముగిసింది. మొత్తం ఆరు ట్రేడింగ్ సెషన్‌లలో షేరు విలువ 56 శాతం నష్టపోయింది. ఫిబ్రవరి 14వ తేదీన పంజాబ్ నేషనల్ బ్యాంకు నీరవ్‌మోడీకి చెందిన కంపెనీ రూ.11,346 కోట్లు మోసం చేసిందని ప్రకటించింది. అయితే నీవర్‌మోడీకి కంపెనీ నేరుగా మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్‌తో ఎలాంటి సంబంధం లేదు. నీరవ్‌కు చోక్సీ మామ అవుతారు. ఆయన కూడా ప్రస్తుతం దేశం వదలిపారిపోయారు.

జోరు తగ్గిన ఎఫ్‌డీఐ

- ఏప్రిల్-డిసెంబర్‌లో కేవలం 0.27శాతం వృద్ధి




న్యూఢిల్లీ : ఈ ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలంలో విదేశీ ప్రత్యక్షపెట్టుబడులు (ఎఫ్‌డీఐ) కేవలం 0.27 శాతం వృద్ధితో 3584 కోట్ల డాలర్లు మాత్రమే వచ్చాయని డిఐపీపీ గణాంకాలు తెలియజేస్తున్నాయి. రూపాయి ప్రాతిపదికన చూస్తే నెగెటివ్ వృద్ధి కనిపించింది. నాలుగు శాతం క్షీణించి రూ.231,457 కోట్లకు దిగివచ్చిందని పారిశ్రామిక విధానం ప్రోత్సాహక శాఖ బోర్డు విడుదల చేసిన గణాంకాలను బట్టి తెలుస్తోంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులు ఎక్కువగా వచ్చిన రంగాల విషయానికి వస్తే సేవల రంగంలోకి 462 కోట్ల డాలర్లు, టెలికమ్యూనికేషన్స్ రంగానికి 613 కోట్ల డాలర్లు, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ అండ్ హార్డ్‌వేర్ 515 కోట్ల డాలర్లు, నిర్మాణరంగంలోకి 250 కోట్ల డాలర్లు పెట్టుబడులు వచ్చాయి. విదేశీ ప్రత్యక్షపెట్టుబడులు దేశంలోకి పెద్దమొత్తంలో వచ్చిన దేశాల విషయానికి వస్తే సింగపూర్, మారిషస్, నెదర్లాండ్స్, జపాన్‌ల నుంచి ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలంలో గరిష్ఠంగా మారిషస్ నుంచి 1334 కోట్ల డార్లు వస్తే, సింగపూర్ నుంచి 921 కోట్ల డాలర్లు, నెదర్లాండ్స్ నుంచి 238 కోట్ల డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశంలోకి వచ్చాయి. కాగా ప్రస్తుతం దేశానికి పెద్దమొత్తంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు చాలా అవసరం ఎందుకంటే మౌలికరంగాలకు ఉదాహరణకు ఓడరేవులు, విమానాశ్రయాలు, జాతీయ రహదారులపై పెద్దెత్తున పెట్టబడులు పెట్టాలనుకుంటున్న నేపథ్యంలో బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు అవసరం అవుతాయి. దేశంలోకి పెట్టుబడులు ఇబ్బడిముబ్బడి వస్తే.. దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం అవుతుంది. విదేశీ మారకద్రవ్యం సరిపడేంత ఉంటే బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ కూడా బలోపేతం అవుతుంది. డాలర మారకంతో రూపాయి బలపడుతుంది. కాగా డీఐపీపీ ప్రస్తుతం వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధీనంలో పనిచేస్తోంది.

మార్కెట్ నవ్వింది !

- 3 రోజుల తర్వాత ఊపిరి పీల్చుకున్న ఇన్వెస్టర్
- సెన్సెక్స్ 141పాయింట్ల వృద్ధి
- ఐటీ షేర్లలో కొనుగోళ్ల జోరు
- కోలుకున్న పీఎస్‌యూ షేర్లు

ముంబై : ఎట్టకేలకు మూడు రోజుల నష్టాల తర్వాత మార్కెట్ లాభాల రుచిని చూసింది. ఇన్వెస్టర్ ముఖంలో నువ్వు కనిపించింది. సెన్సెక్స్ 141 పాయింట్ల లాభపడింది. మదుపరులు ఐటి రంగానికి చెందిన షేర్లతో పాటు పీఎస్‌యు బ్యాంకు షేర్లలో కొనుగోళ్లు చేశారు. ఐటితో పాటు ఎఫ్‌ఎంసీజీ, చమురు సహజవాయువు రంగానికి చెందిన షేర్లు లాభపడి మార్కెట్‌లో ర్యాలీ ఏర్పడ్డానికి కారణమైంది. ఆసియా మార్కెట్లు స్థిరంగా ట్రేడ్ కావడంతో పాటు ముడి చమురు ధరలు స్వల్పంగా తగ్గడం మార్కెట్లకు లాభాలను పంచిపెట్టింది. ఫిబ్రవరి ఎఫ్‌అండ్‌ఓ గురువారంతో ముగియనుండటంతో మదుపరులు షార్ట్ కవరింగ్ పాల్పడ్డారు. ఇంట్రాడేలో సెన్సెక్స్ 33,911.36 పాయింట్ల గరిష్టానికి ఎగబాకింది. దీంతో మదుపరులు లాభాల స్వీకరణకు పాల్పడ్డంతో తిరిగి 33,702.50 పాయింట్ల దిగువనకు వచ్చింది. మార్కెట్లు ముగిసే నాటికి సెన్సెక్స్ 141.27 పాయింట్లు లాభపడి 33,844.86 వద్ద ముగిసింది. వరుసగా గత మూడు ట్రేడింగ్ సెషన్‌లలో సూచి 593.88 పాయింట్ల వరకు నష్టపోయింది. విదేశీ ఇన్వెస్టర్ల పెద్దమొత్తంలో పెట్టుబడులు ఉపసంహరించడంతో పాటు డాలర్ మారకంతో రూపాయి బక్కచిక్కడం కూడా మార్కెట్లు నష్టపోవడానికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. నిఫ్టీ విషయానికి వస్తే 37. 05 పాయింట్లు క్షీణించి 10,397.45 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 10,426.10 నుంచి 10,349.60 మధ్య ఊగిసలా డింది. దేశీయ సంస్థాగత మదుపరులు రూ. 1437.24 కోట్ల షేర్లు కొనుగోలు చేస్తే విదేశీ పోర్టు పోలియో ఇన్వెస్టర్లు మంగ ళవా రం నాడు రూ. 850. 36 కోట్ల షేర్లు కొనుగోలు చేసినట్లు స్టాక్ మార్కెట్ గణాం కాలు తెలియ జేస్తున్నాయి. ఐటి రంగానికి చెందిన నాస్కామ్ ఈ ఏడాది ఐటి రంగా నికి పెద్దెత్తున ఆర్డర్లు వస్తాయన ప్రకటించడంతో ఐటి షేర్లు కళకళ లాడా యి. టీసీఎస్ షేరు 3.33 శాతం, ఐటీసీ 2 శాతం ఓఎన్‌జీసీ 1.66 శాతం వరకు లా భపడ్డాయి. లాభాలను మూటగట్టుకున్న షేర్ల విషయానికి వస్తే.. ఎస్‌బీఐ, ఇన్ఫో సిస్, రిల్, కొటక్ మహీం ద్రా బ్యాంకు, ఎస్ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్, యాక్సి స్ బ్యాంకు, మారుతి సుజుకి, ఐసీఐసీఐ, భారతి ఎయిర్‌టెల్, విప్రో, డాక్టర్ రెడ్డీస్, కోల్ ఇండియా షేర్లు 1.28 శాతం వరకు పెరిగాయి. గీతాంజలి షేర్లు 10 శాతం క్షీణిం చి రూ.27.46 మా ర్కుకుకు దిగివచ్చాయి. కంపెనీని మూసివేస్తున్నట్లు కంపెనీ ఉద్యోగులకు సమా చారం ఇచ్చిందని మీడియాలో వార్తలు వచ్చాయి. పీఎన్ బీఐలో మోసం జరిగి నట్లు వార్తలు వెలువడిన వెంటనే దీని షేరు 5 రోజుల్లో ఐదు శాతం క్షీణించింది. నష్టపోయిన షేర్ల విషయానికి వస్తే సన్‌ఫార్మా, ఇండస్‌ఇం డ్‌బ్యాంకు, టాటాస్టీల్, టాటామోటార్స్, బజాజ్‌ఆటో, ఎన్‌టీపీసీ,ఎల్‌అండ్‌టి, హె చ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, హెచ్‌యూఎల్, పవర్‌గ్రిడ్ ఏషియన్ పెయింట్స్, ఎంఅం డ్ఎం లున్నాయి.



నిర్మల్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి!

తెలంగాణ విజ్ఞప్తులకు కేంద్రం సానుకూల నిర్ణయం



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : తెలంగాణాలోని నిర్మల్ పట్టణ కేంద్రంలో 50 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్రం సానుకూలత వ్యక్తం చేసింది. రాష్ట్ర గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కేంద్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్‌తో బుధవారం ఢిల్లీలోని శ్రమశక్తి భవన్ కార్యాలయంలో సమావేశమయ్యారు. నిర్మల్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు అవసరమైన పాత ఏరియా ఆసుపత్రి భవనాన్ని అప్పగిస్తూ ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి ఆయనకు వివరించారు. ఆ భవనంలో ఈఎస్ఐ దవాఖానా ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఇంద్రకరణ్ రెడ్డి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్‌తోనూ భేటీ అయ్యారు. ఈఎస్ఐ దవాఖానాలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తే దీర్ఘకాలిక వ్యాధుల బారినపడ్డ అనేక మంది బీడీ కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే భాద తప్పుతుందని వివరించారు. కందులను కొనుగోలు చేయాలని కేంద్ర మంత్రి రాధామోహన్ సింగ్‌ను కోరామని ఆయన పాత్రికేయులకు వివరించారు.

మంత్రి పద్మారావుకు కెనడా నేత కితాబు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: పేద ప్రజలను ఆదుకోవడంలో విశేష కృషి చేస్తున్నారని, తన సేవా తత్పరతతో నిరుపేదలకు అండగా నిలవడంలో చొరవ చూపుతున్నారని ఆబ్కారీ శాఖా మంత్రి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు అంతర్జాతీయ అరుదైన గుర్తింపు లభించింది. పేదలకు వైద్య సేవలకు ఉపయుక్తమయ్యే సీఎం రిలీఫ్ ఫండ్‌తోపాటు, అనేక పథకాలను సద్వినియోగం చేయడంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా కెనడాకు చెందిన ప్రావిన్స్ ఆఫ్ ఆల్బెర్టా రాష్ట్ర యునైటెడ్ కన్జర్వేటివ్ పార్టీ ఉపనాయకురాలు లీలా షరాన్ అహిర్ ప్రశంసల జల్లు కురిపించారు. ఈ మేరకు ఆమె తన అభిప్రాయాలను క్రోడీకరిస్తూ మంత్రి కార్యాలయానికి లేఖ రాశారు. ఇటీవలే ఆమె తన వ్యక్తిగత పర్యటనలో భాగంగా భారత్‌లో పర్యటించారు.

కాంగ్రెస్ నేతలది పదవుల యాత్ర



హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాంగ్రెస్ పార్టీ.. ముసలి నక్క అని, ఈనెల 26నుండి కాంగ్రెస్ నేతలు తలపెట్టిన ప్రజా చైతన్యయాత్ర ప్రజల కోసం కాదని.. అది పదవుల రాజకీయ యాత్ర అని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ధ్వజమెత్తారు. బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులు పచ్చి అబద్దాలను పోగేసి గాంధీభవన్ వేదికగా కామెడీషోలు చేశారన్నారు. ఇపుడు ఆ షోలను ప్రజల ముందు వల్లెవేసేందుకు బస్సుయాత్రతో బయలుదేరుతున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టునుఅభినందించడానికి ప్రజల మధ్యకు వెళ్తున్నారా? లేక మేం అధికారంలో ఉన్నపుడు వ్యవసాయాన్ని దండగ చేశామని చెబుతారా అని ప్రశ్నించారు.

ద్రోహులకు బుద్ధి చెప్పండి

కార్యకర్తలకు సీఎల్పీనేత జానారెడ్డి పిలుపు



మిర్యాలగూడ, ప్రభన్యూస్ : ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిందే నేను.. కొత్తగా ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమీలేదు. నా దయతో ఎదిగిన కార్యకర్తలు.. గెలిచిన నాయకులు రాజకీయ లబ్ధికోసం.. సొంత ప్రయోజనాల కోసం ఇతర పార్టీల్లో చేరారు. అలాంటి వ్యక్తులను నమ్మాల్సిన అవసరం లేదు. మీకు అండదండగా నేనున్నాను. కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్ళిన వారికి తగిన బుద్ధి చెప్పాలంటే.. వచ్చే ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్‌పార్టీనే గెలిపించాలని సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో జానారెడ్డి ఆవేశపూరితంగా ప్రసంగించారు. దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో తన హయాంలోనే అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌నాయక్, జడ్‌పీటీసీ శంకర్‌నాయక్, ఎంపి ఖరీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, భాస్కర్‌నాయక్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

వ్యవసాయానికి కేంద్రం ఊతం

బీజేపి శాసనసభాపక్షనేత కిషన్‌రెడ్డి

తుంగతుర్తి, ప్రభన్యూస్: వ్యవసాయాన్ని అభివృద్ధి పరిచేందుకే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత కేటాయించి ప్రత్యేక నిధులు విడుదల చేసిందని బీజేపీ శాసనసభపక్షనేత కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా, తుంగతుర్తి మండల కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వర్‌రావు నివాసంలో మాతృమూర్తి సంకినేని కమలమ్మ మృతికి సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోని రైతులను ఆదుకునేందుకు అనేక చర్యలు చేపట్టిందని, ప్రకృతి సహాయం, ఎరువుల సరఫరా క్రమబద్ధీకరణతో పాటు రైతులకు పసల్‌భీమా యోజన పంట పథకం ప్రవేశపెట్టిందన్నారు. రామగుండంలో కేంద్ర ప్రభుత్వం సహాయంతో రూ.600 కోట్ల నిధులు వెచ్చించి కిసాన్‌బాండ్ పేరుతో యూరియా పరిశ్రమ నెలకొల్పనున్నట్లు తెలిపారు. డబల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం కోసం ఒకలక్ష85 వేల ఇండ్లతో పాటు నిధులు మంజూరు చేసినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇండ్లు కట్టించారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.

రాష్ట్ర బంద్‌కు మద్దతివ్వండి

డిప్యూటీ సీఎం, మంత్రులను కోరిన మంద కృష్ణ

హైదరాబాద్,ఆంధ్రప్రభ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు గాను ఎమ్మార్పీఎస్ ఇచ్చే 24 గంటల రాష్ట్ర బంద్ పిలుపుకు టీఆర్ఎస్ మద్దతివ్వాలని మందకృష్ణమాదిగ కోరారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవడమే కాకుండా సీఎం చంద్రశేఖర్‌రావు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ, మంత్రులు హరీశ్‌రావు, ఈటెల రాజేందర్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని బుధవారం కలిసి మంద కృష్ణమాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 2న అమరావతిలో 10 లక్షల మంది మాదిగలతో తిరుగుబాటు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణాలో మాత్రం మార్చి మొదటి లేదా రెండో వారంలో చేపట్టే రాష్ట్ర బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలతో పాటు వ్యాపార సంఘాల మద్దతును కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

వలసల ముసలం

- ఇతర పార్టీ నేతల చేరికపై కాంగ్రెస్ నేతల విముఖత
- నాగం జనార్ధన్‌రెడ్డి రాక నేపథ్యంలో ఆందోళన
- వ్యతిరేకిస్తున్న మహబూబ్‌నగర్ నేతలు
- తమ స్థానాలకు భరోసా ఇవ్వాలని డిమాండ్
- ఉత్తర తెలంగాణలోనూ ఇదే పరిస్థితి



హైదరాబాద్,ఆంధ్రప్రభ : తెలంగాణలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి వివిధ పార్టీల నుంచి చేరికలకు పచ్చ జెండా ఊపాలని నిర్ణయంతో ముందుకు సాగుతున్నది. 2019లో అధికారం కోసం అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని 'చే' జిక్కించుకోవాలనే కసరత్తును మొదలు పెట్టింది. వివిధ పార్టీలకు చెందిన నాయకుల చేరికల విషయంలో ఢిల్లీ పెద్దలే రంగంలోకి దిగి సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే కొందరి విషయంలో మాత్రం స్థానిక నాయకత్వం మాత్రం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లోకి రావడం వల్ల.. దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్న తమ భవిష్యతేంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా చేరికల విషయంలో పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లానే సమస్యగా మారుతోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. టీడీపీ ప్రభుత్వాల హయాంలో ఒక వెలుగు వెలిగిన మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ప్రస్తుతం బీజేపీలో కొనసాగుతున్నారు. కాగా నాగం జనార్ధన్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి తీసు కొచ్చేందుకు కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే గత ముప్పై ఏళ్లుగా నాగంకు ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత దామోదర్‌రెడ్డి మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దామోదర్‌రెడ్డి మాజీ మంత్రి డీకే అరుణ వర్గీయుడిగా కొనసాగుతున్నారు. ఇక పోతే ఇదే జిల్లాకు చెందిన టీడీపీకి చెందిన ముగ్గురు కీలక నేతలు కూడా కాంగ్రెస్ నేతలతో టచ్‌లో ఉన్నారని తెలుస్తోంది. టీడీపీకి చెందిన ఒక నేత మాత్రం రెండు అసెంబ్లీ సీట్లు కావాలని కోరగా.. ఒక్కరికి మాత్రం అవకాశం ఇస్తామని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయని సమాచారం.

ఇక టీడీపీకి చెందిన మరో కీలక నేతకు కూడా గతంలో ప్రాతినిధ్యం వహించిన సీటు కాకుండా పక్క నియోజక వర్గంలో అవకాశం కల్పిస్తామంటూ చెబుతున్నారు. ప్రస్తుతం ఆ నియోజక వర్గం కాంగ్రెస్‌కు సిట్టింగ్ స్థానం కావడంతో సదరు నేతకు గ్యారంటి ఇవ్వడం లేదని కాంగ్రెస్ వర్గాలు చెబు తున్నాయి. ఇక పోతే ఉత్తర తెలంగాణాలోని కరీం నగర్ జిల్లాలో కూడా టీడీపీ, బీజేపీకి చెందిన పలువురు కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆ నేతలకు వచ్చే ఎన్నికల్లో సీట్లు ఇచ్చినా ఎవరు అభ్యంతరం చెప్పే పరిస్థితి లేదని అంటున్నారు. నిజామాబాద్ జిల్లా టీడీపీకి చెందిన ఒక మాజీ మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు చర్చ జరుగుతోంది. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గానికి చెందిన టీడీపీ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు. ఇక కరీంనగర్ జిల్లాలోని ఇద్దరు బీజేపీ నేతలతో పాటు వరంగల్ జిల్లాకు మాజీ ఎమ్మెల్సీ కూ డా కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరు పుతు న్నట్లు గా సమచారం. ఇదిలా ఉంటే రంగారెడ్డి జిల్లాకు చెంది న మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ కూ డా కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం జరుగుతోంది. రం గారెడ్డి జిల్లా లోని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి బరిలో ఉండేందుకు పావులు కదుపుతున్నట్లుగా సమాచారం.

30 లక్షల మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు



డిప్యూటీ సీఎం కడియం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని 30 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను చేసి వారికి హెల్త్ కార్డులను జారీ చేయనున్నారు. అందుకు సంబంధించిన పరీక్షలను పాఠశాలలు ప్రారంభం అయిన తరువాత జూలై నుంచి మొదలు పెట్టనున్నట్టు ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రులు బుధవారం సచివాలయంలోని కడియం శ్రీహరి కార్యాలయంలో మీడియాకు వివరించారు.వైద్య పరీక్షలను జూలై నెలలో ప్రారంభించి ఆరు నెలల్లో ముగించాలని నిర్ణయించినట్టు మంత్రులు తెలిపారు. పరీక్షలు ముగియగానే విద్యార్థులకు హెల్త్ కార్డులను జారీ చేయాలని మంత్రులు అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలతోపాటు కెజిబివి, మోడల్ స్కూల్స్‌లో ఉన్న 8 లక్షల మంది విద్యార్థినులకు ప్రత్యేకంగా హెల్త్ అండ్ హైజీన్ కిట్స్‌ను ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ప్రభుత్వ విద్యాలయాల్లో 7 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థినులకు యుక్తవయస్సులో వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని నిర్వహించామన్నారు.

పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

దుబాయ్‌లో మంత్రి తలసాని



హైదరాబాద్, ఆంధ్రప్రభ: వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైన పశు సంపదను గణనీయంగా అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలంగాణ పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ తెలిపారు. దుబాయ్‌లో జరుగుతున్న గల్ఫ్‌పుడ్ 2018 సదస్సులో పాల్గొన్న ఆయన మాంసం పరిశ్రమల స్థాపనకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా ఇప్పటికే అనేక సంస్థలు తమ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయని మంత్రి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల అనుమతులను సింగిల్‌విండో విధానంలో ఇచ్చేందుకు టిఎస్-ఐపాస్‌ను అమలు చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా 24 గంటలపాటు విద్యుత్ సరఫరా, నీటి లభ్యత, మానవ వనరులు పుష్కలంగా ఉండడమే పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలమని అన్నారు.

ప్రత్యేక హోదా కావాల్సిందే

సాధికార మిత్రల ముఖాముఖిలో ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని అదే విధంగా విభజన చట్టంలోని హామీలను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. పాలకులు చేసిన తప్పులకు ప్రజలను బలి చేయవద్దని కోరారు. దక్షిణాది రాష్ట్రాలతో ఆంధ్రప్రదేశ్ సమానంగా పైకి వచ్చేంతవరకు కేంద్రం సహాయం చేయాలని, అప్పటి వరకు తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హేతుబద్ధత లేని విభజన చేసి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేసిందన్నారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీజేపీ న్యాయం చేస్తుందని భావించిన మూడున్నరేళ్లుగా ఏమాత్రం సహకరించలేదని దుయ్యబట్టారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉండవల్లిలోని గ్రీవెన్స్ హాల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చిన సాధికార మిత్రలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు, దుష్పరిణామాలు, వాస్తవిక పరిస్థితిపై ప్రధానిమోడీతో సహా కేంద్రంలోని పెద్దలకు ఎనిమిది శ్వేత పత్రాలు అందించామన్నారు. అంతే కాకుండా తానే స్వయంగా 29 సార్లు ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీతో పాటు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశానన్నారు. 14వ ఆర్థిక సంఘం సిఫారసుల వల్ల ప్రత్యేక హోదా ఇవ్వలేమని అంతకుమించిన ప్రత్యేక ప్యాకేజీని ఇస్తామన్నారు. అయితే ఇప్పటి వరకు అరకొర సాయమే అందిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కమల్‌కు చంద్రబాబు అభినందన

తమిళనాడులో రాజకీయ పార్టీని స్థాపించిన ప్రసిద్ద సినీ నటుడు కమల్‌హసన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ మేరకు ఆయన బుధవారం కమల్‌హసన్‌కు ఫోన్ చేసి అభినందించారు. ప్రజాసేవలో సమర్థవంతంగా రాణించాలని పేర్కొన్నారు. ప్రజాసేవలోకి రావాలని కమల్‌హసన్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని పేర్కొన్న ముఖ్యమంత్రి ప్రజాస్వామ్య వ్యవస్థలో సేవ చేసే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి వుందని పేర్కొన్నారు.

అభిమాన నేత చంద్రబాబు

తమిళనాడులో నూతన రాజకీయ పార్టీని స్థాపించడం ద్వారా కొత్త అంకానికి తెరలేపిన ప్రసిద్ధ సినీ నటుడు కమల్‌హసన్ అభిమాన రాజకీయ నాయకుడు ఎ.పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావడం విశేషం.

పర్యావరణాన్ని విస్మరించవద్దు

టీఎస్ ఐఐసీ ఎండీ నరసింహారెడ్డి



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : పరిశ్రమల వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతుంద న్నది ఎంత నిజమో అంతే స్థాయిలో పర్యావరణానికి హానీ కలుగుతుందని ఈ.వీ.నరసింహారెడ్డి టీఎస్ఐఐసీ, ఎండీ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మాసబ్ ట్యాంక్‌లోని ఫ్యాప్సీ భవన్‌లో ఇండస్ట్రియల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై సెమినార్ జరిగింది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పారిశ్రామిక, ఆర్థిక మరియు వాణిజ్య మండళ్ల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో అధికశాతం కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలు ఫార్మా మరియు కెమికల్ కర్మాగారాలేనన్నారు. వ్యాపారభివృద్ధిలో ముందుకు వెళ్లే ప్రతి యాజమాని పర్యావరణాన్ని కాపాడే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి పరిశ్రమలో సొంత పారిశ్రామిక వ్యర్థాల శుద్ధి వ్యవస్థను ఏర్పాటు చేసుకో వాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అభివృద్ధి చేస్తున్న ప్రతి పారిశ్రామిక వాడ 100 శాతం పర్యావరణ పరిరక్షణ కేంద్రంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న వరం గల్ పారిశ్రామిక వాడ 100 శాతం పర్యావరణహితంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి విషయాలను కార్మికుడి నుంచి యాజ మాని వరకు అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కంపెనీ నుంచి వచ్చే వ్యర్థాల తరలిం పునకు ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను ప్రతి కంపె నీలో ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. వేస్టేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లపై ప్రభుత్వం త్వరలో యాక్షన్ ప్లాన్ రూపొందించనుందన్నారు. కంపెనీలు ఇచ్చే సీఎస్ఆర్ నిధుల కింద పర్యావరణానికి మేలు చేసే విధంగా మరిన్ని సరి కొత్త ప్రాజెక్టులను రూపొందించ డానికి కృషి చేస్తామన్నారు. ఎఫ్యాప్సీ అధ్యక్షుడు గౌర శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

టౌన్‌షిప్‌లుగా పారిశ్రామిక పార్కులు

నోటిఫికేషన్ జారీ..నేటినుంచి అమలులోకి

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని 4 ఇండస్ట్రియల్ పార్కు లను ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌లుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కు మార్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ టౌన్ షిప్‌లు వేటికవే ప్రత్యేక స్థానిక అధికారాలు ఉంటాయి. మా ధా పూర్, ఇబ్రహీంపట్నం, కుత్బు ల్లా పూర్, వరంగల్‌లో ఉన్న పార్కులను ప్రత్యేక స్థానిక సం స్థలు గా మారుస్తూ నోటిఫికేషన్ జారీ చేశా రు. బుధవారం నుంచే ఉత్త ర్వులు అ మ లులోకి వస్తాయని అర్వించదర్ కుమా ర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటి పార్కులు, సెజ్‌లు ఉన్న నాన గ్‌రామ్‌గూడ, గచ్చిబౌలి ప్రాంతాలు కూడా టౌన్ షిప్ లుగా మారుతాయి. టౌన్ షిప్, సెజ్‌ల ద్వారా వచ్చే ఆదాయంలో 35 శాతం టౌన్ షిప్ అభివృద్ధికై విని యో గిస్తారు.

హోంశాఖ విభజన భేటీ వాయిదా

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : విభజన చట్టం అమలుపై కేంద్ర హోంశాఖ సమీక్షా సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈనెల 23న ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. విభజన జరిగి సుమారు నాలుగేళ్లు కావస్తుండడంతో చట్టంలోని అంశాల అమలుపై హోంశాఖ కార్యదర్శి సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకోసం ముందుగా ఈనెల 21న సమావేశం కావాలని నిర్ణయించారు. అయితే అదే రోజున తెలంగాణ రాష్ట్రానికి జాతీయ ఎస్సీ కమిషన్ పర్యటన ఉండడంతో, మరో తేదీన నిర్వహించాలని కోరింది. దాంతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించాలని భావించారు. అయితే ఆ తేదీన కూడా పలు కారణాలతో వాయిదా పడింది. ఈ మేరకు ఉభయ రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ సమాచారాన్ని పంపింది. తదుపరి సమావేశం తేదీని తర్వాత మళ్లీ చెపుతామని హోంశాఖ పేర్కొంది.

టీఆర్ఎస్‌కు భయమెందుకు

టీపీసీసీ అధికార ప్రతినిధి నగేష్

హైదరాబాద్,ఆంధ్రప్రభ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే బస్సు యాత్ర టీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని టీ పీసీసీ అధికార ప్రతినిధి నగేష్ అన్నారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ బస్సుయాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతామన్నారు.

కాంగ్రెస్ పార్టీ చేపట్టే యాత్రను అభివృద్ధి నిరోధక యాత్రని టీఆర్ఎస్ నేతలు విమ ర్శించడం సరికాదన్నారు. సచివా లయానికి రాని సీఎం చంద్ర శేఖర్‌రావుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

ఆర్టీసీ కార్మికులను పట్టించుకోరా?

టీ పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి

తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన ఆర్టీసీ కార్మికులకు కొత్త వేతన సవరణను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని టీ పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి ప్రశ్నించారు. సకల జనుల సమ్మెలలో పాల్గొన్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవులుగా పరిగణిస్తామన్న హామీ ఏమైందన్నారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో ఆర్టీసీలో నెలకొన్న సమ స్యలపై టీ పీసీసీ చీఫ్ ఉత్త మ్‌కుమార్‌రెడ్డికి కార్మికులు విన తిపత్రం అందజేశారు.

నేడు టీపీసీసీ సేవాదళ్ సమావేశం

టీ పీసీసీ సేవాదళ్ చైర్మన్ కనుకుల జనార్ధన్‌రెడ్డి

టీ పీసీసీ సేవాదళ్ సమావేశం గురువారం గాంధీభవన్‌లో జరుగుతోందని టీ పీసీసీ సెవాదళ్ కమిటి చైర్మన్ కనుకుల జనార్ధన్‌రెడ్డి తెలిపారు. గాంధీభవన్ ఆవరణలోని ఇందిరాగాంధీభవన్‌లో ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ రామచంద్ర కుంతియా, టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టివిక్రమార్క, సీఎల్పీ నేత జానారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర ఇన్‌చార్జీ కె కె పాండేతో పాటు పలువురు సీనియర్లు హాజరవుతారని ఆయన తెలిపారు.

కిడ్నీ బాధితులకు నెలకు 10వేలు ఇస్తాం

ప్రజా సంకల్పయాత్రలో జగన్

ఒంగోలు, ప్రభ న్యూస్ బ్యూరో : తాను అధికారంలోకి వస్తే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు జీవన భృతి అందిస్తానని వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా బుధవారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని తిమ్మపాలెం, చెరువుకొమ్ముపాలెం, కె. అగ్రహారం, పరుచూరివారిపాలెం గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వెంగళాపురం వద్ద కనిగిరి నియోజకవర్గంలోకి జగన్ ప్రవేశించారు. తిమ్మాపురం నుంచి పాదయాత్ర ప్రారంభించిన వెంటనే కొండపి నియోజకవర్గానికి చెందిన అనేకమంది మహిళలు ఆయనను కలిసి డ్వాక్రా రుణాలు అందకపోవడంపై వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని చివరి గ్రామాల్లో ఫ్లోరిన్ విపరీతంగా ఉందని, దీనివల్ల కిడ్నీ వ్యాధులు వస్తున్నాయని, కాళ్లు వంకర పోతున్నాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పథకం ద్వారా నెలకు రూ.10వేలు భృతికల్పిస్తామని హామీ ఇచ్చారు.

బావను మించిన ఘనుడు

- అక్రమాలపై ముందే అప్రమత్తమైన శ్రీనివాసరెడ్డి
- ఏసీబీ కార్యాలయంలో లొంగుబాటు–అరెస్టు
- ఎస్.ఆర్.నగర్ నివాసంలో సోదాలు..అభించని ఆధారాలు
- పురుషోత్తంరెడ్డి కస్టడీపై నేడు నిర్ణయం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : హెచ్ఎండిఎ అధికారి పురుషోత్తం రెడ్డి బావమరిది శ్రీనివాస్‌రెడ్డి ఎట్టకేలకు ఎసిబికి చిక్కాడు.గడచిన మూడు వారాలుగా ఎసిబికి చుక్కలు చూపించిన శ్రీనివాస్‌రెడ్డి చివరకు న్యాయవాదితో కలిసి ఎసిబి కార్యాలయానికి వచ్చాడు. వెంటనే అధికారులు ఆయనను ఎస్ఆర్ నగర్‌లోని ఇంటికి తీసుకు వెళ్ళి సోదాలు జరిపారు. ఈ సోదాలలో ఎసిబికి నిరాశే ఎదురైంది.

పురుషోత్తంరెడ్డికి చెందిన వందల కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులను ఎసిబి గుర్తించిన విషయం తెలిసిందే. ఈయన బావమరిది అయిన శ్రీనివాస్‌రెడ్డిని అరెస్టు చేస్తే మరిన్ని ఆస్తులు బయటపడుతాయని ఎసిబి అధికారులు భావించారు. పురుషోత్తంరెడ్డి ఆస్తులపై ఎసిబి అధికారులు దాడులు ప్రారంభించినప్పటి నుంచి శ్రీనివాస్‌రెడ్డి కూడా అజ్ఞాతంలోకి వెళ్ళాడు. పురుషోత్తంరెడ్డి అక్రమార్జనలో శ్రీనివాస్‌రెడ్డి కీలకుడని ఎసిబి గుర్తించింది. లే అవుట్లు, భవన నిర్మాణాల అనుమతుల విషయంలో శ్రీనివాస్‌రెడ్డి చాలా మందికి మధ్యవర్తిగా వ్యవహరించి పనులను చక్కబెట్టాడని ఎసిబి దర్యాప్తులో వెలుగు చూసింది. అంతేకాకుండా పురుషోత్తంరెడ్డి అధికారాన్ని అడ్డు పెట్టుకున్న శ్రీనివాస్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారంలోనూ వెలుగు వెలిగాడని, ఆయన కూడా కోట్ల రూపాయల ఆస్తులను కూడబెట్టినట్లు ఎసిబి అనుమానించింది.ఈ మేరకు శ్రీనివాస్‌రెడ్డికి చెందిన కొన్ని ఆస్తులను కూడా గుర్తించి సీజ్ చేసింది. పురుషోత్తం రెడ్డికి బినామీగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డిని విచారిస్తే మరిన్ని వివరాలు తెలియవచ్చని అధికారులు భావించారు. అధికారుల అనుమానాలకు తగినట్లుగానే దాడులు ప్రారంభమైనప్పటి నుంచి శ్రీనివాస్‌రెడ్డి కనిపించకుండా పోయారు. సంజీవరెడ్డినగర్‌లోని ఆయన ఇంటికి కూడా తాళం వేసి ఉన్నట్లు తేలింది. దీంతో అధికారులు ఆయన ఇంటి వద్ద బందోబస్తును ఏర్పాటు చేసి శ్రీనివాస్‌రెడ్డి కోసం గాలింపును తీవ్రం చేశారు.

ఇదే సమయంలో శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో సోదాలకు అనుమతి కోరుతూ కోర్టులోనూ పిటిషన్ వేశారు. ఎసిబి పిటిషన్‌ను పరిశీలించిన ప్రత్యేక కోర్టు శ్రీనివాస్‌రెడ్డిని ఎసిబి ముందు లొంగిపోవాలని, న్యాయవాది సమక్షంలో ఇంట్లో సోదాలను నిర్వహించాలని ఆదేశించింది. గడచిన మూడు రోజులుగా శ్రీనివాస్‌రెడ్డి కోసం ఎసిబి అధికారులు ఎదురు చూస్తున్నారు. చివరకు బుధవారం ఎసిబి ఎదుట హాజరైన శ్రీనివాస్‌రెడ్డితో పాటు న్యాయవాదితో కలసి ఎస్ఆర్ నగర్‌లోని ఇంట్లో సోదాలను నిర్వహించగా ఎలాంటి ఆస్తి పత్రాలు, కానీ, విలువైన వస్తువులు, నగలేవీ లభించలేదు.

పురుషోత్తంరెడ్డి కస్టడీపై నేడు నిర్ణయం

మరో పక్క పురుషోత్తంరెడ్డి కస్టడీకి ఇవ్వాలంటూ ఎసిబి వేసిన పిటిషన్‌పై కోర్టు గురువారం నిర్ణయం వెల్లడించనుంది.

ఎసిబి కస్టడీ పిటిషన్‌పై పురుషోత్తంరెడ్డి న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. దాదాపు 15 రోజులు వేర్వేరు ప్రాంతాలలో దాడులు నిర్వహించి అనేక ఆస్తులున్నట్లు గుర్తించారని, ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారించడం వల్ల వచ్చే అదనపు సమాచారం ఏమీ లేదని పేర్కొన్నారు. పురుషోత్తంరెడ్డిని వేధించేందుకే అధికారులు కస్టడీకి తీసుకోవాలని భావిస్తున్నారని పేర్కొన్నారు.

జాగ్రత్త పడిన శ్రీనివాస్‌రెడ్డి

పురుషోత్తంరెడ్డి ఆస్తులపై సోదాల విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌రెడ్డి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాడని ఎసిబి అధికారులు అనుమానిస్తున్నారు. ఎస్ఆర్ నగర్‌లోని ఆయన ఇంట్లో అధికారులు దాదాపు అయిదు గంటల పాటు సోదాలు నిర్వహించినప్పటికీ ఎలాంటి విలువైన ఆస్తి పత్రాలు, నగదు, నగలు ఏవీ లభ్యం కాకపోవడంపై అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డిని మరింత లోతుగా విచారిస్తే తప్ప వాస్తవాలు వెలుగులోకి రావని భావిస్తున్న అధికారులు అతడిని అరెస్టు చేశారు. గురువారం ఎసిబి కోర్టులో హాజరు పరచి కస్టడీకి ఇవ్వాలని కోరాలని అధికారులు నిర్ణయించారు.

స్వేచ్ఛగా ప్రభుత్వ దర్యాప్తు

కాని పక్షంలో మేం చూస్తాం

• ప్రచారం కోసం పిల్ వేయవద్దు • కోర్టులో ప్రసంగాలు చేయవద్దు • పీఎన్‌బీ కుంభకోణంపై సుప్రీం కోర్టు • సిట్ ఏర్పాటుపై కేంద్రం వ్యతిరేకత

నీరవ్ ఫామ్‌హౌస్‌కు సిబిఐ సీలు

ముంబైకి సమీపంలోని అలీబాగ్ ప్రాంతంలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీకి చెందిన విలాసవంతమైన ఫామ్‌హౌస్‌కు సిబిఐ బుధవారం సీలు వేసిందని అధికారులు తెలిపారు. అరేబియా సముద్రానికి అత్యంత సమీపంలో, 1.5 ఎకరాల విస్తీర్ణంలోని ఫామ్‌హౌస్‌ను నీరవ్ మోడీ 2004లో రూ.32 కోట్లకు కొనుగోలు చేశాడు. తన విలువైన ఆభరణాల సేకరణను క్లయింట్ల ఎదుట ప్రదర్శించడంలో భాగంగా వారికి పార్టీలు ఇవ్వడానికి ఈ ఫామ్‌హౌస్‌ను నీరవ్ వేదికగా చేసుకునేవాడు అని వారు చెప్పారు. ముంబైకి దాదాపు 100 కి.మీ.ల దూరంలో రాయగడ్ జిల్లాలో ఉన్న ఆ ఫామ్‌హౌస్‌లో 12,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐదు పడక గదులతో కూడిన ఒక బంగాళా, అతి పెద్ద ఈత కొలను, ఒక సినిమా హాలు, ఒక గ్రంథాలయం ఉన్నాయని తెలిపారు.




భువనేశ్వర్‌లోని నీరవ్ మోడీ జ్యువెలరీషాపులో సోదాలు (ఇన్‌సెట్‌లో ముంబై పోలీసుల అదుపులో విపుల్ అంబానీ)

న్యూఢిల్లీ: పిఎన్‌బీ కుంభకోణం దర్యాప్తును ప్రభుత్వం సర్వ స్వతంత్రంగా చేపట్టాలని సుప్రీం కోర్టు పేర్కొంది. ఏజెన్సీలు దర్యాప్తును సక్రమంగా చేయని పరిస్థితుల్లో మాత్రమే తాము రంగంలోకి దిగుతామని చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఎ.ఎం.ఖన్‌విల్కర్, డి.వై.చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం తెలిపింది. కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు దిశగా కేంద్రాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ న్యాయవాది వినీత్ ధండా దాఖలు చేసిన ఒక ప్రజాప్రయోజనవ్యాజ్యాన్ని(పిల్) కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ కె.కె.వేణుగోపాల్ నిర్ద్వంద్వంగా వ్యతిరేకించారు. కుంభకోణంపై దర్యాప్తు మొదలైందని, ఎఫ్ఐఆర్ దాఖలైందని ఆయన తెలిపారు. ప్రభుత్వం కావాలసినవి చేయని పక్షంలో అప్పుడు మీరు(పిటిషనర్) రావొచ్చు. అలాగని ప్రభుత్వ ఏజెన్సీలు చర్యకు ఉపక్రమించలేదని కాదు అని ధర్మాసనం పేర్కొంది. విజయ్ మాల్యాకు సంబంధించి ఇలాంటి ఒక కేసులో ప్రభుత్వం ఏమీ చేయకపోవడంతో యావత్ దేశం ఏం జరుగుతుందాని ఆసక్తిగా తిలకిస్తున్న తరుణంలో కేంద్రానికి ఒక నోటీసు జారీ చేయడం లేదా ఒక నివేదిక ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ ధండా కోరారు. మీరు ఒక పిటిషన్‌పై వాదించాల్సిన పద్ధతి ఇది కాదు. ప్రచారం పొందడానికే అన్నట్టుగా ఉంది అని పిటిషనర్‌ను ఉద్దేశించి ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రం వైఖరిని వేణుగోపాల్ ప్రవేశపెడుతున్న తరుణంలో ధండా జోక్యం చేసుకోవడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇవి ప్రచారానికి ఉద్దేశించిన వ్యాజ్యాలు అని ధర్మాసనం ఆక్షేపించింది. ఇవాళ్టికి మేం ఏమీ చెప్పడంలేదు అని పేర్కొన్న తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. అదే రోజున పిటిషన్‌పై అటార్నీ జనరల్ అభ్యంతరాలను వింటామని తెలిపింది. నీరవ్ మోడీ, తదితరులను దేశానికి రప్పించే ప్రక్రియను రెండు మాసాల్లో చేపట్టేలా కేంద్రాన్ని ఆదేశించాలని పిల్ అభ్యర్థించింది.

డొల్ల కంపెనీలపై ఈడీ దాడులు

ముంబై/న్యూఢిల్లీ: పిఎన్‌బి కుంభకోణంలో మనీ లాండరింగ్‌కు సంబంధించి ఈడీ ముంబైలో నాలుగు డొల్ల కంపెనీలు సహా దేశవ్యాప్తంగా మొత్తం 17 చోట్ల బుధవారం దాడులు జరిపింది. ముంబైలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, ఆయన మేనమామ, గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ మెహుల్ చోక్సీ, తదితరులకు చెందినట్టుగా భావిస్తున్న నాలుగు డొల్ల కంపెనీలపై దాడులు జరిపింది. సదరు డొల్ల కంపెనీలు ముంబైలోని ఒపెరా హౌస్, పెద్దార్ రోడ్, గోరేగావ్(ఈస్ట్). పొవాయి ప్రాంతాల్లో ఉన్నాయి. రానున్న రోజుల్లో మరికొన్ని డొల్ల కంపెనీలపై దాడులు జరుగుతాయని ఈడీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఏజెన్సీ ఇప్పటిదాకా రూ.5,726 కోట్ల విలువైన వజ్రాలు, స్వర్ణాభరణాలను జప్తు చేసింది. జప్తు చేసిన వాటిని స్వతంత్రంగా విలువ కట్టిస్తామని తెలిపింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద రానున్న రోజుల్లో దాదాపు మూడు డజన్ల ఆస్తులను ఈడీ జప్తు చేస్తుందని ఓ అంచనా. ఈ వారం హాజరు కావాలని నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీలకు ఈడీ సమన్లు జారీ చేసింది.

పిఎన్‌బి జిఎం అరెస్ట్

పిఎన్‌బి కుంభకోణానికి సంబంధించి ఇక్కడి పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్(క్రెడిట్) గా పనిచేస్తున్న రాజేశ్ జిందాల్‌ను సిబిఐ అధికారులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. కుంభకోణానికి కీలకంగా మారిన ముంబైలోని బ్రాడీ హౌస్ బ్రాంచ్‌కు రాజేశ్ జిందాల్ 2009-11 మధ్య కాలంలో హెడ్‌గా పనిచేశారు. వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ కంపెనీలకు రూ.11,400 కోట్ల విలువైన లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్(ఎల్‌ఒయులు) జారీ రాజేశ్ జిందాల్ హయాంలోనే జరిగిందని అభియోగం.

సిబిఐ కార్యాలయంలో కొఠారీ విచారణ

రొటోమాక్ యజమాని విక్రమ్ కొఠారీని సిబిఐ బుధవారం ప్రశ్నించింది. ఏడు జాతీయ బ్యాంకుల కన్సార్టియమ్‌కు రూ.3,695 కోట్ల రుణం ఎగవేత అభియోగానికి సంబంధించి ఇక్కడి సిబిఐ ప్రధాన కార్యాలయం వద్ద కొఠారీని ప్రశ్నించడం ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. అంతకు ముందు ఆయన కంపెనీ, నివాసం ఉన్న కాన్పూర్‌లో కొఠారీని ప్రశ్నించినట్టు వారు చెప్పారు. సిబిఐ అధికారులు ఆయన్ను ఇక్కడి ప్రధాన కార్యాలయానికి పిలిపించుకొని ప్రశ్నించారు.

పిఎన్‌బి కుంభకోణంపై సిద్ధరామయ్య, యడ్యూరప్ప ట్వీట్ల యుద్ధం

బెంగళూరు: పిఎన్‌బి కుంభకోణంపై కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కర్నాటక బీజేపీ అధ్యక్షుడు యడ్యూరప్ప బుధవారం ట్వీట్ల సమరం సాగించారు. 2015 లో సివిల్ కోర్టు ఉత్తర్వును ఉల్లంఘించి కర్నాటక నుంచి పారిపోయేలా మెహుల్ చోక్సీని అనుమతించారంటూ యడ్యూరప్ప సీఎంను విమర్శిస్తూ ట్వీట్ చేశారు. విధులు నిర్వర్తించాల్సిన పిఎన్‌బి, సిబిఐ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, పిఎంఒ నిద్రిస్తుండగా సంబంధం లేని కేసులో మీరు నన్ను నిందిస్తున్నారు అంటూ యడ్యూరప్పపై సిద్ధరామయ్య ప్రతి ట్వీట్ చేశారు. ఆ క్రమంలో ట్వీట్లకు కార్టూన్లు తోడు కావడం విశేషం.

ఐటి సోదాల్లో రూ.145 కోట్లు జప్తు

పిఎన్‌బి కుంభకోణానికి సంబంధించి (ఈడీ) బుధవారం ముంబైలో నాలుగు డొల్ల కంపెనీలను కలుపుకొని దేశ వ్యాప్తంగా 17 చోట్ల దాడులు జరిపింది. రూ.10 కోట్ల విలువైన వజ్ర, స్వర్ణాభరణాలను స్వాధీనం చేసుకుంది. దీంతో ఇప్పటిదాకా ఈడీ స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ. 5,736 కోట్లకు చేరుకుంది. నీరవ్ మోడీ గ్రూప్‌నకు చెందిన మొత్తం 141 బ్యాంకు ఖాతాలను, రూ.145.74 కోట్ల విలువైన ఎఫ్‌డీ జప్తు చేసింది.

పిఎన్‌బి చెల్లింపులపై ఆర్థిక శాఖ భేటీ

ఆర్థిక మంత్రిత్వ శాఖ పిఎన్‌బి, ఇతర బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులతో త్వరలో సమావేశం కానుంది. బ్యాంకు జారీ చేసిన ఎల్‌ఒయూలను వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, అతడి సహచరులు మోసపూరితంగా వినియోగించుకొని ఇతర బ్యాంకుల నుంచి రూ.11,400 కోట్ల మేరకు రుణాల పొందారని అభియోగం. ఈ నేపథ్యంలో సంబంధిత బ్యాంకులకు రుణాల తిరిగి చెల్లింపు అంశంపై ఆర్థిక మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగనుంది. సదరు బ్యాంకులు, పిఎన్‌బీ మధ్య చెల్లింపు అంశంపై ఒకసామరస్య పూర్వకమైన పరిష్కారానికి ఆర్థిక సేవల విభాగం త్వరలో ఒక సమావేశం నిర్వహించనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

లక్ష కోట్లు దోచేశారు

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది సుప్రీం కోర్టుకు ఆర్‌బీఐ సూచనప్రాయంగా తెలియజేసింది. ఏదైనా సంస్థ లేదా పారిశ్రామిక వేత్త బ్యాంకుల వద్ద తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించే సామర్థ్యం ఉన్నప్పటికీ చెల్లించని వారిని ఆర్‌బీఐ ఉద్దేశపూర్వక ఎగవేత దారులుగా నిర్వచించింది.

బ్యాంకు	పాత బకాయిలు	ఎగవేత దారులు
ఎస్‌బీఐ	- రూ. 27, 716 కోట్లు	1665
పీఎన్‌బీ	- రూ. 12, 574 కోట్లు	1018
బ్యాంక్ ఆఫ్ ఇండియా	- రూ. 6, 104 కోట్లు	314
బ్యాంక్ ఆఫ్ బరోడా	- రూ. 5,342 కోట్లు	243
యూనియన్ బ్యాంకు	- రూ. 4,802 కోట్లు	779
సెంట్రల్ బ్యాంకు	- రూ. 4,492 కోట్లు	666
ఓరియంటల్ బ్యాంకు	- రూ. 4, 244 కోట్లు	420
యూకో బ్యాంకు	- రూ. 4, 100 కోట్లు	338
ఆంధ్రాబ్యాంకు	- రూ, 3, 927 కోట్లు	373
కెనరా బ్యాంకు	- రూ. 3, 691 కోట్లు	473
ఐడీబీఐ బ్యాంకు	- రూ. 3, 659 కోట్లు	83
విజయా బ్యాంకు	- రూ. 3, 152 కోట్లు	12
మొత్తం	**రూ. 1,11,738 కోట్లు**	**9339**

● ఉద్దేశపూర్వక ఎగవేత దారుల జాబితాలో ఎస్‌బీఐ మొదటి వరుసలో ఉంది. 1665 మంది రుణగ్రస్తులు రూ. 27, 716 కోట్ల రూపాయల మేరకు ఈ బ్యాంకును ముంచేశారు. వీరిలో కింగ్‌ఫిషర్ అధినేత విజయ్ మాల్యా (రూ. 1,286 కోట్లు) అగ్రగణ్యుడు. తర్వాతి స్థానాల్లో కాలిక్స్ కెమికల్స్ (రూ. 327 కోట్లు), జేబీ డైమండ్ (రూ. 208 కోట్లు), స్పాన్‌కో (రూ. 347 కోట్లు), జెనిత్ బిర్లా (రూ. 139 కోట్లు) శ్రీరామ్ కార్ప్ (రూ 283 కోట్లు), జూమ్ డెవలపర్స్ (రూ. 378 కోట్లు), ఫస్ట్‌లీజింగ్ (రూ.403 కోట్లు), జీఈటీ ఇంజినీరింగ్ (రూ.406 కోట్లు).

● పంజాబ్ నేషనల్ బ్యాంకుకు 1018 మంది 12,574 కోట్లు ఎగవేశారు. ఇందులో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ ఒక్కడే 11, 400 కోట్లు చెల్లించాల్సి ఉంది. విన్‌సమ్ డైమండ్ (రూ. 899 కోట్లు), నాఫెడ్ (రూ. 224 కోట్లు), యాపిల్ ఇండస్ట్రీస్ (రూ. 248కోట్లు) ప్రధాన ఎగవేతదారులు.

● ఐడీబీఐకి 83 మంది రూ. 3,659 కోట్ల రూపాయలు టోపీ పెట్టారు. రీడ్ అండ్ టేలర్ (రూ. 206 కోట్లు), ఎస్ కుమార్ నేషన్‌వైడ్ (రూ. 834కోట్లు), డెక్కన్ క్రానికల్ (రూ. 269 కోట్లు).

● బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 314 సంస్థలు పెద్ద మొత్తంలో బకాయి పడ్డాయి. సుమారు 6,104 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇందులో రీడ్ అండ్ టేలర్ (రూ. 236 కోట్లు), ఫరెవర్ ప్రీసియస్ డైమండ్ (రూ. 158 కోట్లు), మోహన్ జెమ్స్ (రూ. 158 కోట్లు) సంస్థలున్నాయి.

● బ్యాంక్ ఆఫ్ బరోడా టాప్ డిఫాల్టర్లలో కింగ్‌ఫిషర్ ఎయిర్ లైన్స్‌దే అగ్రస్థానం. రూ. 432 కోట్లు కేఎఫ్ఏ ఎగవేసింది. అదేవిధంగా ఏబీసీ కాట్స్‌పిన్ సంస్థ రూ. 362 కోట్లు ఎగ్గొట్టింది.

● గత 10 ఏళ్లలో బ్యాంకులు రూ. 3, 60, 000 కోట్ల రుణాలను రద్దుచేశాయి. తొమ్మిదేళ్లలో ఈ మొత్తం రూ. 2, 28, 253 కోట్లుగా ఉంది. అదేవిధంగా 2016-17, 2017-18 (మొదటి ఆరు మాసాలు) ఆర్థిక సంవత్సరాల్లో రద్దయిన మొండి బకాయిల విలువ రూ. 1, 32, 659 కోట్లుగా ఉందని ఏజన్సీ వెల్లడించింది.

11 ఏళ్లలో.. రూ.2.60లక్షల కోట్లు

కేంద్రానికి.. ప్రభుత్వ రంగ బ్యాంకులు తలనొప్పిగా మారాయి. ఓ వైపు పథకాలకు నిధుల చెల్లింపుతోపాటు.. మరో వైపు బ్యాంకుల్లోకి ప్రభుత్వ నిధులు పంపింగ్ చేయటం. ప్రతి ఏటా పెరిగిపోతున్న బ్యాంకుల్లోని రుణాల రద్దుతో వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. కార్పొరేట్ చీటింగ్‌కు బ్యాంకులు అడ్డాగా మారాయి. గత 11 సంవత్సరాల్లో ముగ్గురు ఆర్థిక మంత్రులు ప్రణబ్, చిదంబరం, అరుణ్ జైట్లీ హయాంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోకి అక్షరాల రూ. 2 లక్షల 60వేల కోట్లను సమకూర్చారు. ఈ డబ్బు అంతా ఆయా బ్యాంకులు ఇచ్చిన రుణాలను తిరిగి రాబట్టుకోవటంలో విఫలం అయ్యాయి. దీంతో బ్యాంకుల్లో నిధుల కొరత లేకుండా చూడటం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రజా సొమ్మును పంపింగ్ చేసింది.

పీఎస్‌యూ బ్యాంకులకు నిధుల సమకూర్పు

2010-11	: 18,617 కోట్లు
2011-12	: 12,000 కోట్లు
2012-13	: 12,517 కోట్లు
2013-14	: 14,000 కోట్లు
2014-15	: 6,990 కోట్లు
2015-16	: 25,000 కోట్లు
2016-17	: 24,997 కోట్లు
2017-18	: 80,000 కోట్లు
2018-19	: 65,000 కోట్లు



సీఈసీ రక్షణ కోరుతూ...
పిల్‌పై మీ స్పందన ఏంటి..?

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్‌లోని సభ్యుల తొలగింపు తరువాత వారికి రాజ్యాంగ రక్షణను ప్రభుత్వం పొడగించబోదని రెండు దశాబ్దాల కిందే సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ తరపున ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు రాజ్యాంగ రక్షణ కోరుతూ పిల్‌పై స్పందనేంటో తెలియజేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని కోరింది. కానీ ఆర్టికల్ 324(5) ప్రకారం.. చీఫ్ ఎన్నికల అధికారిని తొలగించిన, ముందులాగే రక్షణ, భద్రత కల్పించాలనే నిబంధన ఉంటుంది. ఎన్నికల కమిషనర్లకు సమానమైన రక్షణ కల్పించడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) సవరించడానికి ముందు రాజకీయ పరిమితి అవసరం కావాల్సి ఉంటుందని, ఇది న్యాయ మంత్రిత్వ శాఖ గుర్తురెగాలని అధికారులు వివరించారు. ఒక్కసారి ఎన్నికల కమిషనర్‌ను అపాయింట్ చేసిన తరువాత అతని పదవీ కాలం ముగిసే వరకు (సీఈసీ సిఫార్సు కాకుండా) రక్షణ విషయమై సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని ఓ సీనియర్ ఎన్నికల అధికారి వివరించారు. 1995లో సుప్రీం కోర్టులో టీఎన్ సెన్‌షన్, యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య కొనసాగిన కేసును గుర్తు చేశారు. నేరారోపణలు చేసిన తరువాతే పార్లమెంట్ సీఈసీను తొలగించినప్పుడే రక్షణ తొలగించడానికి వీలుంటుందని విషయాన్ని గుర్తు చేశారు.

రామ మందిరం నమూనాలో..
అయోధ్య రైల్వే స్టేషన్
కేంద్ర మంత్రి మనోజ్ సిన్హా

ఘజియాబాద్: అయోధ్య రైల్వే స్టేషన్‌ను రామమందిరం నమూనాలో పునర్నిర్మించనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి మనోజ్ సిన్హా చెప్పారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌కు ఒక ప్రతిపాదనను సమర్పించినట్లు ఆయన తెలిపారు. 80 కోట్ల రూపాయిల వ్యయంతో అయోధ్య రైల్వే స్టేషన్ పునర్నిర్మాణంతో సహా మొత్తం 200 కోట్ల రూపాయిలతో వివిధ ప్రాజెక్టులకు మనోజ్ సిన్హా శంకుస్థాపన చేశారు. రామమందిరానికి ప్రతిరూపం మాదిరిగా అయోధ్య రైల్వే స్టేషన్‌ను పునర్నించాలని భావిస్తున్నామని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర మంత్రివర్గానికి సమర్పించామని మనోజ్ సిన్హా అన్నారు.

కేంద్రానికి మార్చి 8 తుది గడువు

న్యూఢిల్లీ : పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్‌లో మోహరించిన నాలుగు కంపెనీల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) బలగాలను మార్చి 8 తరువాత ఉప సంహరించుకోవాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. రాష్ట్రప్రభుత్వం డిమాండ్ నేపథ్యంలో మరో నాలుగు వారాలు బలగాలను అక్కడే ఉంచడానికి అనుమతి ఇచ్చినట్టు సుప్రీం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా తెలిపారు. గోర్ఖా జన్‌ముక్తి మోర్చా ఆందోళనల నేపథ్యంలో డార్జిలింగ్‌లో సీఏపీఎఫ్ బలగాలు మోహరించడంతో కేంద్రం, రాష్ట్రం మధ్య విభేదాలు వస్తాయని సుప్రీం తెలిపింది. అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ నేతృత్వంలో పని చేస్తున్న బలగాలను ఉపసంహరించుకోవాలని సుప్రీం జస్టిస్ ఏఎం ఖన్విల్కర్, జస్టిస్ డీవై చంద్రచుద్ ఆదేశించారు.

'తాజ్ సమాధే.. శివాలయం కాదు'

ఆగ్రా: తాజ్‌మహల్ ఒక సమాధి అని ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) తేల్చేసింది. తాజ్‌మహల్ శివాలయం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆగ్రా కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తాజ్‌మహల్ షాజహాన్, ఆయన భార్య ముంతాజ్ మహల్‌ల సమాధి అని పేర్కొంటూ, గతంలో తాజ్‌మహల్ స్థానంలో శివాలయం ఉండేదంటూ వచ్చిన వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టింది.

రోడ్డు ప్రమాదంలో బీజేపీ ఎమ్మెల్యే మృతి

లక్నో: ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో బీజేపీ ఎమ్మెల్యే ఒకరు మృతి చెందారు. బిజ్నూర్‌లోని నూర్పూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే లోకేంద్రసింగ్ నేటి ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని పోలీసులు చెప్పారు. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు సీతాపూర్‌లో ఒక ట్రక్కును ఢీకొనడంతో ఎమ్మెల్యే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే గన్‌మెన్లు ఇద్దరు మరణించారు.


ఇళ్లపైకి దూసుకెళ్లిన లారీ, ఆరుగురు మృతి


భోపాల్: 16 చక్రాల లారీ జబల్‌పూర్‌లో బీభత్సం సృష్టించింది. ఐరన్ రాడ్‌ల లోడ్‌తో వెళ్తున్న ఈ లారీ బరేలా గ్రామ సమీపంలోని నాలుగు ఇళ్లపైకి దూసుకెళ్లింది. దీంతో ఆరుగురు చనిపోయారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బరేలా గ్రామం జబల్‌పూర్ జిల్లా కేంద్రం నుండి 15 కి.మీ దూరంలో ఉంది. ఈ ఘటన జబల్‌పూర్-మండ్లా రోడ్డుపై చోటు చేసుకుంది. దీంతో భద్రతా దళాలు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయని జబల్‌పూర్ డీఐజీ బీఎస్ చౌహాన్ తెలిపారు. దీంతో గ్రామస్తులు రోడ్డుపై ధర్నా చేపట్టారు. లారీపై రాళ్ల వర్షం కురిపించారు. ఈ లారీ ఛత్తీస్‌ఘఢ్ నుండి వస్తోందని, గ్రామస్తులు దాడి చేయడంతో ట్రాక్ చాలా పాడైందని వివరించారు. లారీ డ్రైవర్‌ను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చౌహాన్ వివరించారు.

కుంభకోణాలు.. కుబేర బంధుత్వాలు

● నీరవ్ మోడీకి ముఖేష్ అంబానీ దగ్గరి బంధువే... ● కొఠారీకి గౌతమ్ అదానీ కుటుంబంతో సంబంధాలు

న్యూఢిల్లీ: వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ, రొటొమాక్ పెన్నులసంస్థ అధినేత విక్రమ్ కొఠారీ.. వేలకోట్ల రూపాయల కుంభకోణాలతో బ్యాంకులకు ముచ్చెమటలు పట్టించిన దిగ్గజ వ్యాపారవేత్తలు. కుంభకోణం కేసు దర్యాప్తు లోతుల్లోకి వెళ్తున్నకొద్దీ ఆసక్తికర విషయాలు వెల్లడవుతున్నాయి. అదేవిధంగా, వీరి కుటుంబ నేపథ్యం, బంధుత్వ సంబంధాలను ఆరాతీస్తే మరింత ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నీరవ్‌మోడీ, విక్రమ్ కొఠారీ కుటుంబాలు, దేశీయ దిగ్గజ పారిశ్రామికవేత్తలైన అదానీ, అంబానీ కుటుంబాలకు అత్యంత సన్నిహితమని తేలింది. కార్పొరేట్ ఫ్యామిలీల మధ్య ఆర్థిక వ్యవహారాల మాదిరిగానే, వివాహ అనుబంధాలు కూడా బలంగా పెనవేసుకుంటాయి. నీరవ్, కొఠారి విషయంలో ఈ అంశం మరోసారి రుజువైంది.







హవాయి చెప్పుల వాళ్లూ.. ఆకాశయానం చేయాలి

- బుందేల్‌ఖండ్‌కు ప్రధాని వరాలు
- 20వేల కోట్లతో రక్షణ కారిడార్
- 2.5 లక్షల ఉద్యోగాల కల్పన
- యూపీ పెట్టుబడుల సదస్సులో మోడీ

లక్నో: ఉత్తర్ ప్రదేశ్ కు ప్రధాని మోడీ భారీ నజరానా ప్రకటించారు. అత్యంత వెనకబడిన ప్రాంతమైన బుందేల్ ఖండ్ అభివృద్ధి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయన్నారు. బుదేంల్ ఖండ్ అభివృద్ధి కోసం రూ. 20వేల కోట్లతో రక్షణ పరిశ్రమ కారిడార్ ను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఈ పరిశ్రమ ద్వారా బుందేల్ ఖండ్ లోని 2.5 లక్షల మంది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఉత్తర్ ప్రదేశ్ పెట్టుబడిదారుల సదస్సు -2018 ను ప్రారంభించిన ప్రధాని... యోగి ఆధిత్యనాథ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి బాటలో పయనిస్తోందని కితాబిచ్చారు.ఉత్తర్ ప్రదేశ్ డిఫెన్స్ కారిడార్‌ను ఆగ్రా, అలహాబాద్, లక్నో, కాన్పూర్, ఝాన్సీ, చిత్రకూట్ ల మీదుగా విస్తరించనున్నట్లు ప్రధాని స్పష్టం చేశారు. లక్నోలో రెండు రోజుల పాటుజరగనున్న పెట్టుబడుల సదస్సు ద్వారా ఉత్తర్ ప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులు రాబట్టాలని అక్కడి ప్రభుత్వం యోచిస్తోంది. వివిధ కంపెనీలతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా యూపీ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలనుకూడా పెంచవచ్చని భావిస్తోంది. యూపీ లో ఉన్న వనరులు పెట్టుబడులకు ఎంతో అనుకూలమని ప్రధాని గుర్తు చేశారు. యోగి విధానాలు, ప్రణాళికలు, పనితీరు యూపీ ప్రజల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడతాయన్నారు.

యోగి సారథ్యంలో యూపీలో మార్పు

యోగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రతికూలతలు తొలగిపోయాయని.. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే తమ జీవితాలు మరింతగా బాగుపడతాయని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని తెలిపారు. యోగి ప్రభుత్వం వచ్చిన తర్వాత యూపీలో ఎన్నో మార్పులు వచ్చాయి.. ఆ మార్పులన్నీ కళ్లకు కనిపిస్తున్నాయి. విలువలు పాటించే ప్రభుత్వం సద్గుణమైన పాలన ఎంతో ముఖ్యమైనది. పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోంది.యూపీ ఆర్థిక వ్యవస్థ లో ఎంఎస్‌ఎంఈలు ఎంతో కీలకం. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్నది సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలే. యూపీలో సుమారు 50 లక్షల ఎంఎస్‌ఎంఈలు తమ ఉత్పత్తులను తయారుచేస్తున్నాయి. ఇటీవల కాలంలో మహారాష్ట్రతో ఉత్తర్ ప్రదేశ్ వ్యాపార, వాణిజ్య రంగాల్లో పోటీపడుతోంది. ట్రిలియన్ డాలర్లేలక్ష్యంగా రెండు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ఇలాంటి పోటీ తత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మరింతగా పెంచుతుంది. ఇలాంటి వాతావరణం వల్ల సహకార సమాఖ్య వ్యవస్థ ప్రేరణతో ముందుకు సాగుతోంది. యూపీలో ఇథనాల్, బయోఫ్యూయల్ ల శాతం ఎక్కువ కాబట్టి ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలో క్లీన్ ఎనర్జీ సమస్యకు చక్కని పరిష్కారం లభిస్తుంది. యూపీలో టూరిజం రంగం ఆర్థికాభివృద్ధి లో ఎంతోకీలకం.

పెట్టుబడులకు యూపీ టూరిజం పాలసీ అనుకూలంయూపీ ప్రకటించిన నూతన టూరిజం పాలసీ ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నా.ఎకో టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని... బాత్ రూమ్ స్లిప్పర్లు వేసుకునే వారు కూడా విమానాల్లో ప్రయాణించాలన్నదే తన కోరిక అని మోడీ చెప్పుకొచ్చారు. రైతులకు - పరిశ్రమలకు మధ్య ఉన్న అంతరాన్ని తొలగించి పంట ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఒకవేళ మనం ప్రపంచ స్థాయి ఉత్పత్తులను తయారుచేస్తే.. మనకు ప్రపంచ స్థాయి ప్రమోషన్ లభించి ఆ స్థాయిలోని మార్కెటింగ్ వింగ్ లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.రాష్ట్రానికి 11 నూతన విమానాశ్రయాలను తీసుకువచ్చేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని.. పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వే.. బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే ద్వారా ఆయా ప్రాంతాలు చాలా తక్కువ కాలంలో అభివృద్ధి చెందుతాయన్నారు.

కేంద్ర బడ్జెట్ లో పేర్కొన్నట్లుగా దేశంలో నెలకొల్పే రెండురక్షణ పరిశ్రమ కారిడార్ల లో ఒకటి చెన్నై - బెంగళూరు మధ్య నెలకొల్పనున్నట్లు ఈ నెల ప్రారంభంలో ప్రకటించిన కేంద్రం..మరో కారిడార్‌ను బుందేల్‌ఖండ్‌లో ఏర్పాటుచేయనుంది. చెన్నై- బెంగళూరు మధ్య ఏర్పాటు చేయబోయే డిఫెన్స్ కారిడార్ కోయంబత్తూర్ మీదుగా సాగనుంది. ఇందులో పలు ఇండస్ట్రియల్ క్లస్టర్లను కూడా ఏర్పాటు చేస్తారు. డిఫెన్స్ కారిడార్ల ఏర్పాటు ద్వారా రక్షణ శాఖ కు అవసరమైన ఉత్పత్తులను స్వదేశంలోనే పొందవచ్చని ఇటీవల రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించిన విషయం తెలిసిందే.



నేడు ఈశాన్య రాష్ట్రాల్లో మోడీ ప్రచారం

మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దగ్గరపడుతున్న వేళ బీజేపీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఇప్పటికే బీజేపీ కీలక నాయకులంతా ఈశాన్యా రాష్ట్రాల్లో ను చుట్టేస్తున్నారు. ఈనెల 27న ఈ రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కమల వికాసం కోసం మోడీ ప్రయత్నాలు చేస్తున్నారు. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్ రాష్ట్రాల్లో అధికార పీఠాన్ని అధిష్టించిన బీజేపీ నాగాలాండ్,మేఘాలయలోనూ అదే దూకుడును ప్రదర్శించేందుకు తహతహలాడుతోంది. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. నాగాలాండ్ రాజధాని కొహిమాకు 360 కి.మీ దూరంలో ఉన్న ట్యూన్‌సాంగ్‌లో బీజేపీ నిర్వహించే ఎన్నికల ర్యాలీలో మోడీ పాల్గొంటారు. ట్యూన్‌సాంగ్ జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్న నేపథ్యంలో వాటన్నింటినీ తమ ఖాతాలో వేసుకోవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. ఆ తర్వాత ప్రధాని మేఘాలయలోని వెస్ట్‌గారో జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. 1972 నుంచి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ జిల్లాపై పట్టు సాధించేందుకు బీజేపీ తీవ్ర కసరత్తు చేస్తోంది.



సరిహద్దుల్లో పాక్ ఆర్మీ చాపర్

- సైన్యం అప్రమత్తతతో తోక ముడిచిన పాక్

జమ్ము: దాయాది దేశం పాకిస్తాన్ మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. జమ్ము కాశ్మీర్ లోని పూంచ్ సెక్టర్ లో పిల్ల చేష్టలకు దిగి వెంటనే తోకముడిచింది. నియంత్రణ రేఖకు 300 మీటర్ల దూరంలో పాకిస్తాన్ మిలిటరీ హెలికాప్టర్ ఎంఐ -17 ను సంచరించ డాన్ని గుర్తించిన భారత ఆర్మీ వెంటనే అప్రమత్తమవడంతో చొర బాటు ప్రయత్నాన్ని విరమించుకుంది. బుధవారం ఉదయం 9.45 -10 గంటల మధ్య పూంచ్ సెక్టర్ మీదుగా చొరబాటుకు యత్నించిన పాక్ హెలికాప్టర్ వెంటనే వెనక్కిమళ్లింది. ఇది పాక్ కవ్వింపు చర్యే అని గుర్తించిన ఆర్మీ అధికారులు ఇంకొంచెం సేపైతే చాపర్ ను నేలమట్టం చేసేవారు. భారత సైన్యం అప్రమత్తతతోనే పాక్ తన చర్యలను విరమించుకున్నట్లు తెలుస్తోంది. కవ్వింపు చర్యలను పాల్పడిన పాకిస్తాన్ కు గట్టిగా బుద్ధిచెప్పేలా ఇక్కడి పాక్ హై కమిషన ర్‌కు నోటీసులు ఇవ్వాలని రక్షణ శాఖ అధికారులు భావిస్తున్నారు. అయితే ఖారీ కర్మారా సెక్టర్‌లోనూ ఇలాంటి హెలీకాప్టర్లే సంచరిం చినట్లు అధికారులు చెబుతున్నారు. పదేపదే కాల్పుల విరమణకు పాల్పడు తున్నపాక్ సైన్యం ఈ ఏడాది జరిపిన దాడుల్లో 12 మంది జవాన్లు సహా 75 మంది పౌరులు మృతి చెందారు. చాలామంది గాయపడ్డారు. ఈనేపథ్యంలో హెలికాప్టర్ సంచరించడం కూడా చొరబాటు ప్రయత్నమే అని భారత్ భావిస్తోంది. ఈవిషయాన్ని అంతర్జాతీయ సమాజం ముందు ఉంచాలని అధికారులు యోచిస్తున్నారు.

మైనర్‌పై అత్యాచారం

బాలియా(ఉత్తరప్రదేశ్): బాలియాలోని ఒక గ్రామంలోని రస్రా ప్రాంతానికి చెందిన ఓ నాలుగేళ్ల బాలికపై 14 ఏళ్ల బాలుడు అత్యాచార ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని పోలీసులు బుధవారంనాడు ధృవీకరించారు. బాలిక ఇంటిబయట ఆడుకుంటుండగా 14 ఏళ్ల యువకుడు ఆమెను పక్కకు తీసుకువెళ్లి అత్యాచారం చేసినట్టు పోలీసులు తెలిపారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు ఆ యువకుడిపై ఎఫ్ఐఆర్ నమోదుచేసినట్టు, అతడిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.

గారడీల మోడీ.. 'ప్రజాస్వామ్యాన్నీ మాయం చేయగలరు'

- ప్రధానిపై రాహుల్ తీవ్ర విమర్శలు
- హామీలను గాలికొదిలేశారని మండిపాటు
- స్కామ్‌లపై పెదవి విప్పాలని డిమాండ్

జొవాయ్/ షిల్లాంగ్: కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మ్యూజీషియన్ మోడీ ప్రజాస్వామ్యాన్ని మాయం చేస్తునారని విమర్శలు చేశారు. నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వాళ్లు బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టిన విదేశాలకు పారిపోతుంటే మోడీ వాటిని కంటితుడుపుగా భావిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీ గొప్ప గారడీ ఇమేజ్ తో బతుకుతున్నారు. తన గారడీలతో ఉన్నవి లేనట్లుగా..లేనివి ఉన్నట్లుగా మార్చేస్తున్నారు. ఇలా చాలా గారడీలు చేశారు. విజయ్ మాల్యా, లలిత్ మోడీ, నీరవ్ మోడీ లాంటి మోసగాళ్లు బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టి భారత్ నుంచి మాయమై విదేశాల్లో ప్రత్యక్షమౌతున్నారు. భారత దేశ చట్టాలను తుంగలో తొక్కి పారిపోతున్నారు. మోడీజీ కూడా త్వరలో తన గారడీతో భారత్ నుంచి ప్రజాస్వామ్యాన్ని కూడా మాయం చేస్తారు. అని మేఘాలయలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మోడీపై విమర్శలు గుప్పించారు.మూడు సార్లుమేఘాలయలో అధికారాన్ని కైవశం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మరోమారు విజయం కోసం తహతహలాడుతోంది.ఈనెల 27న మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రం మొత్తాన్ని చుట్టేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ, మోడీయే లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధిస్తున్న రాహుల్..కేంద్రంలోని బీజేపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్ని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. ఉద్యోగాల కల్పన ఊసే లేకుండా దాదాపు నాలుగేళ్ల పాలన సాగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అచ్చేదిన్, ప్రతీ ఒక్క పేదవాడి అకౌంట్లో రూ. 15 లక్షలు, రెండుకోట్ల ఉద్యోగాలు వంటి హామీలన్నీ గాలికొదిలేశారని ఫైరయ్యారు. మేఘాలయ ఎన్నికల్లో గెలుపుకోసం బీజేపీ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తుంటే తాము ప్రజల నే నమ్ముకున్నా మన్నారు. ప్రజల వాణిగా ముందుకెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామనిచెప్పుకొచ్చారు. అవినీతిపై రోజు మాట్లాడే ప్రధాని.. ఎన్నికల ప్రచారానికి బీజేపీ చేస్తున్న ఖర్చుల గురించి ఎందుకు పట్టించుకోరని మండిపడ్డారు.



ఆ స్కామ్‌లపై మన్‌కీ బాత్‌లోనైనా మాట్లాడండి

పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కాం, రాఫెల్ ఒప్పందంపై తాను ఎన్ని విమర్శలు చేసినా ప్రధాని మోడీ స్పందించడం లేదని రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ప్రతీ నెల చివరి ఆదివారం తన మనసులోని భావాలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం లోనైనా ఆ స్కాంలపై ప్రధాని నోరు విప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. గత నెల తాను ఇచ్చిన సలహాను మోడీ మరిచారని..కనీసం ఈనెలలో నిర్వహించే మన్ కీ బాత్‌లోనైనా ..నీరవ్ మోడీ 22వేల కోట్ల బ్యాంక్ లూటీ, 58వేల కోట్ల రాఫెల్ ఒప్పందంపై మాట్లాడాలని అన్నారు. ఈ స్కాంల గురించి ప్రధాని నోటినుంచి వెలువడే మాటల కోసం దేశ ప్రజలు ఎదురుచూస్తు న్నారని రాహుల్ గుర్తు చేశారు.


24 నుంచి కర్నాటక టూర్

న్యూఢిల్లీః కర్నాటక అసెంబ్లీ ఎన్నికలసమీపిస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలోనూ రాహుల్ గాంధీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. బస్సుయాత్రతో ఇప్పటికే కేడర్ లో నూతనోత్తేజాన్ని నింపి..ప్రజలకు చేరువైన రాహుల్... మరోసారి అధికారమే లక్ష్యంగా ఈనెల 24 నుంచి మూడ్రోజుల పాటు కర్నాటకలో పర్యటించనున్నారు. బెల్గాం, విజయపుర, బగల్‌కోట్, ధావాడ్ జిల్లాల్లో రాహుల్ పర్యటన కొనసాగనుంది. ముంబై- కర్నాటక ప్రాంతాల్లోనే రాహుల్ మూడ్రోజుల పర్యటన సాగుతుందని ఏఐసీసీ కార్యదర్శి మాణిక్యం టాగూర్ తెలిపారు. ఈ జిల్లాల్లోనూ రాహుల్ బస్సు యాత్ర నిర్వహించే అవకాశముందన్నారు.

ప్రియా వారియర్‌కు ఊరట

న్యూఢిల్లీ : కేరళ నటి ప్రియా ప్రకాశ్ వారియర్‌కు సుప్రీం కోర్టు తీపు కబురు అందించ్చింది. ప్రియా నటించిన మలయాళ సినిమా 'ఒరు ఆదార్ లవ్'లోని పాటపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పోలీసు కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆమెకు వ్యతిరేకంగా తెలంగాణ, మహారాష్ట్రల్లో నమోదైన కేసులపై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఎఎం ఖన్విల్కర్, డీవై చంద్రచౌద్ బుధవారం స్టే విధించారు. పాట విషయమై దేశంలో ఏ రాష్ట్రంలో కూడా నటి ప్రియ, సినీ దర్శకుడు, నిర్మాతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది. అలాగే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులకు సుప్రీం నోటీసులు జారీ చేసింది. ఈ కేసుల విషయంలో క్రిమినల్ చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలంటూ ప్రియా ప్రకాశ్ తన న్యాయవాది పల్లవి ప్రతాప్‌తో సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయ స్థానం బుధవారం స్టే విధించడంతో ప్రియాకు భారీ ఊరట లభించినట్టయింది. 18 ఏళ్ల ప్రియా వారియర్ తీసిన ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ అవుతున్న విషయం తెలిసిందే. కేరళలోని త్రిశ్సూర్ జిల్లాలోని ఓ కళాశాలలో వారియర్ బీకాం విద్యనభ్యసిస్తున్నది. ముస్లిం మనోభావాలు దెబ్బతీసే విధంగా ఈ సినిమాలో పాట చిత్రీకరణ జరిగిందని, ప్రియా ప్రకాశ్‌తో పాటు చిత్ర దర్శక, నిర్మాతలపై తగిన చర్యలు తీసుకోవాలంటూ ఫరూక్‌నగర్‌కు చెందిన కొంత మంది యువకులు ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే...

'ఎయిర్ ఇండియా'పై తేలని వాటా



న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియా వాటా అమ్మకంపై ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని ఆ శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు బుధవారంనాడు వెల్లడించారు. ఎయిర్ ఇండియా ప్రైవేటైజేషన్‌కు గత ఏడాది కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, అయితే దీంట్లో ప్రభుత్వం, ప్రైవేటు దార్లను వాటాదార్లుగా చేర్చుకొనేందుకు అంగీకరించిందని, ఈ విషయాన్ని నిర్ణయించడానికి కొందరు మంత్రులను నియమించిన విషయం విదితమే. అయితే, ఇంకా వారు ఫైనల్ నిర్ణయానికి రాలేదని, కొన్ని సందేహాలు, సూచనలు కొందరు మంత్రుల నుంచి వెలువడుతున్నాయని, ఎయిర్ ఇండియాకు వాటా ఎందుకని ఇంకొందరు అంటున్నారని, విమానయాన సంస్థలకు మార్కెట్ బాగానే ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో అప్పులు పూడ్చుకోవచ్చని అంటున్నారు. వారి సలహా, సూచనలను స్వాగతిస్తున్నామని మంత్రి రాజు విలేకరుల సమావేశంలో వివరించారు. ఎంత శాతం అమ్మకం వాటా అనేది ఇంకా చర్చల్లోనే ఉందని, ఇంకా ఓ నిర్ణయానికి రాలేదని తెలిపారు. ప్రైవేటు సంస్థలకు 51 శాతం కంటే ఎక్కువ వాటా ఇవ్వచ్చని ఫిబ్రవరి నెల మొదట్లో మరో విమానయాన మంత్రి జయంత్ సిన్హా పేర్కొన్నారు.

భారత్‌లో జూనియర్ ట్రంప్

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు తనయుడు జూనియర్ ట్రంప్ వారం రోజుల వ్యాపార నిమిత్తం భారత్‌కు చేరుకున్నారు. భారత్‌లోని నాలుగు నగరాల్లో నిర్మించిన 'ట్రంప్ టవర్స్' ప్రాజెక్టులకు ప్రచారం కల్పించడం కోసం ట్రంప్ కుమారుడు ఇక్కడికి వచ్చారు. అంతకుముందు ఆయన న్యూఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లోని రియల్ ఎస్టేట్ డెవలపర్లతో భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా, భారత్‌లోని పేదలు ఎలాంటి కష్టనష్టాలొచ్చినా వారి ముఖంపై చిరునవ్వు ఉండటం చాలా గొప్ప విషయమని ఆయన ప్రశంసించారు ఈ దేశంలో ఉన్న 'స్ఫూర్తి' ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చితే చాలా భిన్నంగా ఉందని, అందువల్లనే భారత్ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుందని జూనియర్ ట్రంప్ పేర్కొన్నారు.

హోంశాఖకు నివేదిక



ఢిల్లీ సీఎస్ అన్షు ప్రకాశ్‌పై దాడి కేసులో ఆప్ ఎమ్మెల్యే తీస్ హజారీ కోర్టుకు తరలింపు

న్యూఢిల్లీ : ఢిల్లీ ప్రధాన కార్యదర్శి అన్షు ప్రకాశ్‌పై దాడి ఘటనలో విచారణకు సంబంధించిన నివేదికను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజల్ హోంశాఖకు బుధవారం అందజేశారు. ఢిల్లీ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారని హోంశాఖ వివరించింది. పరిపాలనాపరమైన విషయాలు, ఓ ప్రభుత్వ అధికారితో అనుచితంగా ప్రవర్తించడం వంటి విషయాలపై లోతుగా విచారణ చేయనున్నట్టు తెలిపింది. అదేవిధంగా అధికారులకు, ఢిల్లీలోని రాజకీయనాయకుల మధ్య ఉన్న సంబంధాలపై విచారణ జరుపుతున్నది. తప్పక న్యాయం జరుగుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భరోసా ఇచ్చారని హోంమంత్రిత్వ శాఖ ప్రకటించింది.

జర్నలిజంలో విలువలు పాటించాలి

- రాజు నరిశెట్టికి ఎన్ఆర్.చందూర్ జగతి అవార్డు ప్రదానం
- ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలే వారధి: జస్టిస్ లావు నాగేశ్వర రావు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : జర్నలిజంలో విలువలు, ప్రమాణాలు పాటించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. సమాజంలోని స్థితిగతులకు జర్నలిజం దర్పణంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. బుధవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి నివాసంలో ప్రముఖ పాత్రికేయుడు నరిశెట్టి రాజుకు ఎన్ఆర్.చందూర్ జగతి అవార్డు ప్రదానం చేశారు. అనంతరం ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, లోకకళ్యాణం, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా జర్నలిజం ఉండాలని అన్నారు. నారదుడే మొదటి జర్నలిస్టు అని అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా జర్నలిస్టులు పోరాటం చేశారని, ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా వార్తలు రాశారని గుర్తుచేశారు. సర్వేజనా సుఖినోభవంతు, వసుధైక కుటుంబం అనే మూలసూత్రంతో భారతీయ సంస్కృతి విలువలు కొనసాగుతున్నాయని అన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలే వారధి

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి పత్రికలేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి కదిలించాల్సిన బాధ్యత మీడి యాదేనని అన్నారు. రాజ్యాంగంలో వాక్ స్వాతంత్ర్యం చాలా ముఖ్యమైన హక్కు అని అన్నారు. పత్రి కా స్వేచ్ఛ ఇమిడి ఉందని చెప్పారు. అన్ని రంగాలపై ఉన్న ట్లుగా మీడియాపైనా విమర్శలున్నాయన్నారు. పత్రికలేతమకు తాముగా స్వయం నియంత్రణ పాటించాలన్నారు. వృత్తి నిర్వహణలో నైతిక విలువలను పాటించాలని కోరారు. జర్నలిజం గొప్పదని, అందుకే దానిని ఫోర్త్ ఎస్టేట్ గా అభివర్ణిస్తుంటారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పాత్రికేయులకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని ప్రముఖ పాత్రికేయుడు, అవార్డు గ్రహీత నరిశెట్టి రాజు అన్నారు. భారత్‌లో గౌరీ లంకేష్ తరహాలో అనేకమంది జర్నలిస్టులు టార్గెట్‌గా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో అధ్యక్షుడు మీడియాపై తరుచుగా విమర్శలు చేస్తున్నారని చెప్పారు. మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ కు చట్టాలు తేవడం అభినందనీయమన్నారు.

సుందర్ నర్సరీ ప్రారంభం



ఢిల్లీలో 90 ఎకరాలలో విస్తరించిన సుందర్ నర్సరీని ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యానాయుడు ప్రారంభించారు. అగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్ వర్క్ చైర్మన్ అగాఖాన్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. సిటీ పార్కుగా పిలవబడే ఈ పార్కు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో చేపట్టారు. అగాఖాన్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ నర్సరీని ప్రారంభించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

అమృత్‌సర్‌లో ట్రూడో

- స్వర్ణదేవాలయంలో ప్రత్యేక పూజలు

అమృత్‌సర్: కెనడ ప్రధాని జస్టిన్ ట్రూడో బుధవారం అమృత్‌సర్‌లో పర్యటించారు. ఆయన ఉదయం 10.40 నిమిషాలకు గురు రాందాస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హౌసింగ్, అర్బన్ వ్యవహారాల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి, పంజాబ్ సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి నవజ్యోత్‌సింగ్ సిద్దుతో పాటు పలువురు ఎంపీలు ట్రూడోకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రఖ్యాత గోల్డెన్ టెంపుల్‌ను సందర్శించారు. అదేవిధంగా అమృత్‌సర్ పోలీస్ కమిషనర్ ఎస్ఎస్ శ్రీవాత్సవ్, డిప్యూటీ కమిషనర్ కమల్‌దీప్ సింగ్ సంఘా కూడా ఉన్నట్టు అధికారులు వివరించారు. ట్రూడో పర్యటన నేపథ్యంలో అమృత్‌సర్‌లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ఎస్ఎస్‌పీ, డీఐజీల ఆధ్వర్యంలో 1500 మంది పోలీసులతో పాటు ప్రత్యేక సాయుధ బలగాలను మోహరించారు. గోల్డెన్ టెంపుల్‌తో పాటు మ్యూజియంలో గంటపాటు గడిపారు. జస్టిన్‌తో పాటు ఆయన భార్య సోఫీ, అతని ముగ్గురు పిల్లలు ఎల్లాగ్రేస్, ఎక్స్‌వేర్, హాడ్రిన్ ఉన్నారు. ఈ సందర్భంగా పంజాబ్ సీఎం అమరిందర్ సింగ్‌తో కలిసి సమావేశం అయ్యారు. పంజాబ్‌లో వ్యాపార, వాణిజ్య, పెట్టుబడులు పెట్టేందుకు అమరిందర్‌సింగ్, ట్రూడోను కోరారు. శిరోమణి అకాలీదల్ చీఫ్ సుఖ్‌బీర్ సింగ్ బాదల్, అతని భార్య కేంద్ర మంత్రి హర్స్రిమత్ కౌర్‌బాదల్, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు గోబింద్ సింగ్ లోంగోవాల్ ట్రూడోకు గోల్డెన్ టెంపుల్‌లో ఘన స్వాగతం పలికారు.



అమృత్‌సర్‌లో కుటుంబ సమేతంగా లాంగార్లు తయారు చేస్తున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

క్రీడాప్రభ

విజయ్ హజారే ట్రోఫీ

సెమీఫైనల్లో మహారాష్ట్ర, కర్నాటక

న్యూఢిల్లీ: విజయ్ హజారే ట్రోఫీలో మహారాష్ట్ర, కర్నాటకలు సెమీస్‌కు చేరాయి. బుధవారం ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో జరిగిన తొలి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కర్నాటక బ్యాటింగ్‌ను ఎంచుకుని నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 347 పరుగులు చేసింది. కర్నాటక ఇన్నింగ్స్‌లో ఓపెనర్ మయాంక్ అగర్‌వాల్, రవికుమార్ సావంత్‌లు సెంచరీలతో ఆకట్టుకున్నారు. కెప్టెన్ కరుణ్ నాయర్ 10 పరుగులు చేసి ఔటయ్యాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టును కర్నాటక బౌలర్లు 42.5 ఓవర్లలోనే 244 పరుగులకు ఆలౌట్ చేశారు. దీనితో కర్నాటక 103 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. లెగ్ స్పిన్నర్ శ్రేయాస్ గోపాల్ అద్భుతంగా రాణించి 6.5 ఓవర్లలో 31 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. మీడియం పేసర్ స్టువర్ట్ బిన్ని 8 ఓవర్లలో 45 పరుగులిచ్చి 3 వికెట్లు చేజిక్కించుకున్నాడు. సందీప్, అంబటి రాయుడు క్రీజులో ఉన్న సమయంలో హైదరాబాద్ గెలుస్తుందనిపించినప్పటికి.. రాయుడు(64) ఔట్ కావడంతో పరిస్థితి దిగజారింది. హైదరాబాద్ బ్యాట్స్‌మన్లలో తెలకుపల్లి రవితేజ 53 పరుగులు చేయగా, బావనాంక సందీప్ 42 పరుగులు చేశాడు.

సంక్షిప్త స్కోర్లు

కర్నాటక : 347/8(50 ఓవర్లు) (మయాంక్ అగర్‌వాల్ 140, రవికుమార్ సామంత్ 125,మహ్మద్ సిరాజ్ 5/59, రవి కిరణ్ 2/61)

హైదరాబాద్: 244 ఆలౌట్(50 ఓవర్లు) (రవితేజ 53, అంబటి రాయుడు 64, సందీప్ 42, శ్రేయాస్ గోపాల్ 5/35, స్టువర్ట్ బిన్ని 3/45,

మహారాష్ట్ర గెలుపు

ఇక్కడి పాలం ఎ స్టేడియంలో జరిగిన మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మహారాష్ట్ర ఆల్ రౌండ్ ప్రతిభచూపి సెమీస్‌కు చేరింది. మహారాష్ట్ర, ముంబైపై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మరాఠ జట్టు అన్ని రంగాల్లో రాణించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబైను నిర్ణీత 50 ఓవర్లలో 222 పరుగులకే మహారాష్ట్ర బౌలర్లు కట్టడి చేశారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన మహారాష్ట్ర జట్టు 46.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ముంబై ఇన్నింగ్స్‌లో శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్‌లు పర్వాలేదనిపించారు. అయ్యర్ 35 పరుగులు చేసి ఔటవగా, యాదవ్ 69 పరుగులు చేసి ఔటయ్యాడు. మిగతా బ్యాట్స్‌మన్లు అంతగా రాణించలేదు. ఇటీవల అండర్-19 ప్రపంచకప్‌ను సాధించిన జట్టు కెప్టెన్ పృథ్వీషా ఈ మ్యాచ్‌లో ఆడుతూ 14 పరుగులు మాత్రమే చేశాడు. మహారాష్ట్ర బౌలర్లలో ప్రదీప్ రాదె రాణించి 10 ఓవర్లలో 57 పరుగులిచ్చి 3 వికెట్లు కూల్చాడు. ప్రశాంత్ కోరె 10 ఓవర్లలో 34 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. అనుమప్, సత్యజిత్, దివ్యాంగ్‌లు తలా ఒక వికెట్ చేజిక్కించుకున్నారు. మొత్తానికి ముంబై జట్టు 9 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మహారాష్ట్ర ఓపెనర్లలో రుతురాజ్ గ్యైక్వాడ్ 12 పరుగులుచేసి వెనుతిరగగా, మరో ఓపెనర్ శ్రీకాంత్ ముండే 70 పరుగులు చేసి రనౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. రెండో వికెట్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రాహుల్ తృప్తి 49 పరుగులు చేసి ఔటయ్యాడు. అప్పటికి జట్టు స్కోరు 30.1 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 135 పరుగులు. క్రజులో ఉన్న అంకిత్ బావ్నే, నౌషాద్ షేక్‌లు ఓపికగా ఆడుతూ.. జట్టుకు విజయం చేకూర్చారు. నేడు జరగనున్న మరో రెండు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో సౌరాష్ట్ర బరోడాతో తలపడనుండగా, ఆంధ్ర జట్టు ఢిల్లీతో ఢీకొంటుంది.

సంక్షిప్త స్కోర్లు

ముంబై: 222/9(50 ఓవర్లు) (సూర్యకుమార్ యాదవ్ 69, సత్యజీత్ బచ్చావ్ 1/37, ప్రశాంత్ కొరే 2/34, ప్రదీప్ దాదే 3/57)

మహారాష్ట్ర: 224/3(46.5 ఓవర్లు), (శ్రీకాంత్ ముండే 70, నౌషాద్ షేక్ 51 నాటౌట్, రాహుల్ తృప్తి 49), శివం మల్హోత్రా 1/29, శామ్స్ ములాని 1/45

తైక్వాండోలో మెరిసిన భారత బృందం



హైదరాబాద్: డల్లాస్ అంతర్జాతీయ తాయ్‌క్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో భారతదేశం తరపున పాల్గొన్న ఇన్ఫినో తైక్వాండో సంస్థ ఆధ్వర్యంలోని జట్టు మూడు స్వర్ణాలను గెలుచుకుంది. ఈ టోర్నీ డల్లాస్‌లోని హర్మొంట్ స్టేడియంలో ఈ నెల 10,11 తేదీల్లో జరిగింది. ఈ మేరకు వివరాలను సంస్థ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ ఎం. జయభారత రెడ్డి, ఆశీష్ తనూజాలు బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ పోటీల్లో అమెరికా, కెనడా, మెక్సికో, ఫ్రాన్స్, యూకె, చైనా సహా 21 దేశాలకు చెందిన 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. భారత్‌కు చెందిన కొండా సహదేవ్ ఫిన్ వెయిట్(54 కేజీల విభాగం), 62-67 కేజీల ఫీదర్ వెయిట్ విభాగంలో అబ్దుల్ ఖలీల్, 67-73 కేజీల లైట్ వెయిట్ విభాగంలో సింధు తాపస్వీ స్వర్ణ పతకాలు సాధించారు. పూమ్‌సాయి బ్రేకింగ్ టెక్నిక్ విభాగంలో పాల్గొన్న కొండా సహదేవ్‌కు వరుసగా రెండిట్లోనూ రజత పతకాలు రాగా, అబ్దుల్ ఖలీల్‌కు పూమ్‌సాయిలో స్వర్ణ పతకం, బ్రేకింగ్ టెక్నిక్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. సింధు తాపస్వీకి పూమ్‌సాయిలో రజత పతకంను, బ్రేకింగ్ టెక్నిక్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. దేశంలో తాయ్‌క్వాండో క్రీడను అభివృద్ధి చేయడానికి ఇన్ఫినో తాయ్‌క్వాండో సంస్థ పాటుపడుతోందని.. ఈ ఏడాది దేశంలో అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ టోర్నీని నిర్వహించనున్నామని జయభారత్ రెడ్డి తెలిపారు.

ఫిక్సర్లు మ్యాచ్ ఫిక్సింగ్ చేయాలని ఒక ఆఫర్ ఇచ్చారని అయితే తాను తిరస్కరించానని ప్రపంచ నెంబర్ 2 ర్యాంక్ బ్యాండ్మింటన్ క్రీడాకారుడు మలేసియాకు చెందిన లీ చోంగ్ వెయ్ వెల్లడించాడు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై తన దేశానికి చెందిన ఇద్దరు సహచర షట్లర్లు విచారణకు గురికావడం పట్ల సిగ్గుపడుతున్నానని అన్నట్లు బుధవారం స్థానిక మీడియాలో ప్రచురితమైన ఒక నివేదిక వెల్లడించింది. రెండేళ్ల క్రితం ఫిక్సర్లు తనను కలిశారని లీ చెప్పాడు. 'డబ్బు నాకు ముఖ్యం కాదు, జాతి గౌరవం ముఖ్యం. దానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తాను. దేశ గౌరవాన్ని కాపాడటం నా బాధ్యత' అని లీ తెలిపాడు. గత వారం ఇద్దరు మలేసియన్ షట్లర్లు ఫిక్సింగ్ కుంభకోణంలో ఇరుక్కొని ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బీడబ్ల్యుఎఫ్)చే విచారణకు గురైన నేపథ్యంలో లీ తన అనుభవాన్ని మీడియాకు వెల్లడించాడు. ఈ విచారణలో ఆ ఇద్దరు షట్లర్లు దోషులని తేలితే వారిపై జీవిత కాల నిషేధాన్ని ఎదుర్కొంటారు. 'నా తోటి ఆటగాళ్లపై వచ్చిన ఆరోపణలపై అగ్ర శ్రేణి క్రీడాకారుడిగా సిగ్గు పడుతున్నాను. ఇది మలేసియా ప్రాభవానికి మచ్చ తెస్తుంది' అని లీ అన్నాడు. అయితే ఆ ఇద్దరు షట్లర్ల పేర్లు మలేసియా క్రీడాధికారులు వెల్లడించలేదు. 2012 ఒలింపిక్స్ క్రీడల్లో 8 మంది మహిళా డబుల్స్ క్రీడాకారిణులు క్వార్టర్ ఫైనల్ డ్రాలో తేలికైన ప్రత్యర్థులకోసం ఫిక్సింగ్‌కు ప్రయత్నించడంతో వారిని నిర్వాహకులు అనర్హతవేటు వేశారు. 2014 లో కూడా డానిష్ ఆటగాళ్లు క్రిస్టియన్ విట్టింగ్‌హస్, కిమ్ అస్ట్రూప్‌లు మ్యాచ్‌లను గట్టెక్కించడానికి మలేసియాకు చెందిన ఒక వ్యక్తిని ఆశ్రయించిన విషయం బయటకు పొక్కటంతో వారిపై పోలీసుల విచారణకు బీడబ్ల్యుఎఫ్ ఆదేశించింది.

పుంజుకున్న సఫారీలు



భారత్ పై 6 వికెట్ల తేడాతో విజయం
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ క్లాసెన్

డుమిని సారథ్యంలోని దక్షిణాఫ్రికా జట్టు పుంజుకుంది. సరికొత్త వ్యూహంతో భారత్‌ను చిత్తు చేసింది. సిరీస్ ఆసక్తిగా మారింది. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత్ మరికొన్ని పరుగులు చేస్తే ఫలితం వేరుగా ఉండేదని పరిశీలకులు అంటున్నారు. మూడో మ్యాచ్ మిగిలివుంది. శనివారం జరుగనున్న ఈ మ్యాచ్ సిరీస్ ఫలితాన్ని నిర్ణయిస్తుంది.

సెంచూరియాన్: దక్షిణాఫ్రికా పుంజుకుంది. సెంచూరియాన్‌లో ఉత్కంఠ భరితంగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో డుమిని సేన 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. చివరి రెండు ఓవర్లలో 16 పరుగులు సాధించాల్సిన దశలో డుమిని, బెహ్రాడీన్ జంట ఒత్తిడిని ఎదుర్కొని తమ జట్టును విజయ పథాన నిలిపారు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్లు భారత బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును పెంచారు. వారి తొలి వికెట్ నాల్గవ ఓవర్లో పడింది. స్మట్స్(2) ఉనాద్కత్ బౌలింగ్‌లో రైనాకు క్యాచిచ్చి ఔటయ్యాడు. బ్యాటింగ్ వచ్చిన డుమిని తెలివిగా ఆడుతూ స్కోరును పెంచుతున్న దశలో హెన్రిక్స్26 పరుగులుచేసి శార్దూల్ బౌలింగ్‌లో పాండ్యాకు క్యాచిచ్చి వెనుదిరిగాడు. అనంతరం బ్యాటింగ్‌కు క్లాసెన్ వచ్చి కెప్టెన్‌కు జత కలిశాడు. క్లాసెన్ 22 బంతుల్లో 50 తన అర్థ శతకాను పూర్తిచేసుకున్నాడు. 14వ ఓవర్లో క్లాసెన్(69) ఉనాద్కత్ బౌలింగ్‌లో ధోనికి క్యాచిచ్చి ఔటయ్యాడు. మిల్లర్ వచ్చి డుమినికి జత కలిశాడు. ఇక్కడినుంచి మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. ఆదుకుంటాడనుకున్న మిల్లర్(5) పాండ్యా బౌలింగ్‌లో ఠాకూర్‌కు క్యాచిచ్చి ఔటయ్యాడు. బెహ్రాడీన్ మ్యాచ్. 16 ఓవర్లలో సఫారీల స్కోరు156/4. సఫారీలు గెలుపుకోసం 24 బంతుల్లో 33పరుగులు చేయాలి. భువనేశ్వర్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. బంతులు, పరుగుల మధ్య తేడా కొంచెం తగ్గింది. చివరి రెండు ఓవర్లలో 16 పరుగులు చేయాల్సి ఉంది. 19వ ఓవర్‌ను ఉనాద్కత్ బౌలింగ్‌కు దిగాడు. అయితే ఈ వ్యూహం ఫలించలేదు. సఫారీలు ఇంకా 8 బంతులు మిగిలి ఉండగానే సఫారీలు విజయ సాధించారు. అంతకు ముందు టాస్ గెలిచిన సఫారీ కెప్టెన్ డుమిని బౌలింగ్ చేయడానికి నిశ్చయించుకున్నాడు. భారత ఇన్నింగ్స్‌ను శిఖర్ ధావన్, రోహిత్ శర్మ ప్రారంభించారు. మోరిస్, జూనియర్ డాలాలు ఆరంభం నుంచే పదునైన బంతులతో విరుచుకు పడ్డారు. రెండో ఓవర్ తొలి బంతికే డాలా రోహిత్ శర్మను డౌకౌట్ చేశాడు. అప్పటికి భారత్ స్కోర్ ప్రారంభించలేదు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన రైనాలు దాటిగా బ్యాటింగ్ చేయడం ప్రారంభించారు. తొలుత రెండు పరుగులతో తన ఖాతాను ప్రారంభించిన రైనా అనంతరం ఫోర్ కొట్టాడు. మరోవైపు ధావన్ తన పరుగుల ఖాతాను తొలుత ఫోర్ కొట్టి ప్రారంభించాడు. అనంతరం సిక్సర్, మళ్లీ ఫోర్ ఇలా సాగింది ధావన్ బ్యాటింగ్ అయితే.. 5వ ఓవర్లో డుమిని బౌలింగ్‌లో ధావన్ 24(14 బంతులు) బెహ్రాడీన్‌కు క్యాచిచ్చి ఔటయ్యాడు. ధావన్ మూడు ఫోర్లు రెండు సిక్సర్లు బాదాడు. అనంతరం కోహ్లీ బ్యాటింగ్ వచ్చి ఒక పరుగు చేసి డాలా ఆఫ్ స్టంప్‌కు అవల వేసిన బంతిని ఆడబోయి కీపర్ క్లాసెన్ క్యాచిచ్చి ఔటయ్యాడు. మనీష్ పాండే వచ్చి రైనాకు జతకలిశాడు. 10 ఓవర్లు ముగిసే సరికి భారత్ మూడు వికెట్లకు 85 పరుగులను చేసింది. పెహ్లుక్‌వాయో వేసిన 11ఓవర్ నాల్గవ బంతికి రైనా30(24 బంతులు) ఎల్బీడబ్ల్యుగా వెనుదిరిగాడు. అనంతరం బ్యాటింగ్ వచ్చి మనీష్ పాండేతో కలసి స్కోరులో వేగం పెంచాడు. 15 ఓవర్ చివరి బంతికి పాండేతన అర్థశతకను పూర్తి చేసుకున్నాడు. అతను 33 బంతుల్లోనే సాధించాడు. అప్పటికి భారత్ స్కోరు 124/4. ధోని, పాండేలు జాగ్రత్తగా ఆడుతూ స్కోరును పెంచారు. 19వ ఓవర్లో మోరిస్ వేసిన బంతిని పైకి లేపాడు. మిడాఫ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న డాలా క్యాచ్‌ను పట్టాలని ప్రయత్నించి విఫలమయ్యాడు. సిక్సర్‌గా మారింది. 20 ఓవర్లు ముగిసేసరికి భారత నాలుగు వికెట్లు కోల్పోయి 188 పరుగు లు చేసింది. ధోని తన అర్థ శతకంను పూర్తి చేసుకొని 52 పరుగులు, పాండే 79 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

భారత్ బ్యాటింగ్: దావన్ (సి) బెహ్రాదీన్ (బి) డుమిని 24, రోహిత్ శర్మ ఎల్బీడబ్ల్యు జూనియర్ డాలా 0, కోహ్లీ (సి) క్లాసెన్(బి) డాలా 1, రైనా ఎల్బీడబ్ల్యు (బి) పెహ్లుక్‌వాయో 30, మనీష్ పాండే 79 నాటౌట్, ధోని 52 నాటౌట్ (మొత్తం20 ఓవర్లలో 188/4) ఎక్స్ట్రాలు 2, వికెట్ల పతనం: 0-1, 44-2,45-3,90-4,

బౌలింగ్: మోరిస్ 4-1-42-0, జూనియర్ డాలా 4-2-28-2, పీటర్సన్ 4-0-51-0, డుమిని 2-0-13-1,తాబారిజ్ షమ్సి 2-0-23-0,పెహ్లుక్‌వాయో 2-0-15-1, స్మట్స్ 2-0-15-0.

దక్షిణాఫ్రికా బ్యాటింగ్: హెండ్రిక్స్ (సి) పాండ్యా (బి) శార్దూల్ ఠాకూర్ 26, స్మట్స్ (సి) రైనా (బి) ఉనాద్కత్ 2, డుమిని నాటౌట్ 64, క్లాసెన్ (సి) ధోని (బి) ఉనాద్కత్ 69, మిల్లర్ (సి) ఠాకూర్ (బి) పాండ్యా 5, బెహ్రాదీన్ నాటౌట్ 16, **బౌలింగ్:** భువనేశ్వర్ కుమార్ 2-0-12-0, శార్దూల్ ఠాకూర్ 4-0-31-1, జయ్‌దేవ్ ఉనాద్కత్ 3.4-0-42-2, చాహల్ 4-0-64-0, పాండ్యా 4-0-31-1

గోల్ఫ్ క్రీడాకారులను ప్రోత్సహించాలి

విదేశాల్లో ఈ ఆటకు మంచి ఆదరణ
కేంద్ర పర్యాటక కార్యదర్శి



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : మనరాష్ట్రంలోనూ, దేశంలోనూ గోల్ఫ్ క్రీడాకారులు చాలామంది ఉన్నారని అలాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యాటక కార్యదర్శి రశీవర్మ (ఐఏఎస్) పేర్కొన్నారు. బుధవారం గోల్కొండ మాస్టర్-2018 గోల్ఫ్ పోటీల ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోల్ఫ్ క్రీడకు విదేశాల్లో ఆదరణ ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ క్రీడపై అందరూ ఆసక్తిని పెం చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ టోర్నమెం ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ముందుండి నడిపించడం సంతోషిం చదగ్గ విషయమన్నారు. ఈ పోటీల్లో పాల్గొన డానికి పలు రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి క్రీడా కారులు పాల్గొంటున్నారని ఆమె పేర్కొన్నారు. తెలం గాణ పర్యాటక కార్యదర్శి (ఐఏఎస్) బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిం చడానికి ముందుంటుం దన్నారు. ప్రభుత్వం నిర్వహి స్తున్న అన్ని కార్యక్ర మాలకు ప్రపంచవ్యాప్తం గా గుర్తిం పు వస్తుందన్నారు. గోల్ఫ్ అనేది ఒక మంచి క్రీడని. దీనిని నేర్చుకోవడం కష్టతర మన్నారు. ఈ ఆటపై పట్టు సాధించ డానికి క్రీడాకారుడికి ఏకాగ్రత అవసరమన్నారు. ఈ టోర్నమెంట్ 22 వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరుగుతుందన్నారు. విజేతలకు ప్రైజ్ మనీ చివరి రోజు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు బీవీ పాపారావు, హెచ్‌జీఏ అధ్యక్షుడు జే.విక్రమ్ దేవ్‌రావు, హెచ్‌జీఏ కెప్టెన్ దయాకర్ రెడ్డి, శ్రీకాంత్‌రావు, ఉత్తమ్‌సింగ్, సీఈఓ తదిత రులు పాల్గొన్నారు.



ముక్కోణపు టీ20 సిరీస్ విజేత ఆస్ట్రేలియా

ఫైనల్లో 19 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై గెలుపు

ఆక్‌లాండ్(న్యూజిలాండ్): న్యూజిలాండ్‌లో జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్ విజేతగా ఆస్ట్రేలియా నిలిచింది. ఈ టోర్నీలో ఆసీస్ ఓటమి లేకుండా జైత్రయాత్ర సాగించింది. అయితే ఫైనల్లో ఆస్ట్రేలియా బ్యాటింగ్ చేస్తున్న సమయంలో వర్షం రావడంతో డి/ఎల్ నిబంధన ప్రకారం ఆసీస్ 19 పరుగుల తేడాతో గెలిచినట్లు ప్రకటించారు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు పాల్గొన్న ఈ సిరీస్‌లో బుధవారం జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ను 19 పరుగుల తేడాతో ఓడించింది. న్యూజిలాండ్ తమ ముందు ఉంచిన 150 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన ఆస్ట్రేలియా దూకుడుగా బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ ఆర్సి షార్ట్ 30 బంతుల్లో 50 పరుగులు చేసి ఔట్ కాగా, డేవిడ్ వార్నర్ 25 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆల్ రౌండర్ ఆస్టన్ అగర్ 2 పరుగులకే వెనుదిరిగినప్పటికి మాక్స్‌వెల్, ఆరోన్ ఫించ్ ఆస్ట్రేలియా ఆధిక్యాన్ని కొనసాగించారు. ఇద్దరూ సిక్సర్లు ఫోర్లు కొడుతూ స్కోరును ఉరకలెత్తించారు. 15 ఓవర్ నాలుగవ బంతి తర్వాత భారీ వర్షం రావడంతో ఆటకు అంతరాయం కలిగింది. అప్పటికి ఆసీస్ స్కోరు మూడు వికెట్ల నష్టానికి 121 పరుగులు విజయం సాధించడానికి 32 బంతుల్లో 30 పరుగులు చేయాల్సి ఉంది. లక్ష్యం తేలికగా కన్పిస్తున్నప్పటికి.. వర్షం ఆగకపోవడంతో డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం అసీస్ 19 పరుగుల తేడాతో గెలిచినట్లు అంపైర్లు ప్రకటించారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 150 పరుగులు చేసింది. ఓపెనర్లు మార్టిన్ గుప్టిల్21(15 బంతులు),కోలిన్ మున్రో29(14), రాస్ టేలర్ 43(38) రాణించారు. ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు నమోదయ్యాయి. గుప్టిల్ ఒకటి, టేలర్ ఒకటి, మున్రో 2 సిక్సర్లు కొట్టారు. కాగా ఫోర్లు 11 నమోదు అయ్యాయి. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను కూల్చడంలో కీలక భూమిక పోషించిన స్పిన్నర్ అస్టన్ అగర్(3/27)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆసీస్ గెలుపుల్లో కీలక పాత్ర పోషించిన గ్లెన్ మాక్స్‌వెల్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది.

టీ 20 మ్యాచుల్లో ఆసీస్‌కు రెండో స్థానం

ఈ గెలుపుతో ఆస్ట్రేలియా టీ20 ర్యాంకుల్లో పాకిస్తాన్ తర్వాత రెండో స్థానంలో నిలిచింది. పాయింట్ల పరంగా చూస్తే పాకిస్తాన్, ఆస్ట్రేలియా సమానంగా 126 పాయింట్లు కలిగివున్నాయి. దీనితో తొలుత రెండు జట్లు ఐసీసీ ఉమ్మడిగా అగ్ర స్థానంలో ఉంటాయని ఐసీసీ అధికార ప్రతినిధి ప్రకటించారు. అయితే దీనిపై విమర్శలు రావడంతో ఐసీసీ బుధవారం ప్రకటన చేస్తూ.. అగ్ర స్థానం పాక్‌కు దక్కుతుందని స్పష్టం చేసింది. పాయింట్లలో స్వల్ప తేడాను ప్రకటించింది. పాకిస్తాన్ 125.84 పాయింట్లు కలిగివుండగా, ఆస్ట్రేలియా 125.65 పాయింట్లను కలిగివుంది. దీనితో పాకిస్తాన్ 0.19 స్వల్ప పాయింట్ల తేడాతో అగ్రస్థానంలో ఉంటుందని ఐసీసీ పేర్కొంది. ఆస్ట్రేలియా అంతకు ముందు రెండో స్థానంలోనే ఉన్నప్పటికి తాజా గెలుపుతో పాయింట్లను మెరుగుపరుచుకుందని ఐసీసీ తెలిపింది. భారత్ 122 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. కాగా, 2011లో తొలిసారిగా ఆసీస్ టీ20 ర్యాంకింగుల్లో అగ్ర స్థానం పొందింది.

వర్షంతో మహిళా టీ20 రద్దు

సెంచూరియాన్: మహిళా టీ20కి వాన దేవుడు అడ్డొచ్చాడు. బుధవారం ఇక్కడి సూపర్ స్పోర్ట్స్ పార్క్‌లో దక్షిణాఫ్రికా, భారత్ జట్ల మధ్య జరిగిన నాలుగో టీ20 మ్యాచ్ మధ్యలోనే ఆగిపోయింది. 15.3 ఓవర్ల ఆట అనంతరం వర్షం రావడంతో ఆటను నిలిపివేశారు. అప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు మూడు వికెట్ల నష్టానికి 130పరుగులు. వర్షం తెరిపినివ్వక పోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సిరీస్‌లో ఇప్పటికే భారత్ 2-1 ఆధిక్యంతో ఉంది. మరొక మ్యాచ్ శనివారం ఆడాల్సి ఉంది. ఇక భారత్‌కు సిరీస్ ఓటమి భయమే లేదు. ఒక వేళ చివరి టీ20లో ఓడినప్పటికి సిరీస్ డ్రాగా ముగుస్తుంది. టాస్ గెలిచిన భారత మహిళ జట్టు బౌలింగ్‌ను ఎంచుకుంది. బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఓపెనర్లు లీ, కెప్టెన్ నెయ్‌కెర్క్ దాటిగా ఆడారు. దక్షిణాఫ్రికా తొలి వికెట్ 13 ఓవర్లో 103 పరుగుల వద్ద పడింది. నెయ్‌కెర్క్ 55 పరుగులు చేసి దీప్తి శర్మ బౌలింగ్‌లో రుమేలి ధార్‌కు క్యాచిచ్చి ఔటయింది. అనంతరం ట్రైయాన్ బ్యాటింగ్‌కు వచ్చి 2 పరుగులు చేసి పూనం యాదవ్ బౌలింగ్‌లో రుమేలికి క్యాచిచ్చి వెనుదిరిగింది. తర్వాత సునే ల్యూస్ బ్యాటింగ్‌కు వచ్చి 5 పరుగులు చేసి దీప్తికి ఎల్బీడబ్ల్యుగా దొరికిపోయింది. లీ 58 పరుగులతో, డు ప్రీజ్ 2 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3ఓవర్లలో 33 పరుగులిచ్చి 2 వికెట్లు తీయగా పూనం యాదవ్ 3 ఓవర్లలో 23 పరుగులిచ్చి ఒక వికెట్ చేజిక్కించుకుంది.

శ్రీలంకలో ముక్కోణపు టోర్నీకి భువీ, బుమ్రాలకు విశ్రాంతి?

ఈవారంతంలో ఆటగాళ్ల ఎంపిక

న్యూఢిల్లీ: ఫాస్ట్ బౌలర్లు, భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రాలపై పడుతున్న ఒత్తిడిపై జాతీయ సెలక్షన్ కమిటీ దృష్టి సారించనుంది. శ్రీలంకలో మార్చి 6 నుంచి 18 వరకు సాగనున్న ముక్కోణపు సిరీస్‌కు భారత్ జట్టును ఎంపిక చేసేందుకు ఎమ్మెస్కే ప్రసాద్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ ఈ వారాంతంలో భేటీ కానుంది. విరాట్ కోహ్లీ పరిస్థితి వేరుగా ఉంది. కోహ్లీ దక్షిణాఫ్రికాలో అన్ని మ్యాచుల్లో ఆడినప్పటికి ఈ టోర్నీలో ఆడకూడదన్న నిర్ణయం తీసుకో వడం అతనిపైనే ఉందని బీసీసీఐ అన్నట్లు సమాచారం. 'ఒక వేళ కోహ్లీ విశ్రాంతి కావాలనుకుంటే అది దొరుకుతుంది. అది విరాట్‌కే వదిలి పెట్టడం జరిగింది. ఈ సీజన్లో చివరిదైనా ఈ టీ 20 టోర్నీలో కోహ్లీ ఆడేందుకు మొగ్గుచూపవచ్చు. ఈ టోర్నీ ముగిసిన అనంతరం.. పక్షంరోజులకే ఐపీఎల్‌లో పాల్గొ నాల్సి ఉంటుంది 'అని బీసీసీఐ ఉన్నతాధికారి ఒకరు మీడియా తో అన్నారు. ఇదే విషయాన్ని సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌ప్రసాద్‌ను మీడియా ప్రతినిధి అడుగగా, ఆయన సమాధానం దాటవేశారు. అయితే నిరం తర ఆటతో ఒత్తిడి గురవుతున్న బుమ్రా, భువీలు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరిలో ఒకరికి విశ్రాంతి ఇచ్చి కేరళ బౌలర్ బాసి ల్ థాంపిని శ్రీలంక టూర్‌కు ఎంపిక చేయవచ్చు.

నా వద్దకు ఫిక్సర్లు వస్తే ఒప్పుకోలేదు

ప్రపంచ నెం. 2 షట్లర్ లీ చోంగ్



కౌలాలంపూర్: ఫిక్సర్లు మ్యాచ్ ఫిక్సింగ్ చేయాలని ఒక ఆఫర్ ఇచ్చారని అయితే తాను తిరస్కరించానని ప్రపంచ నెంబర్ 2 ర్యాంక్ బ్యాండ్మింటన్ క్రీడాకారుడు మలేసియాకు చెందిన లీ చోంగ్ వెయ్ వెల్లడించాడు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై తన దేశానికి చెందిన ఇద్దరు సహచర షట్లర్లు విచారణకు గురికావడం పట్ల సిగ్గుపడుతున్నానని అన్నట్లు బుధవారం స్థానిక మీడియాలో ప్రచురితమైన ఒక నివేదిక వెల్లడించింది. రెండేళ్ల క్రితం ఫిక్సర్లు తనను కలిశారని లీ చెప్పాడు. 'డబ్బు నాకు ముఖ్యం కాదు, జాతి గౌరవం ముఖ్యం. దానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తాను. దేశ గౌరవాన్ని కాపాడటం నా బాధ్యత' అని లీ తెలిపాడు. గత వారం ఇద్దరు మలేసియన్ షట్లర్లు ఫిక్సింగ్ కుంభకోణంలో ఇరుక్కొని ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బీడబ్ల్యుఎఫ్)చే విచారణకు గురైన నేపథ్యంలో లీ తన అనుభవాన్ని మీడియాకు వెల్లడించాడు. ఈ విచారణలో ఆ ఇద్దరు షట్లర్లు దోషులని తేలితే వారిపై జీవిత కాల నిషేధాన్ని ఎదుర్కొంటారు. 'నా తోటి ఆటగాళ్లపై వచ్చిన ఆరోపణలపై అగ్ర శ్రేణి క్రీడాకారుడిగా సిగ్గుపడుతున్నాను. ఇది మలేసియా ప్రాభవానికి మచ్చ తెస్తుంది' అని లీ అన్నాడు. అయితే ఆ ఇద్దరు షట్లర్ల పేర్లు మలేసియా క్రీడాధికారులు వెల్లడించలేదు. 2012 ఒలింపిక్స్ క్రీడల్లో 8 మంది మహిళా డబుల్స్ క్రీడాకారిణులు క్వార్టర్ ఫైనల్ డ్రాలో తేలికైన ప్రత్యర్థులకోసం ఫిక్సింగ్‌కు ప్రయత్నించడంతో వారిని నిర్వాహకులు అనర్హతవేటు వేశారు. 2014 లో కూడా డానిష్ ఆటగాళ్లు క్రిస్టియన్ విట్టింగ్‌హస్, కిమ్ అస్ట్రూప్‌లు మ్యాచ్‌లను గట్టెక్కించడానికి మలేసియాకు చెందిన ఒక వ్యక్తిని ఆశ్రయించిన విషయం బయటకు పొక్కటంతో వారిపై పోలీసుల విచారణకు బీడబ్ల్యుఎఫ్ ఆదేశించింది.

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.